సూర్య 19 వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదివారం | 7 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 47

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ రా.10.58, ఆరుద్ర ఉ.10.34, వర్జ్యం రా.10.00 నుంచి 11.31 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం మ.3.53 నుంచి 4.37 వరకు

## రేపు తెలంగాణ
# రైసింగ్ 2047 సమ్మిట్

- రెండు రోజులపాటు కొనసాగనున్న సదస్సు
- ఇతర దేశాల నుండి సైతం హాజరుకానున్న ప్రతినిధులు
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఫోర్త్ సిటీ దిశగా దూసుకెళ్తున్న తెలంగాణ
- ప్రపంచ పర్యాటకులు పెట్టుబడులు పెట్టే అవకాశం
- భవిష్యత్తులో దేశంలోనే కీలక ప్రాంతం కాబోతున్న ఫోర్త్ సిటీ



TELANGANA RISING GLOBAL SUMMIT

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ రైజింగ్-2047 సమ్మిట్ రెండు రోజులపాటు జరగనుంది రోజులపాటు జరగనుంది. భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని రానున్న 25 ఏళ్లలో దేశంలోనే అగ్రస్థానానికి తీసుకువెళ్లేలా సమగ్ర విధానంతో ముందుకు సాగాలని సీఎం స్పష్ట ఆదేశాలు జారీ చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక వసతుల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండనుందని ప్రభుత్వం భావిస్తోంది. వీ హబ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న.. డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన వీ ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుకకు శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, మహిళల పురోగతే రాష్ట్ర పురోగతికి పునాదని అన్నారు. ఔటర్ రింగురోడ్డు ఔట్‌సైడ్ కొత్తగా రీజినల్ రింగురోడ్డు రాబోతోంది. 360 కి.మీతో మరో మణిహారంగా మార్చుకోబోతున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేలతో పాటు బుల్లెట్ ట్రైన్ వేయడానికి అనుమతి తెచ్చాం. హైదరాబాద్, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెంచాలి. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్ట్‌లు తెస్తున్నాం.



3 లో

## శ్రీవారితో
# ఆటలాడుతున్న జగన్

- పరకామణి, కల్తీ నెయ్యి వ్యవహారాలలో చట్టం తన పని తాను చేసుకుంటుంది
- వాస్తవాలు దాచి భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా జగన్ అనైతిక వ్యాఖ్యలు
- గత పాలనలో నెల్లూరు, విజయనగరాల్లో లేడీ డాన్లు తయారయ్యారు
- వైసిపిపై ప్రజల్లో మరింత తీవ్ర వ్యతిరేకత
- జగన్‌పై మండి పడ్డ సీఎం చంద్రబాబు



2 లో

పరకామణి దొంగతనంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ వైఖరిని ఎండగట్టారు. జగన్ శ్రీవారి పరకామణి దొంగతనాన్ని "చిన్నదొంగతనం మాత్రమే" అని ప్రస్తావించడం భక్తుల మనోభావాలను విస్తుగొలిపే విధంగా ఉందని, ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి గౌరవం లేదని చంద్రబాబు అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో జరిగిన చోరీని తేలికగా సెటిల్ చేయాలని ప్రయత్నించడం అత్యంత అన్యాయమన్నారు., దాన్ని ఎవరూ సమర్థించలేరని పేర్కొన్నారు, జగన్ వాదిస్తున్న విధంగా, దొంగతన చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడన్న కారణంతో అది తప్పు కాదా అనేది అత్యంత అనైతికమని, భక్తులు, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని చెప్పారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గిరిజనులకు మరిన్ని
# జీవనోపాధి మార్గాలు

- పెంచేలా పకడ్బందీ ప్రణాళిక అమలు చేస్తాం
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టెలి కాన్ఫరెన్స్



2 లో

ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో "మహిళా కమిషన్ ఆన్‌లైన్ పోర్టల్"



- టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సన్నద్ధం
- 'పోష్' చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు
- అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ లేఖలు
- బాపట్ల పర్యటనలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడి

వివరాలు-3లో

## శ్రీవారి భక్తులకు జగన్
# క్షమాపణ చెప్పాలి

- దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా?
- 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా?
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శలు



2 లో

"దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా?" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కోల్పోయిన నాయకుడి ప్రవర్తనపై మాట్లాడటం బాధాకరం అయినప్పటికీ, ప్రజల కోసం నిజాలను చెప్పే బాధ్యత తనపై ఉందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు అధికారాన్ని అడ్డంగా పెట్టి, మాఫియాలను ప్రోత్సహించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. "జగన్ పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరారు" అని ఆరోపించారు.

## అంతా ఇంతే!




ఇది కూడా మీరు చేసిన అభివృద్ధిలో భాగమేనా సార్!

## డిసెంబర్ 10న బీసీల
# చలో ఢిల్లీ



- చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

# మన జీడీపీ భేష్

- ప్రపంచానికి మనమే చోదక శక్తి
- శరవేగంగా దూసుకెళుతోన్న భారత్ ఆర్థిక వృద్ధి
- ప్రపంచమంతా ఆర్థికంగా, సాంకేతికంగా అవాంతరాలు
- అనిశ్చితులను ఎదుర్కొని మరీ ఎదిగిన భారతావని
- లీడర్‌షిప్ సమిట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ



6 లో

ప్రపంచవ్యాప్తంగా మందగమనం నెలకొన్న వేళ భారత్ ఆర్థిక వృద్ధిలో శరవేగంగా దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన 8.2 శాతం వృద్ధి ప్రపంచ ఆర్థికానికి మనమే చోదక శక్తి అని నిరూపిస్తోందని చెప్పారు. భారత్ తనదైన ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతోందన్నారు. ఈ మేరకు హిందుస్థాన్ టైమ్స్ నిర్వహించిన లీడర్‌షిప్ సమిట్‌లో ఆయన శనివారం మాట్లాడారు. "21వ శతాబ్దంలో నాలుగోవంతు గడిచిపోయింది. ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూస్తోంది. ఆర్థికంగా, సాంకేతికంగా అవాంతరాలు ఎదుర్కొంటోంది. మరోవైపు యుద్ధాలు సవాళ్లు విసురుతున్నాయి. ఇలా పలు రూపాల్లో ప్రపంచం అనిశ్చితులను ఎదుర్కొంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు. ఇలాంటి సందర్భంలో ఓ వైపు ప్రపంచమంతా మందగమనం గురించి మాట్లాడుతుంటే.. వృద్ధిలో మనం కొత్త అధ్యాయాలు లిఖిస్తున్నామని అన్నారు.




# శ్రీవారితో ఆటలాడుతున్న జగన్

**● పరకామణి, కల్తీ నెయ్యి వ్యవహారాలలో చట్టం తన పని తాను చేసుకుంటుంది ● వాస్తవాలు దాచి భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా జగన్ అనైతిక వ్యాఖ్యలు ● గత పాలనలో నెల్లూరు, విజయనగరాల్లో లేడీ డాన్లు తయారయ్యారు ● వైసిపిపై ప్రజల్లో మరింత తీవ్ర వ్యతిరేకత ● జగన్‌పై మండిపడ్డ సిఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరకామణి దొంగతనంపై మాజీ ముఖ్యమంత్రి వైటఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ వైఖరిని ఎండగట్టారు. జగన్ శ్రీవారి పరకామణి దొంగతనాన్ని "చిన్నదొంగతనం మాత్రమే" అని ప్రస్తావించడం భక్తుల మనోభావాలను విస్తుగొలిపే విధంగా ఉందని, ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి గౌరవం లేదని చంద్రబాబు అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో జరిగిన చోరీని తేలికగా సెటిల్ చేయాలని ప్రయత్నించడం అత్యంత అన్యాయమన్నారు., దాన్ని ఎవరూ సమర్ధించలేరని పేర్కొన్నారు, జగన్ వాదిస్తున్న విధంగా, దొంగతన చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడన్న కారణంతో అది తప్పు కాదా అనేది అత్యంత అనైతికమని, భక్తులు, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని చెప్పారు. ప్రతి అంశంలో భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుందని, అలాంటి సున్నిత అంశాలను తేలికగా 'సెటిల్' చేయడం ప్రజలకు అసహ్యకరమని, భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్ చేయడం ఏంటని తీవ్రంగా ప్రశ్నించారు. జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని, వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకి అతీతంగా ప్రజలు ఈ వ్యాఖ్యలను తప్పుపడుతు న్నారని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 72 వేల రూపాయల చోరీని చిన్నదొంగతనంగా చెప్పడం, దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయడం మహాపాపం కాదా అని ప్రశ్నిస్తూ, కోట్లాది భక్తుల విశ్వాసాలను దెబ్బతీయడమే ఇలా జరుగుతున్నదని ఆయన చెప్పారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో శాంతి, భద్రత, లా అండ్ ఆర్డర్ విషయంలో అవగాహన లేకపోవడం దారుణమని, గత ప్రభుత్వం శాంతమైన ప్రాంతాలను కూడా నేరస్తులందించడంలో విఫలమైందని, నెల్లూరు, విజయనగరం వంటి జిల్లాలలో లేడీ డాన్లు ఏర్పడే పరిస్థితికి కారణమని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం నేరస్తులను అరెస్టు చేసి, రౌడీలను అణిచివేస్తూ ప్రజలకు, భద్రతకు గట్టి స్థిరత్వం కల్పిస్తున్నదని చీఫ్ మినిస్టర్ తెలిపారు. రాజధాని రైతులు, నిర్మాణం అంశాలపై సమస్యలు పరిష్కరించబడ్డాయని, రాజధాని పనుల వేగం పెరిగిందని చంద్రబాబు నాయుడు చెప్పారు. తనతో రాజధాని రైతుల సమావేశం తరువాత మంచి ఫలితాలు వచ్చాయని, రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని, రెండో ఫేజ్ భూ సమీకరణకు కూడా రైతులు ముందుకు వచ్చారని తెలిపారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం అంతా సంతోషంగా ఉన్నారని, కొందరికి మాత్రం కడుపుమండుతున్నదని ఆయన అన్నారు. విద్యా రంగంలో తీసుకువచ్చిన మార్పుల పరంగా, "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్" ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యా శాఖలో చేపట్టిన మార్పులు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయని చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఆ గ్రామాల్లో జోరుగా అమ్మకాలు

**● ఎకరం రూ.2 కోట్ల వరకు ధరలు ● రెండో విడత భూ సమీకరణ గ్రామాల్లోని ప్రస్తుత పరిస్థితి ● యండ్రాయి గ్రామంలో ప్రారంభమైన అమ్మకాలు ● ఇతర గ్రామాలకు విస్తరించే అవకాశాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో, యండ్రాయి సహా పరిసర గ్రామాల్లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా యండ్రాయిలో ఇటీవల భూముల అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. పూలింగ్ ప్రక్రియ మళ్లీ ప్రారంభమవుతున్న దశలో రైతులు తమ భవిష్యత్‌పై ఉన్న అనిశ్చితి కారణంగా తక్షణ అవసరాలకు డబ్బు కావడం వల్ల భూములు విక్రయించేందుకు ముందుకు వస్తున్నారు. పిల్లల చదువు, అమ్మాయిల పెళ్లిళ్లు, అప్పుల తీర్చడం వంటి అత్యవసర కుటుంబ కారణాలు చిన్న రైతులకు భూమి అమ్మకాలని తప్పదనిపిస్తున్నాయి.

**మొదటి విడత అనుభవాలు రైతులను భయపెడుతున్న ఆలస్యాలు, అస్పష్టత**

మొదటి విడత ల్యాండ్ పూలింగ్‌లో ప్రభుత్వం తీసుకున్న భూములపై అభివృద్ధి పూర్తిగా జరగకపోవడం, కౌలు చెల్లింపుల జాప్యం, భూమి ఇచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో ఆలస్యాలుఇవి యండ్రాయి రైతుల మదిలో ఇంకా మెదులుతూనే ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో మొదటి విడతలో భూమి ఇచ్చిన రైతులు దాదాపు దశాబ్దం గడిచినా పూర్తి స్థాయి ప్రయోజనాలు పొందలేదు. ఇదే అనుభవం రెండో విడతపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. భూమి ఇస్తే భవిష్యత్ నగరాభివృద్ధిలో మంచి లాభాలు వస్తాయని తెలుసు%ొ% కానీ అవి ఎప్పుడు వస్తాయి? ఎంత కాలం ఆగాలి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేకపోవడం రైతుల మనసుల్లో పెద్ద సమస్యగా మారింది.

**యండ్రాయిలో అమ్మకాల పెరుగుదల భయాలు, ఆశల మేళవింపు**

యండ్రాయిలో చిన్న రైతులే ఎక్కువగా వారి భూములు అమ్ముతున్నారు. భూములు పూలింగ్‌కు ఇస్తే భవిష్యత్‌లో మంచి విలువ కలిగిన ప్లాట్లు లభిస్తాయని ఆశ ఉన్నప్పటికీ, ప్రస్తుత ఆర్థిక ఒత్తిడి ఈ ఆశను నెరవేర్చేంత వరకూ వారు ఎదురు చూడలేని పరిస్థితి ఏర్పడింది. భూముల కొనుగోలు చేసేందుకు బయటి ప్రాంతాలకు చెందిన రియల్ ఎస్టేట్ వర్గాలు గ్రామాల్లో తిరగడం, మధ్యవర్తులు పెరగడంతో ఈ అమ్మకాలకు వేగం పెంచుతోంది.

**రాజకీయ వాతావరణం పూలింగ్‌పై మళ్లీ మబ్బులు**

ఈ భూముల పూలింగ్ చర్చపై రాజకీయ పరిణామాలు కూడా ప్రభావం చూపుతున్నాయి. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఉన్నతస్థాయి విమర్శలు, ప్రభుత్వంపై పారదర్శకత ఆరోపణలు, ప్రతిపక్షం నుండి ల్యాండ్ పూలింగ్‌పై వస్తున్న ప్రశ్నలుఇవి అంతటికీ యండ్రాయి, తుల్లూరు పరిధిలో రైతుల మనసుల్లో మరింత సందేహాలు పెంచుతున్నాయి. రాజకీయ నాయకులు ఒకవైపు అభివృద్ధి కోసం ఇదే సరైన మార్గమని అంటుంటే, మరోవైపు ప్రభుత్వం గడిచిన దశలో ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేదనే విమర్శలు రైతుల్లో అనుమానాలను మరింతగా పెంచుతున్నాయి.

**అభివృద్ధి ప్రణాళికపై స్పష్టత లేకపోవడం రైతులను తొందరపెడుతోంది**

రెండో విడతలో భూములు తీసుకుంటున్నప్పటికీ, అభివృద్ధి ఎలా ఉంటుందో, ప్లాట్ల లే-అవుట్ మ్యాప్‌లు, కేటాయింపు సమయ పట్టిక, రోడ్లు, వసతులు వంటి అంశాలపై ప్రభుత్వం పూర్తి వివరాలు ప్రకటించకపోవడం రైతులకు పెద్ద అయోమయం కలిగిస్తోంది. భూమిని ఇప్పుడే అమ్మేస్తే డబ్బు చేతికి వస్తుంది. పూలింగ్‌కు ఇస్తే ఎప్పుడు లాభం వస్తుందో స్పష్టత లేదు. ఈ ఆలోచనలు రైతులను త్వరిత నిర్ణయాలు తీసుకోడానికి నెట్టేస్తున్నాయి.

**ముగింపు యండ్రాయిలో రైతుల భవిష్యత్ ఇంకా మాయమాటగా**

రెండో విడత ల్యాండ్ పూలింగ్ అమల్లోకి రావడం ఒకవైపు అభివృద్ధికి అవకాశాలు తెచ్చిపెట్టే నిర్ణయం కావచ్చు. కానీ యండ్రాయిలో కనిపిస్తున్న భూముల అమ్మకాల వాస్తవం మాత్రం వేరే దిశలో సాగుతోంది. ఆర్థిక ఒత్తిడి, పాలకులపై పూర్తి నమ్మకం లేకపోవడం, గత అనుభవాల్లో వచ్చిన ఆలస్యాలు, రాజకీయ ఉద్రిక్తతుఇవన్నీ కలిసి రైతుల భవిష్యత్‌ను మాయమాటంగా మారుస్తున్నాయి. ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా స్పష్టమైన ప్రణాళికతో అభివృద్ధిని వేగవంతం చేస్తేనే రైతుల విశ్వాసం తిరిగి చిగురిస్తుంది.

# గిరిజనులకు మరిన్ని జీవనోపాధి మార్గాలు

**● పెంచేలా పకడ్బందీ ప్రణాళిక అమలు చేస్తాం ● గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం ● ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి ● యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి ● సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి ● ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు ● అల్లూరి జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టెలీ కాన్ఫరెన్స్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు.

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లప్పుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.

# శ్రీవారి భక్తులకు జగన్ క్షమాపణ చెప్పాలి

**● దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? ● 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా? ● మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శలు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : "దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా?" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కోల్పోయిన నాయకుడి ప్రవర్తనపై మాట్లాడటం బాధాకరం అయినప్పటికీ, ప్రజల కోసం నిజాలను చెప్పే బాధ్యత తనపై ఉందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు అధికారాన్ని అడ్డంగా పెట్టి, మాఫియాలను ప్రోత్సహించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. "జగన్ పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరారు" అని ఆరోపించారు.

**మంత్రికి ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తమైన అంశాలు :** తిరుమల పవిత్రతను దిగజార్చడం: వెంకటేశ్వరస్వామి మీద నమ్మకంలేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి, పరకామణి హుండీలలో దోపిడీకి పాల్పడిన ఘటనలు. కల్తీ నెయ్యి: ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన సంఘటన, ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ వింత అని ఆయన తెలిపారు. టెండర్ ప్రక్రియ నుండి సరఫరా వరకు, వైసీపీ పాలనలో జరిగిన లోపాలను వివరించారు. రవికుమార్ కేసు: కేవలం 72 వేల రూపాయల చోరీ కోసం 14 కోట్లు రాజీ చేయించడం, వందల కోట్ల ఆస్తులను వైసీపీ నేతల పేరిట రాయించుకోవడం. జగన్మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేదు. ప్రజలను, రాష్ట్రాన్ని దోచిన తరువాత, దేవుడి హుండీని కూడా వదలలేదని క్షోభ వ్యక్తం చేశారు. అంతేకాదు, జగన్ మోహన్ రెడ్డి మీడియా ముందుకు రావడం, "పార్టీ బతికే ఉందని చెప్పుకోవడం ప్రజలకు నవ్వు తెప్పిస్తోంది" అని విమర్శించారు. "ఇప్పటికైనా స్వామివారి ముందు క్షమాపణ చెప్పి పాపాలు తగ్గించుకోండి. చంద్రబాబు దార్శనికతతో, దేవాలయాల ఆస్తుల రక్షణ, భక్తుల సౌకర్యం, ప్రసాదాల నాణ్యత నియంత్రణ కోసం కొత్త విధానాలు రూపొందించబడినవు. ఇప్పుడు తిరుమలలో భక్తులు ప్రశాంతంగా, నమ్మకంతో దర్శనం చేసుకుంటున్నారు."

## విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను పూర్తిగా మారుస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టంగా ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఒక ట్వీట్ చేశారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమేనని, పాఠశాలల్లో సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు చేరుస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విద్యార్థులు విద్యను ఆస్వాదించేలా స్కూళ్లను ఆహ్లాదకరమైన వాతావరణంగా మార్చే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు. విద్యాసంస్థల్లో ఆధునిక వసతుల కొరతను పూర్తిగా తొలగించాలనే సంకల్పంతో ప్రభుత్వం పాఠశాలల పునర్నిర్మాణం, పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన వివరించారు. గదుల వ్యవస్థ నుంచి డిజిటల్ లాబ్‌లు, కంప్యూటర్ సదుపాయాలు, పరిశీలనా కేంద్రాలు, శుభ్రమైన మౌలిక సదుపాయాలు వంటి అనేక అంశాలను ఆధునీకరించేందుకు భారీ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థుల పోషక స్థితిని మెరుగుపరచే చర్యల్లో కూడా ఎలాంటి రాజీ ఉండదని, పోషకాహారం నాణ్యతను పెంచి ప్రతి పిల్లవాడికి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యారంగంపై చూపుతున్న స్పష్టమైన దృష్టిని పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. స్కూళ్లను అభివృద్ధి చేసే విషయంలో, విద్యార్థుల అభ్యాస పద్ధతులలో నూతన మార్పులు తీసుకురావడంలో, తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని పెంచడంలో మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసమే ప్రతి నిర్ణయం తీసుకుంటున్న ఈ ప్రభుత్వ పద్ధతి రాష్ట్ర విద్యా రంగానికి కొత్త దిశగా మారుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులంతా ఒకే వేదికపై మాట్లాడుకునే అవకాశం కల్పించే మెగా పేరెంట్%-%టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొని తనకు ఎంతో ఆనందం కలిగిందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ సమావేశాల్లో తల్లిదండ్రులు చెప్పిన అభిప్రాయాలు, ఉపాధ్యాయులు పంచుకున్న అనుభవాలు, విద్యార్థుల అవసరాలపై చేసిన చర్చలు రాష్ట్ర విద్యా విధాన రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పుల కోసం ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేసింది. పాత పాఠశాల భవనాల పునరుద్ధరణ నుంచి స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ టూల్స్, సైన్స్ ల్యాబ్స్, ఆధునిక గ్రంథాలయాలు, శుభ్రమైన శానిటేషన్ సదు పాయాలు, స్వచ్ఛమైన తాగునీరు వంటి అంశాలను మెరుగుపరచే దిశగా పెద్దఎత్తున ప్రణాళికలు సిద్ధమయ్యాయి. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, చదువుకు కావాల్సిన ఆత్మవిశ్వాసం పెంచే వాతావరణం సృష్టించడం ప్రభుత్వ అత్యంత ముఖ్య లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.అదే సమయంలో విద్యా విధానం పోటీ ప్రపంచానికి సరిపోయే రీతిలో ఉండాలనేది ప్రభుత్వ అభిప్రాయం. ఇందుకోసం పాఠ్యాంశాలను సవరించడం, ఉపాధ్యాయులకు తాజా శిక్షణలు అందించడం, విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారికి సరిపోయే అవకాశాలను కల్పించడం ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా ఉన్నాయని తెలిపారు. పేద కుటుంబాల విద్యార్థులు కూడా ఉన్నతమైన విద్యను పొందేలా చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవన్నీ కలిపి చూస్తే విద్యా రంగంలో సమూల మార్పులకు ఇది ఆరంభమని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ పాఠశాలలు దేశంలోనే ఉత్తమ విద్యాసంస్థలుగా నిలుస్తాయని పవన్ కళ్యాణ్ ధైర్యంగా ప్రకటించారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం స్కూళ్లను బాగు చేయడం మాత్రమే కాదని, భవిష్యత్తు తరాలని బలంగా తీర్చిదిద్దడమేనని ఆయన అన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళి అర్పించిన



శ్రీకాకుళం,డిశంబరు,6: డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అంబేడ్కర్ చిత్రపటానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులు గొండు శంకర్, వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ ఎ. రవీంద్రబాబు, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది



అమరావతి: సమీక్షలు, వన్ టూ వన్ భేటీల ద్వారా దాదాపు అందరు ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో కచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవుల గురించి ఆలోచించకుండా నిస్వార్థంగా భాజపా కోసం పనిచేస్తోందన్న చంద్రబాబు.. అదే తరహాలో ఐడియాలజీ ప్రకారం పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామన్నారు. జగన్ 3గంటలు ప్రెస్‌మీట్ పెట్టిన విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హితవుపలికారు. జగన్ అర్థం పర్థం లేని మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు

## జోగి రమేష్ అండతోనే నకిలీ మద్యం దందా

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 8 మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నంలో అద్దేపల్లి జనార్దన్ రావు నకిలీ మద్యం దందా మొదలుపెట్టారని ఛార్జిషీట్ లో సిట్ పేర్కొంది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా జనార్దన్ రావుతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని తెలిపింది.

# రేపు తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్

- రెండు రోజులపాటు కొనసాగనున్న సదస్సు
- ఇతర దేశాల నుండి సైతం హాజరుకానున్న ప్రతినిధులు
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఫోర్త్ సిటీ దిశగా దూసుకెళ్తున్న తెలంగాణ
- ప్రపంచ పర్యాటకులు పెట్టుబడులు పెట్టే అవకాశం
- భవిష్యత్తులో దేశంలోనే కీలక ప్రాంతం కాబోతున్న ఫోర్త్ సిటీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ రైజింగ్-2047 సమ్మిట్ రెండు రోజులపాటు జరగనుంది రోజులపాటు జరుగనుంది. భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని రానున్న 25 ఏళ్లలో దేశంలోనే అగ్రస్థానానికి తీసుకువెళ్లేలా సమగ్ర విధానంతో ముందుకు సాగాలని సీఎం స్పష్ట ఆదేశాలు జారీ చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక వసతుల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండనుందని ప్రభుత్వం భావిస్తోంది. వీ హబ్ అధ్యర్యంలో ఆదివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న.. డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన వీ %-% ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుకకు శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, మహిళ పురోగతే రాష్ట్ర పురోగతికి పునాది అన్నారు.

ఔటర్ రింగురోడ్డు ఔటెస్ట్ కొత్తగా రీజినల్ రింగురోడ్డు రాబోతోంది. 360 కి.మీతో మరో మణిహారంగా మార్చుకోబోతున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేలతో పాటు బుల్లెట్ ట్రైన్ వేయడానికి అనుమతి తెస్తాం. హైదరాబాద్, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెంచాలి. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు తెస్తున్నాం అన్నారు.సీఎం రేవంత్ మాట్లాడుతూ 'తెలంగాణ భాగంగా తెలంగాణను మూడు విభాగాలుగా తీసుకున్నాం. కాలుష్య రహిత నగరంగా మార్చాలంటే దీన్ని క్యూర్ చేయాల్సిందే. ఔటర్ లోపల నాలుగు విభాగాలు ఉండేవి, దాంతో గందరగోళం ఏర్పడింది. అందుకే ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ఒక విభాగంగా తీసుకున్నాం అని సీఎం రేవంత్ అన్నారు. సమీక్ష సమావేశంలో తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్‌తో పాటు.. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై కూడా సీఎం చర్చించారు. ఈ సమ్మిట్ తెలంగాణకు ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించే వేదికగా నిలవాలని, అందువల్ల ప్రతి శాఖ పూర్తి స్థాయిలో సమర్థంగా పనిచేయాలని సీఎం ఆదేశించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను మరింత బలంగా రూపొందించేందుకు రాష్ట్ర మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తమ తమ శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో చర్చించి, లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కేవలం సిద్ధాంత స్థాయిలో కాకుండా, అమలుకు అనువైన కార్యాచరణ ప్రణాళికతో నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

ప్రతి శాఖ తమకు బాధ్యతగా ఉన్న రంగానికి సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్ అవసరాలు, సమస్యలు, అవకాశాలు, పెట్టుబడుల అవసరం, ఉద్యోగ సృష్టి అవకాశాలు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈ విధంగా సిద్ధం చేసిన నివేదికలను ఈ నెల 2వ తేదీ రాత్రి నాటికి తప్పనిసరిగా సమర్పించాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది.

అనంతరం 3వ, 4వ తేదీల్లో అన్ని శాఖల నుంచి వచ్చిన నివేదికలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్), స్పెషల్ సీఎస్‌లు, ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో) ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలిస్తారు. అవసరమైన మార్పులు, చేర్పులు, సూచనలు అందులో చేర్చి విజన్ డాక్యుమెంట్ తుది ప్రతిని సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఎలాంటి లోపాలు లేకుండా, భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి పటిష్టమైన పునాదిగా నిలిచేలా ఈ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ నెల 6వ తేదీ సాయంత్రం వరకు తెలంగాణ రైజింగ్ విజన్%-%2047 డాక్యుమెంట్ ..సంపూర్ణంగా సిద్ధం కావాలని సీఎం స్పష్టమైన గడువు విధించారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాకుండా, తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించే కీలక పత్రం కావడంతో నిర్లక్ష్యానికి చోటు ఉండకూడదని సీఎం హెచ్చరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల విషయంలో కూడా సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సదస్సు నిర్వహణలో అన్ని శాఖల మధ్య పూర్తి స్థాయి సమన్వయం ఉండాలని, ఎక్కడా సమాచార లోపాలు, ఆలస్యాలు జరగకూడదని ఆదేశించారు. పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయం, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పర్యాటకం వంటి కీలక రంగాలకు సంబంధించిన శాఖలు పరస్పరం సమన్వయంగా పనిచేసి గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని సూచించారు

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం ఏంటో తెలుసా..?

ప్రధాన ఫోకస్ దేని మీద..? భారత్‌లో ఎన్నో నగరాలున్నాయ్. తెలంగాణ కంటే, హైదరాబాద్ కంటే ధనిక రాష్ట్రాలు, రాజధానులున్నాయ్. పైగా చైనా, జపాన్ వంటి దేశాలతో.. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతోనే తమకు పోటీ అంటోంది తెలంగాణ. ఇన్ని నగరాలు, రాష్ట్రాలను కాదని హైదరాబాద్ అండ్ తెలంగాణలోనే ఈ స్థాయి అభివృద్ధి ఎలా సాధ్యం? దీనికో సమాధానం ఉంది. కొన్నేళ్లలో అమెరికా, ఆసియా, యూరప్‌లో పనిచేసే యూత్, టాలెంట్ ఉన్న యూత్ ఉండేది మనదేశంలోనే. అవకాశాలన్నీ కట్టగట్టుకుని వెతుక్కుంటూ వచ్చేది భారత్‌నే. ఒకసారి భారత్‌వైపు చూశాక.. వాళ్లని తమ రాష్ట్రానికి రప్పించుకోవడమే అసలు టాలెంట్. ఏ రాష్ట్రంలో అడుగుపెడితే బెనిఫిట్ ఉంటుందో చూస్తాయి ఇంటర్నేషనల్ కంపెనీలు. తెలంగాణలో ఉన్న ఆ అవకాశాలను చూపించడానికే ఈ గ్లోబల్ సమిట్, ఈ విజన్ డాక్యుమెంట్. ఈ ముందుచూపుతోనే 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీని టార్గెట్‌గా పెట్టుకుంది తెలంగాణ. భవిష్యత్తులో తెలంగాణ ఎలా ఉండబోతుందనే దానిపై రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రంగరాజన్ ఓ ఆర్నెళ్ల క్రితం ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 2047 నాటికి.. అంటే స్వతంత్ర భారతావనికి సరిగ్గా వందేళ్లు పూర్తయ్యే సమయానికి.. దేశంలో అన్నివిధాలుగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ఓ నాలుగు ఉంటాయి. ఆ నాలుగు రాష్ట్రాల్లో ఒకటి.. తెలంగాణ. ఇదే ఇన్‌స్పిరేషన్‌తో ముందుగా వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీని టార్గెట్‌గా పెట్టుకుంది తెలంగాణ గవర్నమెంట్. తేలికైన మాటల్లో చెప్పాలంటే తెలంగాణ విలువెంత అని అడిగితే 90 లక్షల కోట్ల రూపాయలు అని చెప్పగలగాలి. అది కూడా జస్ట్ పదేళ్లలో చేరుకోవాలి. విజన్-2035 టార్గెట్ అది. 'అంతకు మించి' అన్నట్టుగా 2047 నాటికి 'త్రీ ట్రిలియన్ డాలర్' ఎకానమీగా తెలంగాణను మార్చాలనుకుంటోంది. అంటే.. అప్పటికి తెలంగాణ విలువ '270 లక్షల కోట్ల రూపాయలు' ఉండాలనుకుంటోంది. అందుకోసం ఓ విజన్ డాక్యుమెంట్ రెడీ చేస్తోంది. దాని పేరు 'తెలంగాణ రైజింగ్-2047'. మరో 22 ఏళ్లలో చైనా, జపాన్ స్థాయిలో తెలంగాణ ఉండాలనేదే అల్టిమేట్ టార్గెట్. మరి%% ఆ రేంజ్ డెవలప్‌మెంట్ ఉండాలంటే ఎలాంటి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి? దాన్నే ఆవిష్కరించబోతోంది గ్లోబల్ సమ్మిట్‌లో. డిసెంబర్ 8, 9 తేదీల్లో.. ఫోర్త్ సిటీలో జరిగే సమ్మిట్‌లో ఈ రూట్ మ్యాప్ రివీల్ చేయబోతోంది. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం ఏంటో తెలుసు. అందులో ప్రధానంగా ఫోకస్ చేస్తున్నది.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ హైదరాబాద్ ఓఆర్ఆర్ అంతర్భాగంలో ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించాం. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ వంటి 4 రకాల పాలన సాగుతుండేది. ఈ మహానగరం ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులు, కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించాం. ప్రధానంగా పారిశ్రామిక కాలుష్యం, మూసీ, పురాతన వాహనాలు, వాయు కాలుష్యం వంటి వాటిని తగ్గించడం ద్వారా నెట్ జీరో నగరంగా మార్చాలని ప్యూర్ గా నిర్దేశించాం.. దేశంలో మెట్రోపాలిటన్ నగరాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సంక్షోభాలను హైదరాబాద్ నగరానికి ఎదురుకాకుండా ఉండేందుకు 2170 చదరపు కి.మీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తిస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను బయటికి తరలిస్తున్నాం. వరద సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతాం. అలాగే కోర్ అర్బన్ రీజియన్ ఒక యూనిట్‌గా మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి రోడ్ల విస్తరణ వంటి అన్ని రకాల ప్రణాళికలతో ముందుకు వెళ్లడానికి ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి సర్వీస్ సెక్టార్‌గా మార్చుతున్నాం. %అర్భన్%=%మూ%- – ఐదొమ్మిదిలో సినిమాలు ఫ్రీగా చూశా.. సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు పెరి అర్బన్ ఎకానమీ ఓఆర్ఆర్ అవతల మొదలు నుంచి తెలంగాణను మణిహారంగా చేయదున్న రీజినల్ రింగ్ రోడ్డు వరకు పెరి అర్బన్ ఎకానమీ కింద (ఫ్యూచర్) గుర్తించి ఆ ప్రాంతంలో మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా నిర్దేశించడం జరిగింది. అందులో ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, బెంగుళూరు %-% హైదరాబాద్, అమరావతి మీదుగా హైదరాబాద్ %-% చెన్నై బుల్లెట్ ట్రెయిన్స్ ప్రతిపాదించాం. పీటీ వల్ల రవాణా సులభతమవుతుంది. తెలంగాణకు సముద్రం లేని కారణంగా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మచిలీపట్నం పోర్టు వరకు డెడికేటెడ్ గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మించబోతున్నాం. ఇందుకోసం ఇప్పటికే కేంద్రం, ఏపీ రాష్ట్రాలతో సంప్రదింపులు కూడా పూర్తయ్యాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల కోసం పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలి. మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌లో హైవేలు, పోర్టు కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ ఉండాలి. వరంగల్‌లో నిర్మిస్తున్న విమానాశ్రయంతో పాటు ఆదిలాబాద్, కొత్తగూడం, రామగుండంలో ఎయిర్ పోర్టులు అదనంగా తెస్తాం. కనెక్టివిటీ పెంచడం ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలం. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గతంలో నగర ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా దృష్టి సారించారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకున్నాం. వ్యవసాయం, దాని ఆధారిత పరిశ్రమలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయదలచుకోలేదు. సారవంతమైన నేలల్లో అనేక రకాల పంటలను పండించడానికి వీలుంది. ప్యూర్, క్యూర్, రేర్.. ఈ మూడు రకాల వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, తద్వారా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చడానికి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నాం. ఒక్కో రీజియన్‌లో ప్రాంతాల వారిగా ఏం చేయబోతున్నామన్నది డాక్యుమెంట్‌లో చాలా స్పష్టంగా వివరాలుంటాయి. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి సాధించడం, అలాగే బలహీనంగా ఉన్న పేదలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సంకల్పించాం. దేశానికి అవసరానికి మించి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ ప్రజలకు కావలసిన న్యూట్రిషియస్ ఆహారం అందడం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదు. మారుమూల తండా నుంచి హైదరాబాద్ వరకు సమగ్రాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మా దార్శనికతే మా భవిష్యత్తు ప్రణాళికలు. తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళ్లడానికి ప్రముఖులందరినీ ఆహ్వానిస్తున్నాం. బిజినెస్, స్పోర్ట్స్, ఇండస్ట్రీ, అగ్రికల్చర్, టూరిజం... ఇలా అన్ని రంగాల్లో ప్రగతికి అవసరమైన అన్ని అంశాలు పాలసీలో ఉంటాయి. మా రోల్ మాడల్ చైనా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, సింగపూర్‌లను ఆదర్శంగా తీసుకుని వారితో పోటీ పడదలుచుకున్నాం. మా పోటీ అభివృద్ధి చెందిన దేశాలే. వారినే ఆదర్శంగా తీసుకున్నాం. ఈ సంకల్పానికి మా ప్రభుత్వానికి అందరి సహకారం కావాలి.." అని కోరారు. ఈ సందర్భంగా మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే "తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్"పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్‌పై లోతైన చర్చ జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ విజన్ డాక్యుమెంట్ పాలసీని డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించడానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సమ్మిట్‌లోనే 'తెలంగాణ విజన్ 2047' పాలసీని ప్రభుత్వం అధికారికంగా ఆవిష్కరించనుంది. ఈ సమ్మిట్‌లో భాగంగా, మొదటి రోజు (డిసెంబర్ 8) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రెజెంట్ చేయడంతో పాటు, అన్ని వర్గాలకు, రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానించి, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి వారి విలువైన సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ఇక రెండవ రోజు (డిసెంబర్ 9) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ విజన్ డాక్యుమెంట్ను రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించే అవకాశం ఉంది. ఈ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల బడ్జెట్ స్థాయికి చేర్చడం. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏ ఏ రంగాలను (పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, ఫార్మా వంటివి) ప్రోత్సహించాలి, కొత్త విధానాలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ముఖ్యమంత్రి ఈ సమీక్షలో లోతుగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, విజన్ డాక్యుమెంట్ అంశాలను క్రోడీకరించారు. ఈ రోజు మంత్రులతో జరిగిన సుదీర్ఘ సమీక్ష ముగిసిన అనంతరం, విజన్ 2047 డాక్యుమెంట్‌కు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో పంచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తోంది. రాబోయే 20 ఏళ్లలో రాష్ట్రంలో 1.41 కోట్ల ఉద్యోగాలు కల్పించాలనే టార్గెట్‌తో ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లో భాగంగా టాలెంట్ హైపర్‌లూప్ 2047 పేరుతో 'స్కిల్లింగ్ ఎకో సిస్టమ్‌ను' ఆవిష్కరించింది. డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ నైపుణ్యాలు లేకపోవడం చాలామంది యువతకు ఉద్యోగాలు దొరకడం లేవు. ఇలాంటి నిరుద్యోగులకు ఈ పాలసీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. సాధారణంగా తరగతి గదిలో చెప్పే పాఠాలకి, ఫీల్డ్‌వర్క్‌లో చేసే పనికి తేడాలు ఉంటాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విజన్-2047లో భాగంగా వినూత్న పద్ధతిని ప్రతిపాదించింది. రాష్ట్రంలో జరిగే మెట్రో రైలు నిర్మాణం, బీఆర్టీఎస్ కారిడర్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, వాటర్ గ్రిడ్ పనులను ఆన్‌సైట్ ట్రైనింగ్ గ్రౌండ్స్‌గా మార్చనున్నారు. పనులు జరుగుతుండగానే యువత అక్కడ పాల్గొంటారు. అక్కడున్న మిషీన్లను ఆపరేట్ చేయడం, టెక్నాలజీని నేర్చుకునే సదుపాయం ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి వేలాదిమంది నిపుణులు వచ్చేస్తారు.

భారత్ ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీ, నిమ్జ్‌లాంటి ప్రాంతాల్లో ఆయా రంగాలకు సంబంధించిన వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్లస్టర్లవారీగా పరిశ్రమల అవసరాలను గుర్తిస్తారు. ప్రస్తుతమున్న స్కిల్లింగ్ కెపాసిటీని 2 నుంచి 3 రేట్లు పెంచాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. మొత్తానికి 'హ్యూమన్ క్యాపిటల్ అండ్ ఇన్‌క్లూజన్ మిషన్' కింద 2047 నాటికి 1.41 కోట్ల ఉద్యోగాలు సృష్టించడమే టార్గెట్‌గా పెట్టుకుంది. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే "తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్"పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్‌పై లోతైన చర్చ జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ విజన్ డాక్యుమెంట్ పాలసీని డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించడానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సమ్మిట్‌లోనే 'తెలంగాణ విజన్ 2047' పాలసీని ప్రభుత్వం అధికారికంగా ఆవిష్కరించనుంది. ఈ సమ్మిట్‌లో భాగంగా, మొదటి రోజు (డిసెంబర్ 8) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రెజెంట్ చేయడంతో పాటు, అన్ని వర్గాలకు, రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానించి, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి వారి విలువైన సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ఇక రెండవ రోజు (డిసెంబర్ 9) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ విజన్ డాక్యుమెంట్ను రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించే అవకాశం ఉంది. ఈ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల బడ్జెట్ స్థాయికి చేర్చడం. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏ ఏ రంగాలను (పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, ఫార్మా వంటివి) ప్రోత్సహించాలి, కొత్త విధానాలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ముఖ్యమంత్రి ఈ సమీక్షలో లోతుగా చర్చించారు. ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తోంది. రాబోయే 20 ఏళ్లలో రాష్ట్రంలో 1.41 కోట్ల ఉద్యోగాలు కల్పించాలనే టార్గెట్‌తో ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లో భాగంగా టాలెంట్ హైపర్‌లూప్ 2047 పేరుతో 'స్కిల్లింగ్ ఎకో సిస్టమ్‌ను' ఆవిష్కరించింది. డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ నైపుణ్యాలు లేకపోవడం చాలామంది యువతకు ఉద్యోగాలు దొరకడం లేవు. ఇలాంటి నిరుద్యోగులకు ఈ పాలసీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

## మంత్రి సీతక్క స్వగ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం

### హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రి సీతక్క స్వగ్రామంలో సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క సొంత గ్రామం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని 7 వార్డులు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆర్గం వెంకన్న ని సర్పంచ్ గా దివంగత మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ అనుచరులకు ఉప సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా గ్రామస్థులు ఎన్నుకున్నారు. తమ స్వగ్రామంలో గ్రామ సర్పంచినీ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మంత్రి సీతక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తూనే ఉంటానని మంత్రి సీతక్క అన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- దేశాన్ని కాపాడుకుందాం
- దళితబహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..దేశన్ని కాపాడుకుందాం అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రదర్శన చేసారు. పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ నేతృత్వంలో అంబేద్కర్ నగర్ వద్ద గల ఏర్పాటు చేయబడిన అంబేద్కర్ విగ్రహం నకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దేశ భవిష్యత్తు కోసం ఆధునిక భారతావని సమత సమాజం నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచం లోనే గొప్ప లిఖిత రాజ్యాంగం ను ఈ దేశ పౌర సమాజానికి అందించిన మానవ హక్కుల ఉద్యమ పితామహుడు అంబేద్కర్ ఆశయాలను మోడీషా కేంద్ర రాష్ట్ర మనువాద మాఫియా దోపిడీ పాలకులు కాల రా స్తున్నారని ఆరోపణలు చేసారు. రాజ్యాంగం ను రక్షించికోకపోతే దళిత బహుజన సమాజానికి భవిష్యత్ లేదన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో రాజ్యాధికారం సాధన ద్వారా మనం ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన. ఘనమైన నివాళులు అని కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు. రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ. టౌన్ అధ్యక్షులు చిరుకూరి అర్జున్. కార్యదర్శి గంటా.. లోవరాజు. టౌన్ మహిళ అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మీ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు. అసెంబ్లీ ఇంచార్జ్ సాక. రాధా కృష్ణ. పార్టీ నాయకులు జెక్కల సూరిబాబు. పెనుపోతులు సరస్వతి. వి. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుంది

- నిజాయితీకి నిలువుటద్దం రంగాచార్యులు
- మాడభూషి శ్రీధర చార్యులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిజాయితీగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్టు శ్రీధర ఆచార్యులు అన్నారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దం రంగాచార్యులు అని పలువురు వక్తలు కొనియాడారు. మరింగంటి రంగాచార్యులు సంస్మరణ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ అధ్యక్షతన శనివారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ రంగాచార్యులు గొప్ప స్నేహశీలి అని, పలువురు జర్నలిస్టులకు ఆత్మీయ బంధువని, రంగా చారి లేని లోటు తీర్చలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సంఘంతోను హైదరాబాద్ జర్నలిస్ట్ యూనియన్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ తోను ఎంతో అనుబంధం ఉందని వక్తలు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ సంస్మరణ సభలో సీనియర్ పాత్రికేయులు ఆర్ వి రామారావు, టెక్ మహీంద్ర లా విశ్వవిద్యాలయం డీన్, సీనియర్ పాత్రికేయులు మాడభూషి శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ, చిన్న పత్రికల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యూసుప్ బాబు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి వరికుప్పల రమేష్, వెటరన్ జర్నలిస్ట్ సంఘం కోశాధికారి ఎన్ శ్రీనివాస రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు రాం లాల్, ఎం మల్లయ్య, రమణ రావు, వెలిజాల చం ద్రశేఖర్, సీతారామ్, బుద్ధా మురళి, శ్రీరాంజీ, మూర్తి, అబ్దుల్, అజీజ్ తదితరులు మాట్లాడారు. అదే విధంగా రంగచార్యులు కుటుంబ సభ్యులు కుమార్తె పల్లవి, కుమారుడు వంశీ మోహన్ మనుమలు కూడా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఏకగ్రీవాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రలోభాలు,వేలం పాటలతో గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం చేయడం పై ఎంపీ డీకే అరుణ సీరియస్ అయ్యారు..రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ తో ఫోన్ లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడారు. ఎదేచ్చగా గ్రామాల్లో సర్పంచ్ పదవులు అగ్రాస్ పడుతుంటే.. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఏకాభిప్రాయంతో, గ్రామాభివృద్ధికి ఎన్నిక ఏకగ్రీవం అవ్వడం స్వాగతిస్తామని.. అలాకాకుండా కానీ వేలం పాటలో పదవులు దక్కించుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ప్రలోభాలకు గురిచేసి, బలవంతపు వేలం వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం..

బలవంతపు ఏకగ్రీవం పై రాష్ట్ర ఎన్నికల సంఘం సుమోటోగా యాక్షన్ తీసుకోవాలన్నారు. ఏకగ్రీవం అయిన గ్రామాల్లో ఎవరిని అడిగిన వేలం జరిగిందో.. స్వచ్చందంగా ఏకగ్రీవం అయ్యిందో తెలుస్తుందని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. రెవెన్యూ,పోలీస్ అధికారులకు తెలియదని అనడం కళ్ళుండి చూడకపోవడమే అవుతుందన్నారు.

## మళ్లీ తెలంగాణలో బలిదానాల పర్వం

- బీసీ రిజర్వేషన్ కోసం బీసీ యువకుడు ఆత్మబలిదానం
- బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదంటూ నిరసన
- పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నసాయి ఈశ్వర్‌చారి
- ప్రభుత్వ హత్యగా పేర్కొంటున్న బీసీ సంఘాలు
- గాంధీ ఆసుపత్రి వద్ద నిరసన ప్రదర్శనలు
- ఘటనలో సలువురు బీసీ నేతల అరెస్టు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో ఫలితాలు చేసుకున్న విధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఓ యువకుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ సర్కారు చేసిన మోసానికి ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఓ యువకుడు ఆత్మబలిదానం చేసుకున్నాడు. మేడిపల్లిలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న సాయి ఈశ్వర్ చారి (35) గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం ఆయన కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన సాయి ఈశ్వర్ బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి తల్లి ప్రమీల, భార్యాపిల్లలతో జగద్గిరిగుట్టలో నివాసముంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. 90 శాతం కాలిన గాయాలతో చికిత్స కోసం వచ్చిన సాయిఈశ్వర్.. శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారని ప్లాస్టిక్ సర్జరీ విభాగం వైద్యులు ప్రకటించారు. అనంతరం గాంధీ దవాఖానలోని మార్చురీలో మృతదేహానికి పోస్ట్ మార్టం పూర్తి చేశారు. విషయం తెలియగానే బీసీ సంఘాల నాయకులు వస్తున్నారని సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు మధ్య జగద్గిరిగుట్టలోని నివాసానికి మృతదేహాన్ని అంబులెన్స్‌లో తరలించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గాంధీ దవాఖానలో చికిత్స పొందిన సాయిఈశ్వర్ చారిని పరామర్శించి అతడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వంపై పోరాడి సాధించుకుందామని, బీసీ బిడ్డలు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే సాయి ఈశ్వర్‌చారి మృతి చెందినట్లు తెలిసిన వెంటనే బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారితో పాటు వివిధ బీసీ సంఘాలకు చెందిన వందలాది మంది నేతలు, కార్యకర్తలు గాంధీ ఆసుపత్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గాంధీ దవాఖాన ప్రధాన ద్వారం మెట్లపై కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాయి ఈశ్వర్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ గురించి అడిగితే సర్కారు తమను ఎందుకు అరెస్టులు చేయిస్తున్నదని ప్రశ్నించారు. బీసీల ద్రోహి అయిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ జాతి కళ్లు తెరవడానికి ఎంతో విలువైన తన ప్రాణాలు అర్పించిన బీసీ ఉద్యమంలో మొదటి అమరవీరుడు సాయి ఈశ్వర్‌చారి అని అన్నారు. ఇకపై ఎవరూ బలిదానాలు చేయొద్దని కోరారు.కాగా, సాయి ఈశ్వర్ మృతి చెందడంతో ప్రభుత్వ వైఖరికి నిరసనగా గాంధీ ఆసుపత్రి వద్ద బైఠాయించిన బీసీ నాయకులంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలియకుండా కొంతసేపు నగరంలో పలు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పారు. ఆ తర్వాత నాయకులు, కార్యకర్తలను తిరుమలగిరి, కారా?నా, రాంగోపాల్‌పేట, చిలకలగూడ, బొల్లారం, అంబర్‌పేట, ఉప్పల్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బీసీ సంఘం నాయకులకు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన విధంగా ఆత్మహత్యలపర్వం ప్రారంభమైతే ఎటువైపు వెళ్తుందో తెలియని పరిస్థితి.


AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000852305 & 24660000739627, మండ్ల శ్రీధర్, మండ్ల రాఘవమ్మ | 03-Feb-25 Rs. 10,28,212/- 16-జనవరి-25 నాటికి పది లక్షల ఇరవై ఎనిమిది వేల రెండు వందల పన్నెండు రూపాయలు మాత్రమే | 01-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కమలాపురం గ్రామ పంచాయతీ, కమలాపురం గ్రామ ఖాతాలు, కమలాపురం మడలం, కమలాపురం ఉప జిల్లా, కడప రిజిస్టర్ జిల్లా, వై.ఎస్.ఆర్. కడప జిల్లా, కమలాపురం గ్రామ సర్వే నం. 404 /1A, మొత్తం విస్తీర్ణం 65 చదరపు గజాలు అసెస్‌మెంట్ నం. 1191003147 అంశం సంఖ్య 1. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర 27.4 అడుగులు లేదా 08.33 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 21.5 అడుగులు లేదా 06.52 మీటర్లు మొత్తం విస్తీర్ణం 65 చదరపు అడుగులు. గజాల భవనం కొలత తూర్పు నుండి పడమర 27.4 అడుగులు లేదా 08.33 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 14.8 లేదా 04.51 మీటర్లు మొత్తం నిర్మాణం 405.5 చదరపు అడుగులు లేదా 2వ స్థానం ఐటెమ్ నంబర్ 2వ స్థానం ఇంటి బేరింగ్ నెం.2/61-20, ఖాళీ స్థలం 2వ స్థానం వార్డు, తెలుగు వాండ్ల వీధి, కమలాపురం గ్రామ పంచాయతీ కమలాపురం గ్రామ ఖాతాలు కమలాపురం మడలం, కమపాలపురం ఉప జిల్లా, కడప రిజిస్టర్ జిల్లా వై.ఎస్.ఆర్. కడప జిల్లా, కమలాపురం గ్రామం స్క్వేర్ నం. 404/1A, మొత్తం విస్తీర్ణం 26.2 చదరపు అడుగులు స్థలం అలంకరణ వస్తువులు తూర్పు నుండి పడమర 36 అడుగులు లేదా 10.97 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం 6.7 అడుగులు లేదా 02.04 మీటర్లు మొత్తం విస్తీర్ణం 26.2 చదరపు అడుగులు. గజాలు తూర్పు: ఐటెం నెం.01, ఎం. గంగులయ్య ఇంటి జాయింట్ వాల్ & సైట్ 2వ స్థానంలో ఐటెం రాస్తా, పశ్చిమం: సైట్ కేశవ రెడ్డికి చెందినది ఐటెం నెం.2 Exe వీధిలో అమ్మిన ఆస్తి హక్కుదారునికి చెందినది, ఉత్తరం: ఐటెం నెం.1 సైట్ నల్లబోతుల రామయ్యకు చెందినది, ఎల్‌టిఎం నెం.2 నల్లబోతుల రామయ్య స్వంత రాస్తా, దక్షిణం: ఐటెం నెం.1, జాయింట్ వాల్ & ఇల్లు మండల మల్లేష్‌కు చెందినది. ఐటెం నెం.2 సైట్ & ఇల్లు మాడ్ల గంగులయ్యకు చెందినది | | |
| (Loan A/C No.) 23630000013375, బొడుమల్లు మధుసూదన్ రెడ్డి, బి మదన్‌మోహన్ రెడ్డి, బి ప్రమీల | 25-Jun-24 Rs. 47,76,594/- 20-జూన్-24 నాటికి నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 02-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా - పీలేరు ఉప జిల్లా పీలేరు మండలం - బోడుమల్లువారిపల్లి గ్రామ పంచాయతీ - బోడుమల్లువారిపల్లి గ్రామం కాప్సా - సర్వే నెం. 284 - సరిహద్దు: తూర్పు: రవీంద్రనాథ్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: లక్ష్మమ్మ బండల మిద్దె, దక్షిణం: కృష్ణారెడ్డి ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001488373, కలవపల్లి శ్రావణి, గుర్రం సునీల్ | 30-Sep-24 Rs. 6,32,279/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 02-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: అన్నమయ్య జిల్లా పీలేరు ఉప జిల్లా పీలేరు మండలం జాండ్ల గ్రామ పంచాయతీ జాండ్ల గ్రామం చిరపురెడ్డిగారిపల్లి గ్రామం 221 తూర్పు నుండి పడమర వరకు సరిహద్దుగా ఉంది రెండు వైపులా 33 అడుగులు లేదా 10.065 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా 30 అడుగులు లేదా 9.150 మీటర్లు విస్తీర్ణంలో ఉంది 110 చదరపు గజాల లేదా 27.5 అంకణం స్థలం తూర్పు: ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: గుర్రం సహదేవయ్య స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 23630000079860, ఉప్పలపాటి మధు, ఉప్పలపాటి సుజాత | 01-Sep-24 Rs. 11,62,673/- 19-సెప్టెంబర్-24 నాటికి పదకొండు లక్షల అరవై రెండు వేల ఆరు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 02-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి - పాకల పులిచెర్ల మండలం - దేవలంపేట పంచాయతీ మరియు గ్రామం మజార బలిరెడ్డిగారిపల్లి - సైట్ నెం. 58 ఈ మధ్య సరిహద్దు తూర్పు నుండి పడమర వరకు 60 అడుగులు. లేదా 18.29 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 24 అడుగులు లేదా 7.32 మీటర్లు. 1440 చదరపు అడుగులు లేదా 160 చదరపు గజాల విస్తీర్ణం తూర్పు: ఖాళీ స్థలం, పడమర: సిసి రోడ్, ఉత్తరం: రామకృష్ణ స్థలం, దక్షిణం: రామచంద్రయ్య స్థలం | | |
| (Loan A/C No.) 23630000009913, జి అభిషేక్, పురుషోత్తం గండికోట, గండికోట పద్మజ | 31-Jan-25 Rs. 14,35,634/- 16-జనవరి-25 నాటికి పద్నాలుగు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 02-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా - (అన్నయ్యమయ్య జిల్లా) - పిలేరు ఉప జిల్లా - పిల్లర్ మండలం - పిల్లర్ గ్రామం - పిల్లర్ గ్రామం - వార్డ్ నం.2 - రెడ్డివారిపల్లి నివాస ప్రాంతం - అర్.సి.హౌస్ ఇంటి తలుపు నెం.2-780 లో అసెస్‌మెంట్ నెం.2747 లో సర్వే నెం.68 - సరిహద్దు: ఈ కొలతల మధ్య తూర్పు నుండి పడమర వరకు -17.5 అడుగులు లేదా 5.337 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 46 అడుగులు లేదా 14.030 మీటర్లు, 89.44 చదరపు గజాల విస్తీర్ణంలో, దానిలో నిర్మాణాలు మరియు ఫిక్చర్లతో కూడిన ఆర్.సి.సి.హౌస్ నిర్మించబడింది విద్యుత్ సేవ నెం.5711100019659, మొదలైనవి. తూర్పు: ఎస్ కర్పకం ఇల్లు, పశ్చిమం: 13 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఆర్.సుధాకర్ రెడ్డి స్థలం | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 06/12/2025
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## ఇబ్బందుల పర్వంలో ఇండిగో!

ఇబ్బందుల పర్వంలో ఇండిగో!

భారతదేశంలో అతిపెద్ద విమానయాన సంస్థలలో ఒకటైన ఇండిగోకు సంబంధించిన విమాన సర్వీసుల్లో ఇటీవల తలెత్తిన తీవ్ర అంతరాయం, జాప్యాలు, రద్దులు వేలాది మంది ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించాయి. ఇండిగో విమాన సర్వీసుల్లో తలెత్తిన తీవ్ర అంతరాయం, జాప్యాలు మరియు రద్దులకు అత్యంత ముఖ్యమైన కారణాలలో ఒకటి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇటీవల 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్' (ఎఫ్డీటీఎల్) అనే కొత్త నిబంధనలను కఠినంగా అమలు చేసింది. ఈ నిబంధనల ప్రకారం పైలట్లు మరియు క్యాబిన్ సిబ్బంది వారంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన విశ్రాంతి సమయాన్ని గణనీయంగా పెంచారు. రాత్రి సమయాల్లో విధులు ముగించాల్సిన సమయాన్ని కూడా మునుపటి కంటే ముందుగానే నిర్ణయించారు. ఈ మార్పుల కారణంగా విమాన సిబ్బంది యొక్క మొత్తం పనిగంటలపై పరిమితులు పెరిగాయి. ఇండిగో సంస్థ ఈ కొత్త సమయ పరిమితులకు తగినట్లుగా తన సిబ్బంది షెడ్యూల్ను తక్షణమే మార్చుకోలేకపోయింది. దీని ఫలితంగా, రోజువారీ విమానాలను నడపడానికి చట్టబద్ధంగా సరిపోయినంత మంది పైలట్లు అందుబాటులో లేకుండా పోయారు. సిబ్బంది కొరత ఏర్పడటం వలన రోజుకు అనేక విమానాలను రద్దు చేయాల్సిన లేదా భారీగా ఆలస్యం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తగినంతమంది అదనపు సిబ్బందిని 'రిజర్వ్'లో ఉంచుకోకపోవడం వలన, ఒక పైలట్ సెలవు తీసుకున్నా లేదా అనారోగ్యంతో ఉన్నా, ఆ విమానం రద్దు చేయక తప్పలేదు. ఈ సిబ్బంది కొరత కారణంగానే ఇండిగో తన షెడ్యూల్ను నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంది.

మూడో కారణం నిర్వహణాపరమైన లోపాలు,అనాలోచిత షెడ్యూలింగ్. ఇండిగో విమానాలను షెడ్యూల్ చేయడంలో మరియు సిబ్బందికి విధులను కేటాయించడంలో తీవ్రమైన నిర్వహణాపరమైన లోపాలు జరిగాయి. పైలట్లకు విధులను కేటాయించే రోస్టరింగ్ విధానం సాంప్రదాయబద్ధంగా (మాన్యువల్గా) ఉండటం వలన కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేయడం కష్టమైంది. సిబ్బందికి ఇచ్చే విశ్రాంతి సమయాన్ని లెక్కించడంలో మరియు వారి విధులను సమన్వయం చేయడంలో పొరపాట్లు జరిగాయి. పీక్ సీజన్లో రద్దీని తట్టుకునేలా లేదా వాతావరణం అంచనాల ఆధారంగా విమాన షెడ్యూల్ను సమర్థవంతంగా ప్లాన్ చేయడంలో సంస్థ విఫలమైంది. ఒక విమానం ఆలస్యమైనప్పుడు, ఆ ఆలస్యం మొత్తం రోజువారీ షెడ్యూల్పై ప్రభావం చూపకుండా నివారించడంలో సరైన వ్యూహాలు అమలు చేయబడలేదు. ఈ నిర్వహణాపరమైన తప్పిదాలే సమస్యను మరింత తీవ్రతరం చేశాయి.

.శీతాకాలం ప్రారంభంలో, ముఖ్యంగా ఢిల్లీ మరియు ఉత్తర భారతదేశంలోని ఇతర ప్రధాన నగరాలలో దట్టమైన పొగమంచు సాధారణంగా ఏర్పడింది. ఈ దట్టమైన పొగమంచు కారణంగా ఉదయం వేళల్లో విజిబిలిటీ చాలా తక్కువగా ఉంది. తక్కువ విజిబిలిటీ ఉన్నప్పుడు విమానాలు టేకాఫ్ అవ్వడానికి లేదా ల్యాండ్ అవ్వడానికి నియంత్రణ సంస్థలు అనుమతించవు. దీని ఫలితంగా, ఢిల్లీ వంటి కీలకమైన విమానాశ్రయాల నుండి బయలుదేరే అనేక విమానాలు భారీగా ఆలస్యమయ్యాయి. ఢిల్లీ నుండి బయలుదేరే విమానం ఆలస్యం కావడం వలన, ఆ విమానం ఆ రోజు తరువాత వెళ్లాల్సిన ఇతర నగరాల షెడ్యూల్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వాతావరణ ప్రతికూలత ఇండిగో నెట్వర్క్లో గందరగోళాన్ని పెంచింది.

ఐదో కారణం సాంకేతిక సమస్యలు, వ్యవస్థల వైఫల్యం.కొన్ని సందర్భాలలో, విమానాశ్రయాల్లోని కీలకమైన సాంకేతిక వ్యవస్థలు మొరాయించాయి ,కొన్ని సార్లు వైఫల్యం చెందాయి. చెక్-ఇన్ కౌంటర్లు, బోర్డింగ్ గేట్లు, లగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్లో ఏర్పడిన సాంకేతిక సమస్యల వలన ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగింది. ఇంకో కారణం సిబ్బంది అలసట, మానసిక ఒత్తిడి.కొత్త నిబంధనల అమలుకు ముందు, ఇండిగో సిబ్బంది ఇప్పటికే అధిక పనిభారాన్ని మరియు తీవ్రమైన అలసటను అనుభవిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని విమానాశ్రయాలలో పీక్ అవర్స్లో విమానాల రాకపోకలు చాలా రద్దీగా ఉంటాయి. ఒక విమానం ఆలస్యమైనా లేదా ఒక విమానాశ్రయంలో వాతావరణం ప్రతికూలంగా మారినా, వెంటనే మొత్తం ట్రాఫిక్ నియంత్రణ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ - ఏటీసీ) వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఇక్కడ ఒక్కో విమానం దిగడానికి లేదా ఎగరడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇండిగో సంస్థ నుండి కొంతమంది పైలట్లు మరియు అనుభవజ్ఞులైన సిబ్బంది మెరుగైన వేతనాలు మరియు వృద్ధి అవకాశాల కోసం ఇతర దేశీయ మరియు అంతర్జాతీయ విమానయాన సంస్థలలో చేరడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో చాలా మంది పైలట్లు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు లేదా సంస్థను విడిచిపెట్టారు. ఇండిగో తన విమానాలలో ఎక్కువ శాతం కార్యకలాపాల్లో ఉపయోగించడంతో, సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు భర్తీ చేయడానికి తగినన్ని స్పేర్ విమానాలు అందుబాటులో లేవు. ఒక విమానానికి మరమ్మతులు అవసరమైనప్పుడు లేదా అది ఆలస్యమైనప్పుడు, ఆ విమానం స్థానంలో మరొక విమానాన్ని పంపే అవకాశం ఇండిగోకు లేకుండా పోయింది. ఈ వ్యూహాత్మక లోపం కూడా ఆలస్యాలకు కారణమైంది.

విమానాలు ఆలస్యం అయినప్పుడు లేదా రద్దు అయినప్పుడు, ఇండిగో సంస్థ ప్రయాణికులకు సకాలంలో మరియు స్పష్టమైన సమాచారాన్ని అందించడంలో విఫలమైంది. విమానం రద్దు గురించి చివరి నిమిషంలో తెలియజేయడం వలన ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు.

ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్) తీవ్రంగా స్పందించింది. ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు మరియు భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నివారించేందుకు తక్షణమే రంగంలోకి దిగి పలు కీలక ఆదేశాలను జారీ చేసింది:సంక్షోభానికి దారితీసిన పరిస్థితులు, కారణాలు మరియు జవాబుదారీతనంపై దర్యాప్తు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక ఉన్నత స్థాయి కమిటీని (నలుగురు సభ్యుల కమిటీ) ఏర్పాటు చేసింది. దీని ద్వారా లోపాలను గుర్తించి, బాధ్యులను శిక్షించాలని కేంద్రం ఆదేశించింది.పైలట్ల కొరత మరియు విమానాల రద్దుకు ప్రధాన కారణంగా నిలిచిన డీజీసీఏ యొక్క కొత్త ఎఫ్డీటీఎల్ నిబంధనల అమలును కేంద్ర ప్రభుత్వం తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

రద్దయిన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు పూర్తి టికెట్ ఫీజును ఆటోమేటిక్గా తిరిగి చెల్లించాలని (రీఫండ్) ఇండిగోను ఆదేశించింది. విమాన సర్వీసుల్లోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు మరియు సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే నియంత్రణ కేంద్రాన్ని (కంట్రోల్ రూమ్) ఏర్పాటు చేసింది.

ఇండిగో సంక్షోభం వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నివారించడానికి, విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలలో ప్రాథమికంగా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా, కొత్త 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్' (ఎఫ్డీటీఎల్) నిబంధనలను పటిష్టంగా అమలు చేయడానికి తగిన మానవ వనరుల నియామకాన్ని వేగవంతం చేయాలి. సిబ్బంది యొక్క పనిభారాన్ని తగ్గించేందుకు మరియు వారు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా, ప్రతి పది విమానాలకు అవసరమయ్యే సిబ్బందికి అదనంగా ఇరవై శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించాలి. అలాగే, పైలట్ల రోస్టరింగ్ (విధి కేటాయింపు) ప్రక్రియను పాత పద్ధతిలో కాకుండా, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రూపొందించాలి. దీని ద్వారా సిబ్బంది విశ్రాంతి సమయాలు మరియు విధి సమయాలు చట్టబద్ధంగా సరిపోయేలా ఆటోమేటిక్గా పర్యవేక్షించవచ్చు. విమానం ఎగరడానికి ముందే సిబ్బంది పరిమితుల గురించి హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

రెండవ ముఖ్యమైన నివారణ చర్యగా, విమానయాన సంస్థలు తమ షెడ్యూలింగ్ను వాస్తవికతకు అనుగుణంగా మార్చుకోవాలి. ముఖ్యంగా శీతాకాలంలో, దట్టమైన పొగమంచు లేదా ప్రతికూల వాతావరణం ఉండే ప్రాంతాల నుండి బయలుదేరే విమానాల సంఖ్యను తగ్గించుకోవడం మంచిది. అలాగే, ప్రధాన మెట్రో విమానాశ్రయాలలో రద్దీ ఎక్కువగా ఉండే పీక్ అవర్స్లో అనవసర విమానాలను నివారించాలి. విమానాలకు ఏదైనా సాంకేతిక లోపం వచ్చినప్పుడు తక్షణమే ప్రత్యామ్నాయంగా ఉపయోగించడానికి వీలుగా, తమ మొత్తం విమానాలలో కనీసం పది శాతం విమానాలను స్పేర్ ఫ్లీట్గా (రిజర్వ్ విమానాలు) ఉంచుకోవాలి. డీజీసీఏ విమానయాన సంస్థల యొక్క ఎఫ్డీటీఎల్ నిబంధనల అమలును అనుకోని తనిఖీల (సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్స్) ద్వారా పర్యవేక్షించాలి మరియు నిబంధనలు పాటించని సంస్థలపై భారీ జరిమానాలను విధించాలి. అంతేకాకుండా, విమానయాన సంస్థలు ప్రయాణికులకు సమగ్రమైన మరియు సకాలంలో సమాచారాన్ని అందించే విధానాలను రూపొందించేలా డీజీసీఏ కఠినమైన మార్గదర్శకాలను విడుదల చేయాలి. విమానం ఆలస్యమైన వెంటనే ఎస్సెమ్మెస్, ఈమెయిల్ మరియు ఫోన్ కాల్ ద్వారా ప్రయాణికులకు సమాచారం చేరేలా చూసే సాంకేతిక వ్యవస్థను విమానయాన సంస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించాలి.

విమానయాన సంస్థలు తమ సిబ్బందికి మెరుగైన వేతనాలను మరియు పని వాతావరణాన్ని అందించడం ద్వారా సిబ్బంది వలసలను నివారించాలి. నిరంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం, సిబ్బంది యొక్క మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా వారి అలసటను తగ్గించాలి. సిబ్బంది సంతృప్తిగా ఉంటే, విమాన కార్యకలాపాలు కూడా సజావుగా సాగుతాయి. ఈ విధంగా, సాంకేతికత, మానవ వనరుల నిర్వహణ మరియు పటిష్టమైన నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తవు.

# దారి తప్పుతున్న ఐటి ఉద్యోగులు

- చాలా మంది వ్యవహారాలు సమాజానికి ప్రమాదకరం
- భారతీయ సంస్కృతిలోనూ వస్తున్న మార్పులు ఆందోళనకరం
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులలో సైతం పెరుగుతున్నహెచ్.ఐ.వి.ఎయిడ్స్ కేసులు
- వంత పాడుతున్న అధిక వేతనాలు, విదేశీ ప్రయాణాలు - స్వేచ్ఛాయుతమైన కార్పొరేట్ వాతావరణం
- స్వీయ నియంత్రణ లేక పోవటం వల్లే చుట్టుముడుతున్న సమస్యలు



తేజస్విని
హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా విద్యావంతులు, అధిక ఆదాయ వర్గంగా పేరుపొందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులలోసైతం హెచ్.ఐ.వి.ఎయిడ్స్ కేసులు పెరుగుతున్నాయనే జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) వెల్లడించిన సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భారతదేశంలోని 'సిలికాన్ వ్యాలీ' వంటి ప్రధాన ఐటీ నగరాల్లోని ఇంజనీర్లు మరియు మేనేజర్లలో హెచ్.ఐ.వి.కి సంబంధించిన జ్ఞానం, వైఖరి మరియు ఆచరణ పై నిర్వహించిన ఒక పైలట్ అధ్యయనం ఈ సమస్యను మరింత స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ ఉన్నత విద్యావంతుల వర్గంలో వ్యాప్తి పెరుగుదలకు గల కారణాలు, ముఖ్యంగా రక్షణ పద్ధతులను పాటించడంలో వారి వైఫల్యం మరియు ఉద్యోగం తర్వాత వారి సంస్కృతిలో వస్తున్న మార్పుల గురించి లోతుగా తెలుసుకుని,పరిష్కార మార్గాల దిశగా పనిచేయాల్సిన అవసరం ఉంది.

**సాంస్కృతిక మార్పులు -సామాజిక వైఖరి:** సాఫ్ట్‌వేర్ నిపుణులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించిన తర్వాత, వారి జీవనశైలి మరియు సమాజం పట్ల వైఖరిలో పెద్ద మార్పులు చోటుచేసుకుంటాయి. అధిక వేతనాలు, విదేశీ ప్రయాణాలు మరియు స్వేచ్ఛాయుతమైన కార్పొరేట్ వాతావరణం కారణంగా సాంప్రదాయక విలువల నుండి వారు క్రమంగా దూరమవుతున్నారు. ముఖ్యంగా, సామాజిక సమావేశాలు, పార్టీలు మరియు పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి తీసుకునే విరామాలలో అనైతిక లైంగిక సంబంధాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ఆధునిక సంస్కృతిలో, హెచ్.ఐ.వి. వంటి సున్నితమైన ఆరోగ్య సమస్యల గురించి చర్చించడం అనేది వారి 'విద్యావంతుల' హోదాకు లేదా కార్పొరేట్ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందనే అపోహ బలంగా ఉంది. ఈ కారణాల వల్ల, వ్యక్తిగత ప్రవర్తన మరియు సామాజిక ఆరోగ్య ప్రమాణాల మధ్య వైరుధ్యం ఏర్పడుతోంది, ఇది రక్షణ లేని లైంగిక కార్యకలాపాలకు దారితీస్తుంది. ఈ సాంస్కృతిక మార్పుల కారణంగానే వారికి హెచ్.ఐ.వి. జ్ఞానం ఉన్నప్పటికీ, ఆచరణలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం మరియు విద్య బాగా ఉన్న ఈ వర్గం, హెచ్.ఐ.వి. సంక్రమణ నివారణకు సంబంధించిన నమ్మకాలు మరియు అపోహలను వేరు చేయలేకపోతున్నారు. విద్యావంతులు కావడం వలన తాము తెలివైన నిర్ణయాలు తీసుకుంటామని వారు భావిస్తారు, కానీ వారి సామాజిక వైఖరి ఇప్పటికీ మూఢ నమ్మకాలు మరియు సంప్రదాయ భయాల చుట్టూ తిరుగుతోంది. తమ సామాజిక హోదా కారణంగా తాము సురక్షితమైన వాతావరణంలో ఉన్నామని, హెచ్.ఐ.వి. కేవలం 'సామాజికంగా తక్కువ స్థాయి'లో ఉన్న వ్యక్తులకే వస్తుందని వారు నమ్ముతారు, ఇది వారికి తప్పుడు భద్రతా భావాన్ని కలిగిస్తుంది. ఈ వైఖరి కారణంగానే తమలాంటి విద్యావంతుల మధ్య రక్షణ అవసరం లేదని భావిస్తున్నారు.

**రక్షణ పద్ధతులనుపాటించకపోవడం:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రక్షణ పద్ధతులను పాటించకపోవడానికిఅనేక కారణాలు ఉన్నాయి. పురుషులకు, స్త్రీలకు కూడా వాడేం దుకు కండోమ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఉపయోగించడంలో నిర్లక్ష్యం లేదా సంకోచం ప్రదర్శించడం సర్వసాధారణంగా మారింది. ఆధునిక విజ్ఞానం మరియు విద్య బాగా ఉన్న ఈ వర్గంలో, సురక్షితమైన లైంగిక పద్ధతుల గురించి పూర్తిగా తెలిసి ఉన్నప్పటికీ, వ్యక్తిగత నిర్ణయాలు దీనికి భిన్నంగా ఉంటున్నాయి. తాము నమ్మిన లేదా తెలిసిన భాగస్వామితో శృంగారంలో పాల్గొనేటప్పుడు భద్రతా సాధనాలు అవసరం లేదని భావించడం అనేది వారిలో ఒక సాధారణ అపోహగా ఉంది. అలాగే, శృంగారంలో పాల్గొనే సమయంలో తమ ఆనందానికి లేదా అనుభూతికి కండోమ్‌లు అడ్డుగా ఉంటాయనే భావన కూడా చాలా మందిలో బలంగా ఉంది. దీనికి తోడు, అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితులు (ఉదాహరణకు, పార్టీలు లేదా సామాజిక సమావేశాల తర్వాత) ఏర్పడినప్పుడు, సురక్షితమైన పద్ధతులను పాటించే అవకాశం తగ్గిపోతోంది.

మేనేజర్లు, ఇంజనీర్లలో దాదాపు ముప్పై నాలుగు శాతం మంది, లైంగిక సంపర్కం తర్వాత యాంటీసెప్టిక్స్‌తో జననేంద్రియాలను కడగడం వలన హెచ్.ఐ.వి. సంక్రమణను నివారించవచ్చని తప్పుగా ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ తప్పుడు ఆచరణ, సురక్షితమైన పద్ధతులను అనుసరించకుండా నిరోధిస్తుంది.

**కో-లివింగ్ :** సాఫ్ట్‌వేర్ మరియు కార్పొరేట్ రంగాలలో పనిచేసే యువ ఉద్యోగులలో ఇటీవలి కాలంలో కో-లివింగ్ సంస్కృతి వేగంగా విస్తరిస్తోంది. అధిక అద్దెలు, ఒంటరితనాన్ని అధిగమించేందుకు ఉద్దేశించిన ఈ కాన్సెప్ట్, ఉద్యోగుల మధ్య లైంగిక సంబంధాలలో పెరిగిన స్వేచ్ఛకు మరియు హెచ్.ఐ.వి. వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి పరోక్షంగా కారణమవుతోంది. కో-లివింగ్ అంటే ఒకే భవనంలో లేదా అపార్ట్‌మెంట్‌లో అనేక మంది ఉద్యోగులు (పురుషులు, స్త్రీలు కలిపి) పంచుకునే సాధారణ నివాస స్థలాలు. ఇక్కడ అందరూ కలిసి వంట చేసుకుంటారు, కలిసి వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు మరియు సామాజిక స్థలాలను పంచుకుంటారు. ఈ నిరంతర సామాజిక వాతావరణం, తరచుగా పార్టీలు మరియు ఇద్దరు వ్యక్తులు సన్నిహితంగా మెలగడానికి ఎక్కువ అవకాశాలను కల్పిస్తుంది. ఈ సన్నిహిత వాతావరణంలో, వ్యక్తిగత గోప్యత కంటే సామాజిక అనుసంధానంపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన, హద్దులు చెరిగిపోయి, స్వేచ్ఛాయుత లైంగిక సంబంధాలు సర్వసాధారణంగా మారే ప్రమాదం ఉంది.

కో-లివింగ్ వాతావరణంలో, యువ ఉద్యోగులపై కుటుంబ నియంత్రణ లేదా సామాజిక పర్యవేక్షణ దాదాపుగా ఉండదు. సాంప్రదాయకంగా కుటుంబంలో లేదా సాధారణ అద్దె గృహాలలో ఉండే నియమాలు మరియు నిబంధనలు ఇక్కడ వర్తించవు. ఈ స్వేచ్ఛ మరియు నియంత్రణ లేకపోవడం వలన, చాలా మంది తమ సాంస్కృతిక విలువలను పక్కన పెట్టి, తాత్కాలిక ఆనందాల కోసం తాము తీసుకునే నిర్ణయాలపై బాధ్యత వహించరు. ఉద్యోగులు వృత్తిపరమైన ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా ఒంటరితనాన్ని అధిగమించడానికి తరచుగా కో-లివింగ్ స్పేస్‌లలోనే మద్యపానం లేదా ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తారు. మత్తులో ఉన్నప్పుడు సురక్షితమైన లైంగిక పద్ధతులను పాటించాలనే ఆలోచన తగ్గిపోతుంది, దీని ఫలితంగా బాధ్యతారాహిత్యంతో కూడిన లైంగిక కార్యకలాపాలలో పాల్గొనే ధోరణి పెరుగుతుంది. ఈ అనైతిక కార్యకలాపాలు హెచ్.ఐ.వి. వంటి లైంగికంగా సంక్రమించే వ్యాధులకు (ఎస్.టి.ఐ.) దారితీసే అవకాశాలను పెంచుతాయి.

ఈ సహజీవన సంస్కృతి కారణంగా, విద్యావంతులైన ఉద్యోగులు కూడా రక్షణ పద్ధతులను (కండోమ్‌లను) ఉపయోగించడంలో ఘోరంగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వారు తమ భాగస్వాములను తమతో పాటు నివసించేవారని లేదా తమకు తెలిసిన వారని భావించడం వలన, వారికి హెచ్.ఐ.వి. ఉండదనే తప్పుడు భద్రతా భావాన్ని పెంచుకుంటారు. ఇది నమ్మకంపై ఆధారపడిన అసురక్షిత లైంగిక సంపర్కానికి దారితీస్తుంది. అంతేకాక, రక్షణ పద్ధతుల గురించి చర్చించడంలో ఉన్న సంకోచం లేదా సిగ్గు కారణంగా, ఒకరి భాగస్వాములు తమ వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవితాలలో ఎవరితో సంబంధాలు పెట్టుకుంటున్నారనే విషయాన్ని తెలుసుకోలేరు. తత్ఫలితంగా, తాత్కాలిక లైంగిక సంబంధాల సంఖ్య పెరగడం మరియు కండోమ్‌ల వినియోగం తగ్గడం వలన, హెచ్.ఐ.వి. ఒక వ్యక్తి నుండి మరొకరికి చాలా సులభంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ఈ కో-లివింగ్ వాతావరణం కేవలం భౌగోళిక సామీప్యాన్ని మాత్రమే కాక, సామాజిక మరియు లైంగిక సామీప్యాన్ని కూడా పెంచుతోంది, ఇది హెచ్.ఐ.వి. వ్యాప్తికి మరింత ఆజ్యం పోస్తోంది.

సోషల్ మీడియా - సబ్‌స్క్రిప్షన్ మోడల్స్: లైంగిక స్వేచ్ఛకు కొత్త వేదిక

ఆధునిక డిజిటల్ యుగంలో, ఇన్‌స్టాగ్రామ్, ఓన్లీ ఫ్యాన్స్ వంటి అనేక యాప్‌లు మరియు వెబ్‌సైట్లు సబ్‌స్క్రిప్షన్ ఆధారిత కంటెంట్ మోడల్‌ను అనుసరిస్తున్నాయి. ఈ వేదికలు వ్యక్తులు, ముఖ్యంగా మహిళలు, తమ వ్యక్తిగత జీవితం మరియు శారీరక ఆకర్షణకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను డబ్బులకు అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఈ కంటెంట్‌లో అధిక భాగం లైంగికంగా ఆకర్షించే లేదా సున్నితమైన అంశాలను కలిగి ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వంటి అధిక ఆదాయ వర్గాలు, తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా ఉల్లాసం కోసం, ఈ కంటెంట్‌కు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి సబ్‌స్క్రైబ్ చేసుకుంటున్నారు. ఈ డిజిటల్ వినియోగం, కేవలం తెర వెనుక ఆసక్తిగా మొదలైనప్పటికీ, క్రమంగా వారి వ్యక్తిగత సంబంధాలు మరియు లైంగిక వైఖరిని ప్రభావితం చేస్తోంది.

ఈ సోషల్ మీడియా వేదికలు పెంపొందిస్తున్న 'స్వేచ్ఛాయుత లైంగిక సంస్కృతి' సాఫ్ట్‌వేర్ నిపుణులలో లైంగిక కార్యకలాపాల పట్ల వైఖరిని మారుస్తున్నాయి. కంటెంట్‌ను వీక్షించేవారు, తెరపై చూసే అసాధారణమైన లైంగిక స్వేచ్ఛ మరియు ప్రవర్తన తమ నిజ జీవితంలో కూడా ఆమోదయోగ్యమైనదిగా భావించడం ప్రారంభిస్తారు. ఫలితంగా, తాత్కాలిక లైంగిక సంబంధాలు మరియు బహుళ భాగస్వాములతో సంబంధాలు పెట్టుకోవడానికి ఈ కంటెంట్ పరోక్షంగా ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ వేదికలపై లభించే కంటెంట్‌లో సురక్షితమైన లైంగిక పద్ధతుల (కండోమ్ వాడకం) గురించి ప్రస్తావన చాలా తక్కువగా ఉంటుంది. దీని వలన, యువ ఉద్యోగులు రక్షణ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను విస్మరించి, తమ లైంగిక కార్యకలాపాలను ఎటువంటి భద్రత లేకుండా కొనసాగించడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ ధోరణి హెచ్.ఐ.వి. వంటి లైంగికంగా సంక్రమించే వ్యాధుల వ్యాప్తికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది.

**'ఉపయోగించు వదిలేయి' వైఖరి**

సోషల్ మీడియా సబ్‌స్క్రిప్షన్ మోడల్స్ కేవలం కంటెంట్ వినియోగానికి మాత్రమే పరిమితం కాకుండా, సంబంధాల పట్ల 'ఉపయోగించు వదిలేయి' (యూజ్ అండ్ త్రో ) వైఖరిని పెంపొందిస్తున్నాయి. సబ్‌స్క్రిప్షన్ ద్వారా తమకు కావాల్సిన 'లైంగిక అనుభూతిని' పొందవచ్చని భావించడం, నిజ జీవితంలో కూడా తమ భాగస్వాములను అదే విధంగా తాత్కాలికంగా ఉపయోగించుకోవచ్చనే తప్పుడు నమ్మకానికి దారితీస్తుంది. సోషల్ మీడియాలో డబ్బు చెల్లిస్తే తక్షణ సంతృప్తి లభిస్తుంది. ఈ తక్షణ సంతృప్తి ధోరణి నిజ జీవిత సంబంధాలలో కూడా ప్రతిఫలించి, దీర్ఘకాలిక బంధాలు మరియు మానసిక అనుబంధాలకు విలువ ఇవ్వకుండా, కేవలం శారీరక అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వడానికి దారితీస్తుంది.

ఈ 'ఉపయోగించు వదిలేయి' వైఖరి, బహుళ లైంగిక భాగస్వాములు కలిగి ఉండటాన్ని ప్రోత్సహిస్తుంది. ఒక వ్యక్తికి ఈ డిజిటల్ వేదికల ద్వారా ఎంత మంది భాగస్వా ములు ఉన్నారనే విషయాన్ని తెలుసుకోవడం అసాధ్యం. అదేవిధంగా, నిజ జీవితంలో కూడా ఉద్యోగులు తమ తాత్కాలిక భాగస్వాముల ఆరోగ్య నేపథ్యాన్ని లేదా గత అనుభవాలను పట్టించుకోరు. రక్షణ లేని లైంగిక సంపర్కం ద్వారా ఒకరి నుండి మరొకరికి హెచ్.ఐ.వి. వ్యాపించే ప్రమాదం విపరీతంగా పెరుగుతుంది. అంతేకాక, సోషల్ మీడియా ప్రభావంతో పెరిగిన ఈ స్వేచ్ఛాయుత సంబంధాలు, సాంప్రదాయ విలువలు మరియు వివాహ వ్యవస్థ పట్ల ఉన్న గౌరవాన్ని తగ్గిస్తున్నాయి. ఈ కారణంగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ అధిక ఆదాయం మరియు స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని, తక్కువ బాధ్యతాయుతమైన లైంగిక జీవితాన్ని గడపడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ఆరోగ్యపరంగా మరియు సామాజికంగా ప్రమాదకరమైన ధోరణి.

**నివారణ మార్గాలు :** హెచ్.ఐ.వి. వ్యాప్తిని అరికట్టడానికి అత్యంత కీలకంగా సమగ్ర లైంగిక విద్యను పాఠశాల మరియు కళాశాల స్థాయిల్లో తప్పనిసరి చేయాలి. సాఫ్ట్‌వేర్ నిపుణులు తమ కుటుంబాల నుండి లైంగిక ఆరోగ్యం గురించి సరైన సమాచారాన్ని పొందలేకపోతున్నందున, వ్యవస్థీకృత విద్య ద్వారానే ఈ జ్ఞాన లోపాన్ని పూడ్చాలి. ఈ విద్యలో కేవలం హెచ్.ఐ.వి. నివారణ గురించి మాత్రమే కాకుండా, సురక్షితమైన లైంగిక పద్ధతులు, సంబంధాల నైతికత మరియు ప్రమాదకర ప్రవర్తనపై స్పష్టమైన అవగాహన కల్పించాలి. దీనికి అనుబంధంగా, సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ ఉద్యోగులకు వృత్తి శిక్షణలో భాగంగా హెచ్.ఐ.వి. అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలి. ఈ శిక్షణ కేవలం లెక్చర్ల రూపంలో కాకుండా, ఉద్యోగుల మధ్య ఉన్న తప్పుడు నమ్మకాలు చర్చల రూపంలో తొలగించాలి. వివాహితులలో కూడా ప్రమాదం ఉన్నందున లైంగిక విశ్వసనీయత మరియు అవసరమైతే రక్షణ పద్ధతుల గురించి స్పష్టంగా వివరించాలి. ఉద్యోగులకు తగిన మానసిక మద్దతు అందించడానికి కంపెనీలు తమ ఉద్యోగి సహాయ కార్యక్రమాలలో లైంగిక ఆరోగ్య నిపుణులను అందుబాటులో ఉంచాలి.

కో-లివింగ్ వాతావరణంలో పెరిగిన లైంగిక స్వేచ్ఛను అరికట్టడానికి నియంత్రణ మరియు పర్యవేక్షణ అవసరం. కో-లివింగ్ సంస్థలు తమ ఆవరణలో సామాజిక మరియు నైతిక ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి. ముఖ్యంగా, అధిక మద్యపానం మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించాలి, ఎందుకంటే అవి బాధ్యతారాహిత్యమైన లైంగిక ప్రవర్తనకు దారితీస్తాయి. కో-లివింగ్ మేనేజ్‌మెంట్ సంస్థలు తమ భవనాలలో నిరంతరం కండోమ్‌ల లభ్యతను సులభతరం చేయాలి. ప్రైవసీకి భంగం కలగకుండా, కండోమ్ వెండింగ్ మెషీన్లను లేదా ఉచిత కండోమ్‌ల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దీనితో పాటు, సోషల్ మీడియా మరియు సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ల ప్రభావాన్ని తగ్గించడానికి సైబర్ నియంత్రణ అవసరం. ప్రభుత్వం, లైంగికంగా సున్నితమైన కంటెంట్‌ను ప్రోత్సహించే వేదికలపై సురక్షితమైన లైంగిక పద్ధతుల గురించి బాధ్యతాయుత ప్రకటనలను ప్రదర్శించేలా నిబంధనలను రూపొందించాలి. యువత డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రభావితం కాకుండా ఉండేందుకు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో ప్రభావితం చేసే వ్యక్తుల ద్వారా సురక్షితమైన శృంగారం యొక్క ఆవశ్యకతను తెలియజేసే ప్రతి-అవగాహన ప్రచారాలను ప్రభుత్వం ప్రారంభించాలి.

అత్యంత ముఖ్యమైన చర్య సామాజిక వివక్షను నిర్మూలించడం. హెచ్.ఐ.వి. ఉన్న వ్యక్తుల పట్ల సాఫ్ట్‌వేర్ నిపుణులలో ఉన్న వివక్షను పూర్తిగా తొలగించాలి. హెచ్.ఐ.వి. కేవలం ఒక దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితి మాత్రమేనని, అది అంటువ్యాధి కాదని వారికి స్పష్టంగా వివరించాలి. ఈ వివక్షను తొలగించడం వలన, హెచ్.ఐ.వి. సోకిన వారు తమ వ్యాధిని దాచిపెట్టడానికి ప్రయత్నించకుండా, స్వచ్ఛందంగా చికిత్స తీసుకోవడానికి ముందుకు వస్తారు.

# ట్రంప్ ఆగ్రహాన్ని లెక్కచేయని భారత్-రష్యా దోస్తీ



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496.

- పలు ఆకాంక్షల నడుమ ముగిసిన 23వ భారత-రష్యా వార్షిక శిఖర సమావేశం
- చరిత్రాత్మక స్నేహాన్ని మరోసారి రుజువు చేసిన మోడీ - పుతిన్ ల కలయిక
- -రూబుల్ లావాదేవీలు, రష్యన్ బ్యాంకులు భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు
- డీ-డాలరైజేషన్ దిశగా వేగంగా అడుగులు వేస్తున్న ఇరుదేశాలు
- ఇరుదేశాల సన్నిహితత్వం అమెరికాకు కంటగింపుగా మారిన వైనం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ విమానాశ్రయంలోనే ఆయన్ని ఆప్యాయంగా స్వాగతించారు. ఇది యుక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ మొదటి భారత సందర్శన. 23వ భారత-రష్యా వార్షిక శిఖర సమావేశం ఈ సందర్భంగా జరిగింది. ఈ కలయిక రెండు దేశాల మధ్య చరిత్రాత్మక స్నేహాన్ని మరోసారి రుజువు చేసింది. అయితే ఈ సన్నిహితత్వం పశ్చిమ దేశాలకు, ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికాకు గుచ్చుకునే ముళ్లుగా కనపడుతోంది.భారత్-రష్యా సంబంధాలు కుదిరాయి. భారత్ ఇప్పటికీ తన రక్షణ ఆయుధాల్లో 60 శాతానికి పైగా రష్యా నుండే కొంటోంది. %ూ%-400 వ్యవస్థ తర్వాత మరిన్ని ఆధునిక ఆయుధ ఒప్పందాలు ఖరారయ్యాయి. అతి ముఖ్యమైనది ఇంధన రంగం. యుద్ధం తర్వాత భారత్ రష్యా నుండి భారీగా డిస్కౌంట్ కు క్రూడాయిల్ కొనుగోలు చేసింది. 2022లో 10 బిలియన్ డాలర్లున్న వాణిజ్యం 2024-25 నాటికి 68 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రతి బారెల్‌కు సగటున 12 డాలర్ల ఆదా అవుతోంది. పుతిన్ "అడ్డూ అదుపూ లేని సరఫరా" కు హామీ ఇచ్చారు. రెండు దేశాలూ 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. డాలర్‌ను దాటవేసి రూపాయి-రూబుల్ లావాదేవీలు, రష్యన్ బ్యాంకులు భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు. ఇవన్నీ డీ-డాలరైజేషన్ దిశగా వేగంగా వేస్తున్న చిన్న అడుగులు. కానీ ఈ సన్నిహితత్వం అమెరికాకు కంటగింపుగా మారింది. ట్రంప్ రష్యన్ ఆయిల్ కొనుగోళ్లు యుక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక సహాయమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే భారత ఎగుమతులపై 25-50 శాతం టారిఫ్‌ల బెదిరింపు వచ్చింది. రిలయన్స్ వంటి కంపెనీలు కొంతకాలం రష్యన్ క్రూడ్ కొనుగోళ్లు తగ్గించాయి. అమెరికా మీడియాలో "మోదీ డెలికేట్ బ్యాలెన్సింగ్", "రష్యాకు లైఫ్‌లైన్" అంటూ

**పరిణామాలు ఎలా ఉంటాయి?**

భారత్ రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను పూర్తిగా ఆపే అవకాశం లేదు. ఎందుకంటే ఇంధన భద్రత, ధరల స్థిరత్వం కీలకం. అమెరికా నుండి కొంత ఆయిల్ కొంటూ రష్యాతోనూ సంబంధాలు కాపాడుకుంటుంది. రక్షణ ఒప్పందాలు కొనసాగుతాయి. ఎందుకంటే భారత సైన్యానికి రష్యన్ ఆయుధాల స్పేర్ పార్ట్స్, సాంకేతికత అత్యవసరం. అమెరికాతో క్వాడ్, ఐ2యూ2 వంటి వేదికలు ద్వారా సహకారం పెరుగుతూనే ఉంటుంది. చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా-చైనా దోస్తీ భారత్‌కు పూర్తిగా వ్యతిరేకం కాదు. బదులుగా రష్యా ఒక బ్యాలెన్సింగ్ శక్తిగా పనిచేస్తుంది.అంతిమంగా పుతిన్ ఢిల్లీ సందర్శన ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. భారత్ ఎవరి ఒత్తిడికీ లొంగని స్వతంత్ర శక్తిగా ఎదుగుతోంది. ట్రంప్ ఆగ్రహం తాత్కాలికం మాత్రమే. గ్లోబల్ ఆర్డర్ మారుతోంది. బ్రిక్స్, షాంఘై కోఆపరేషన్ వంటి వేదికల్లో భారత్-రష్యా భాగస్వామ్యం మరింత బలపడనుంది. ఈ దోస్తీ భారత్ జాతీయ ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటూనే, ప్రపంచ రాజకీయాల్లో దాని స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తుంది. ట్రంప్ గానీ, యూరప్ గానీ, ఈ కొత్త భారత్‌ను గౌరవించక తప్పదు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి !

భారత త్రిణ పతాకం రెపరెపలాడటానికి మన రక్షణ రంగ త్రివిధ దళాల్లో ఇండియన్ ఆర్మీనికులు(సోల్జర్స్), నావికాదళ నావికులు (సెయిలర్స్), వైమానిక దళ ఏయిర్మెన్ల తాcగాల పునాదులు మరువలేనివి. మన త్రివిధ దళాలకు చెందిన సాయుధ బలగాల అంకితభావం, నిబద్ధత, విధి నిర్వహణ, దేశభక్తి, క్రమశిక్షణ, ప్రాణాలకు తెగించి పోరాడటం, ధైర్య శౌర్య పరాక్రమాలను గుర్తేసుకుంటూ, వారి శ్రేసు, సంక్షేమాలను కోరుకుంటూ, దేశవాcప్తంగా 07 డిసెంబర్ రోజున పౌర సమాజం cసాయుధ దళాల పతాక దినోత్సవాలు (ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే)c నిర్వహించుకుంటూ, అమర వీరుల కుటుంబాలకు సహానుభూతి, సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాల రూపంలో చేయూత అందిస్తూ, అతcంత దేశభక్తితో కారcక్రమాలు నిర్వహించడం 1949 నుంచి కొనసాగుతున్నది.

**సాయుధ దళాల సంక్షేమ నిధిక్సి విర్శాళాల స్సేకరణ:**

దేశం కోసం ప్రయాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల భవిషcత్తుకు, గాయపడిన సైనికుల పునరావాసం, మాజీ సైనికుల సేవలను గుర్తించడం, భర్తలను కోల్పోయిన వీర నారీమణుల సంక్షేమానికి చెందే విధంగా స్థానిక సైనిక బోర్డుల నేబఅవటఅవసత్వంలో స్టులు, పతాకాలను పంచుతూ, సంక్షేమ నిధులను సేకరించడం ఆనవాయితీగా మారింది. దేశవాcప్తంగా విస్తరించిన కేంద్ర ప్రభుత్వ సైనిక బోర్డులు, 32 రాష్ట్ర సైనిక బోర్డులు, 392 జిల్లైనిక బోర్డుల సహకారంతో పతాక దినోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. దేశ భద్రతే ఊపిరిగా, దేశ సమగ్రతను కాపాడటానికి ప్రాణాలకు తెగించి పోరాడటం, దేశ సరిహద్దు కంచెలుగా అనుక్షణం విధులను నిబద్ధతతో నిర్వహించడం లాంటి సద్గుణ తాcగమయ జీవితాలు మనందరికీ నిత్య ప్రేరణలు అవుతున్నాయి. సాయుధ పతాక దినోత్సవ వేడుకల్లో ఎరుపు(ఆర్మీ), ముదురు నీలం(నావీ), ఆకాశ నీలం(ఏయిర్ఫోర్స్) రంగులతో కూడిన జెండాలు, కార్లకు స్టిక్కర్లు, బాcడ్జీలు, సాధారణ స్టిక్కర్లు లాంటివి పంచుతూ, నేటి యువతీయువకులు సాయుధ బలగాల సంక్షేమ నిధికి విరాళాలు సేకరిస్తుంటారు.

పతాక దినోత్సవ వేదికగా ఆర్మీ, నావీ, ఏయిర్ఫోర్స్ విభాగాల సైనిక సిబ్బంది సేవలను కొనియాడుతూ, మనసు నిండా కతజ్ఞతలను తెలియజేస్తూ, వారి తాcగమయ జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ, భరత మాత సేవలో పునీతులం అవుదాం. వీర సైనికుల సాహసాలు, పోరాట పటిమ, శత్రువుల గుండెల్ని చీల్చగల తెగువ కొనియాడదగినవని గుర్తేసుకుందాం. మన సాయుధ దళాల సంక్షేమ నిధికి ఉదారంగా వికాసాలు అందజేస్తూ, అమరవీరుల కుటుంబ సభcలను కలిసి మన సంఘీభావాన్నెలియజేద్దాం, త్రివిధ దళాల అమూల్య సేవలను కొనియాడుదాం.

కెప్టెన్ర్డా బుర్ర మధుసూదన్ర్రెడ్డి
- 9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఘనంగా 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' వేడుక



'క్లెయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం తమ లక్ష్యమని పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బ్‌వీర్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆరోగ్య బీమా రెన్యువల్ రేటు 80 శాతానికి పైగా ఉందన్నారు. 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' నాలుగో ఎడిషన్ హైదరాబాద్ లోని ఒక హోటల్‌లో పాలసీబజార్ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాలసీబజార్ కస్టమర్లు, నాన్-కస్టమర్లు ఇద్దరూ నిలిచిపోయిన క్లెయిమ్‌లను పాలసీ బజార్ సహాయంతో మంజూరు చేయించుకున్న వారు అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. పాలసీబజార్ 'సూపర్ హీరోలు' గా తమ అనుభవాలను పంచుకుంటూ ఆ సంస్థ ప్రతినిధుల నిబద్ధత, పట్టుదల వల్ల సాధ్యమయ్యాయని తెలిపారు. వీరందరినీ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఈఓ సర్బ్‌వీర్ సింగ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఆరోగ్య బీమా జాతీయ సగటుతో పోల్చితే 2.3 శాతం అధికమన్నారు. హైదరాబాద్ లో 71 శాతం పాలసీదారులు ఐదు లక్షల కంటే ఎక్కువ ఇన్సూరెన్స్‌ను తీసుకుంటున్నారని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న 55 శాతంతో పోలిస్తే అధికమన్నారు. వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బును ప్రీమియంగా చెల్లిస్తారన్నారు, అవసరానికి అందుతాయని ఆశిస్తున్న క్రమంలో సాంకేతిక సమస్యల్లో చిక్కి అవి నిలిచి పోతున్నాయన్నారు.

## శీతాకాల ఆరోగ్య అవసరాల చిరు ఎంపికలు




బెంగళూరులో శీతాకాలం ప్రారంభంతోనే కుటుంబ సభ్యులు, శిశువులు, వృద్ధులు, పెంపుడు జంతువులు ఆరోగ్యం, సౌకర్యం ఉండేందుకు అవసరమైన సంరక్షణపై దృష్టి పెరుగుతోంది. ఈ సందర్భంలో అమెజాన్ యొక్క వివిధ ఎసెన్షియల్స్ ద్వారా ఆరోగ్య సంరక్షణ, గౌర్మెట్ ఆహారాలు, శిశు సంరక్షణ, పెంపుడు జంతువుల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. రోగనిరోధక శక్తిని పెంపొందించే ఆయుర్వేద పదార్థాలు, పిల్లల కోసం పోషక గమ్మీలు, శక్తిని అందించే గింజల మిశ్రమాలు, శ్వాసకోశానికి ఉపశమనం ఇవ్వడానికి ఆయుర్వేద నాసికా తైలాలు వంటి రోజువారీ ఆరోగ్య ఎంపికలు ఈ కాలంలో శరీరాన్ని బలపరుస్తాయి. శీతాకాల ఆహార అవసరాల కోసం గ్రీన్ టీలు, మ్యాంగ పొడి, గింజల న్యూట్రిషన్ వంటి పదార్థాలు ఇంటి వాతావరణాన్ని మరింత సానుకూలంగా మార్చుతాయి. శిశువుల కోసం సహజ లోషన్లు, నాజూకు చర్మానికి అనువైన నూనెలు, ఆధునిక హ్యాండ్స్-ఫ్రీ పాల పంపులు తల్లిదండ్రులకు సులువైన సంరక్షణను కల్పిస్తాయి. పెంపుడు జంతువుల కోసం వెచ్చని జాకెట్లు, రివర్సిబుల్ కోట్లు, మృదువైన పెట్ టెంట్లు వంటి ఉత్పత్తులు వాటిని చల్లని గాలిలో కూడా సురక్షితంగా ఉంచుతాయి. ఈ మొత్తం శీతాకాల సీజన్‌ను మరింత సౌకర్యవంతంగా, ఆరోగ్యవంతంగా మార్చేందుకు అమెజాన్ వేగవంతమైన డెలివరీ, ప్రత్యేక తగ్గింపులతో ఒకే చోట సులభ పరిష్కారాలను అందిస్తోంది.

## అమృత పిహెచ్‌డీ ప్రవేశాల చివరి తేదీ సమీపం



అమృత విశ్వ విద్యాపీఠం డిసెంబర్ 2025 ప్రవేశాల కోసం పిహెచ్‌డీ రెండో దశ దరఖాస్తులను డిసెంబర్ 15న ముగించనుంది. మూడు సంవత్సరాల పాటు నెలకు రూపాయలు ముప్పై వేల నుండి నలభై వేల వరకు ఫెలోషిప్‌లు, పరిశోధన ప్రచురణలు మరియు సదస్సుల ప్రయాణానికి ఆర్థిక సహాయం, బోధన రాయితీలు, ప్రయోగశాలలు మరియు పరిశోధన వనరుల వినియోగం వంటి సౌకర్యాలు అందించబడుతున్నాయి. ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, కంప్యూటింగ్, భౌతిక శాస్త్రాలు, జీవ శాస్త్రాలు, వైద్య శాస్త్రాలు, సామాజిక%-%వ్యవసాయశాస్త్రాలు, మానవికలు, వాణిజ్యం, వ్యవసాయ శాస్త్రాలు, నిర్వాహ శాస్త్రం మరియు నిర్వాహణ వంటి విభాగాలలో పిహెచ్‌డీ ప్రోగ్రాంలు తొమ్మిది ప్రాంగణాల్లో అందుబాటులో ఉన్నాయి. పోస్టు గ్రాడ్యుయేషన్‌లో కనీసం అర్హత శాతం అవసరం కాగా, నెట్/గేట్/సిఎస్ఐఆర్ అర్హత కలవారికి నేరుగా ఇంటర్వ్యూ అవకాశం, ఇతరులకు పరీక్ష తరువాత ఇంటర్వ్యూ విధానం అమలులో ఉంటుంది.

## వర్చువల్ ఆస్తుల అవగాహనకు కొయిన్‌స్విచ్ కీలక గ్రంథం విడుదల




భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న వర్చువల్ డిజిటల్ ఆస్తుల వినియోగం నేపథ్యంలో పోలీసు వ్యవస్థ, సైబర్ నేర విభాగాలు, విధాన నిర్ణేతలకు మార్గదర్శకత్వం కల్పించేందుకు కొయిన్‌స్విచ్ విడుదల చేసిన సమగ్ర హ్యాండ్‌బుక్ దేశంలో ఈ రంగానికి మొదటి పూర్తి గ్రంథంగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ ఆస్తులతో సంబంధిత క్లిష్ట కేసులను సులభంగా అర్థం చేసుకుని విచారణ చేయడానికి అవసరమైన సూత్రాలు, పరిశీలన విధానాలు, ప్రాయోగిక సూచనలు, ఉదాహరణ అధ్యయనాలు ఇందులో సమగ్రంగా పొందుపరచబడ్డాయి. ఈ గ్రంథాన్ని ముఖ్య పోలీసు స్టేషన్లు, సైబర్ భద్రతా విభాగాలకు పంపిణీ చేసి రంగంలో పనిచేసే అధికారులకు నేరుగా ఉపయోగపడేలా సమాచారాన్ని అందిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం వరుసగా మూడు సంవత్సరాలుగా డిజిటల్ ఆస్తుల వినియోగంలో అగ్రస్థానంలో నిలుస్తుండగా, వినియోగదారుల రక్షణ, పారదర్శక వ్యవస్థ నిర్మాణం వల్ల సేవాదారుల బాధ్యత పెరుగుతున్నదని కొయిన్‌స్విచ్ ప్రతినిధులు పేర్కొన్నారు. క్రిప్టో రంగంలో సంక్లిష్టత పెరుగుతున్న నేపథ్యంలో లోకోపయోగకరమైన అవసరమైన జ్ఞానం, పద్ధతులు, ఉత్తమ ఆచరణలను అందించడమే ఈ పుస్తక ఉద్దేశం. ఇప్పటికే సంస్థ దేశవ్యాప్తంగా బ్లాక్‌చెయిన్ అన్వేషణ, క్రిప్టో మోసాల నివారణకై ముప్పైకు పైగా శిక్షణ శిబిరాలు నిర్వహించి, సమతుల్య నియంత్రణ విధానాల రూపకల్పనకు సలహా భాగస్వామ్యాలను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలను విస్తరించి నిరంతర జ్ఞాన వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుని కొయిన్‌స్విచ్ ముందుకు సాగుతోంది.

## గ్లోబల్ ప్రతిభ తగ్గుదలలో భారత ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తోంది

BOSTON CONSULTING GROUP

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు, జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, కఠిన వలస విధానాల ప్రభావంతో అత్యున్నత నైపుణ్యాలున్న వృత్తినిపుణుల అంతర్జాతీయ వలసాకర్షణ ఎనిమిది పాయింట్ ఐదు శాతం తగ్గి రెండువందల ఇరవై వేల మంది తక్కువగా దేశాలు మారుతున్న నేపథ్యంలో, బీసీజీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ ప్రతిభా ప్రవాహం మందగిస్తున్నప్పటికీ భారతదేశం మాత్రం అన్ని విభాగాల్లో ఎదుగుతూ ప్రపంచ ప్రతిభా పటంలో తన స్థానాన్ని బలపరుస్తోంది. కెనడా, యుకె, యూరప్ దేశాలు వలస నియంత్రణలు, ఉద్యోగ అవకాశాల తగ్గుదలతో వెనుకబడుతున్న వేళ భారతదేశం కృత్రిమ మేధస్సు, విజ్ఞాన-సాంకేతిక, సమగ్ర ప్రతిభ తదితర రంగాలలో స్థిరంగా పైస్థానాలకు చేరుకుని ప్రపంచ టాప్ పది దేశాలలో నిలుస్తూ ఒక శక్తివంతమైన ప్రతిభా కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. భారతదేశంలో ఉన్న విస్తృతమైన విద్యావంతుల జనాభా, ప్రముఖ విశ్వవిద్యాలయాల బలమైన స్థానం ఇందుకు తోడ్పడగా, కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచస్థాయి ప్రతిభను అత్యధికంగా అందిస్తున్న పది విశ్వవిద్యాలయాలలో ఏడు భారతదేశంలో ఉండటం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా అత్యధిక ఏఐ ప్రతిభను అందించే ముఖ్యకారణాలు. అమెరికా తన ఆకర్షణను పెంచుకుని సాంకేతిక, విజ్ఞాన ప్రతిభలో వాటాను పెంచుకోగా, యుఏఈలో లక్ష డెబ్బై ఎనిమిది వేలకుపైగా అత్యున్నత నైపుణ్యాలున్న నిపుణులు చేరడం ద్వారా అది కొత్త ప్రతిభాకేంద్రంగా ఎదుగుతోంది.

## ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్ ఆఫర్లతో ఈవీ కొనుగోలుదారులకు అవకాశాలు



భారతదేశం వ్యాప్తంగా ఈవీ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారుల కోసం ఏథర్ ఎనర్జీ ప్రకటించిన ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్ కార్యక్రమం మూడవ ఎడిషన్ ఆకర్షణీయమైన నగదు తగ్గింపులు, సౌకర్యవంతమైన ఈఎంఐ ప్రయోజనాలు, పొడిగించిన బ్యాటరీ వారంటీ వంటి ప్రత్యేక ఆఫర్లతో ముందుకు వచ్చింది. సంవత్సరం చివరలో విలువ తగ్గిపోతుందనే కారణంతో కొనుగోలు నిర్ణయాన్ని వాయిదా వేసే వినియోగదారుల ఆందోళనను తగ్గించేందుకు హార్డ్‌వేర్-సాఫ్ట్‌వేర్‌లలో వెనుకకు సరిపడే విధంగా అనుకూలత కల్పించి దీర్ఘకాలిక ప్రయోజనం అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. దక్షిణ భారత నగరాలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో వినియోగదారులు ఇరవై వేల రూపాయల వరకు లాభాలు పొందే వీలు ఉంది, అందులో పది వేల రూపాయల వరకు క్రెడిట్ కార్డ్ ఈఎంఐలపై తక్షణ తగ్గింపు, ఐదు వేల రూపాయల విలువైన ఎనిమిదేళ్ల బ్యాటరీ వారంటీ ఉచితంగా పొందే అవకాశం, అదనంగా ఐదు వేల రూపాయల నగదు తగ్గింపు లభ్యం. పలు ప్రముఖ బ్యాంకుల కార్డుదారులకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉండగా, ఎయిట్70 పేరుతో ఎనిమిదేళ్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని కేవలం ఒక రూపాయికి అందించడం కొత్త కొనుగోలుదారులకు మరింత ప్రయోజనకరంగా మారింది. సంస్థ ప్రస్తుత ఉత్పత్తుల్లో పనితీరు కోసం రూపొందించిన నాలుగు వందల యాభై శ్రేణి మోడళ్లైన నాలుగు వందల యాభై ఎక్స్, నాలుగు వందల యాభై ఎస్, నాలుగు వందల యాభై ఏపెక్స్ ఉన్నాయి, ఇవి వేరియంట్‌ను బట్టి ఒక వంద అరవై ఒక కిలోమీటర్ల వరకు శ్రేణి అందిస్తాయి మరియు బహుళ విధానాల ట్రాక్షన్ నియంత్రణ, మేజిక్ట్విస్ట్, అనుసంధానిత నావిగేషన్, సందేశాలు, కాల్-సంగీత నియంత్రణ వంటి ఆధునిక సౌకర్యాలతో వస్తాయి. కుటుంబ వినియోగానికి అనువైన రిజ్టా రెండు నమూనాల్లో అందుబాటులో ఉండి ఒక వంద యాభై తొమ్మిది కిలోమీటర్ల వరకు శ్రేణి, పెద్ద సీటు, విస్తారమైన నిల్వ సామర్థ్యం, సౌకర్యవంతమైన అడుగుబడి స్థలం, స్కిడ్ నియంత్రణ, పతనం భద్రత, అత్యవసర నిలిపే సంకేతం, దొంగతనం-టో హెచ్చరికల వంటి రక్షణ లక్షణాలతో విశేష ఆదరణ పొందుతోంది. రిజ్టా జెడ్ కోసం టచ్‌స్క్రీన్ సదుపాయాన్ని ప్రకటించడం ద్వారా సంస్థ వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరిచింది. ఈ విధంగా ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఈవీ వినియోగదారులకు మరింత విలువ, సౌకర్యం, భద్రతను అందిస్తూ పచ్చ రవాణా వైపు ముందడుగు వేయడానికి అవకాశం కల్పిస్తోంది.

## ఎంఎస్ఎంఇ డిజిటల్ శక్తివర్ధనకు మెటా-ప్రభుత్వం సంయుక్త ఏఐ చాట్‌బాట్ ప్రారంభం



భారతదేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలను డిజిటల్‌గా శక్తివంతం చేయడానికి మెటా, కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వశాఖ, ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ కలిసి ప్రకటించిన ఏఐ ఆధారిత చాట్‌బాట్ ఉపక్రమం డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుసంధానంగా దేశవ్యాప్తంగా వ్యాపారోన్ముఖతను కొత్త స్థాయికి తీసుకెళ్లనుంది. మెటా రూపొందించిన లామా నమూనా ఆధారంగా వాట్సాప్‌లో అందుబాటులోకి రానున్న ఈ చాట్‌బాట్ అనేక భారతీయ భాషల్లో, వాక్కు-పాఠ్య పరస్పర చర్యలతో పనిచేసి ప్రభుత్వ పథకాలు, అనుగుణత, రుణ సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ ఆన్‌బోర్డింగ్ వంటి అంశాలపై వ్యాపారులకు తక్షణ, వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. వాట్సాప్ మద్దతుతో ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ చేపట్టిన దేశవ్యాప్త 'డిజిశాస్త్ర' కార్యక్రమం ఒక సంవత్సరాన్ని పూర్తి చేసుకునే సందర్భంలో ప్రకటించిన ఈ భాగస్వామ్యం ఇప్పటికే నాలుగు లక్షలకు పైగా వ్యాపారులను డిజిటల్ సాధనాలతో పరిచయం చేసి వారి కార్యకలాపాలను ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా మంత్రిత్వశాఖ ప్రతినిధులు దేశంలోని ఏడు కోట్లకు పైగా వ్యాపారాల్ని గ్లోబల్ పోటీకి సిద్ధం చేయడంలో డిజిటల్ ఎంఎస్ఎంఇ, టీమ్ వంటి పథకాల ప్రాముఖ్యతను రేఖాంకితం చేయగా, డిజిటల్ వసౌలిక వసతుల విస్తరణ, కొత్త తరగతి జీఎస్‌టీ, ఏఐ ఆధారిత సేవలు, వాయిస్ ఇంటర్‌ఫేస్‌ల అభివృద్ధి ద్వారా భవిష్యత్తు వ్యాపార వాతావరణాన్ని మరింత సులభతరం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వాట్సాప్ ప్రతినిధులు సముచిత డిజిటల్ సాధనాలు ఉన్న చిన్న వ్యాపారాలు దేశ డిజిటల్ ఆర్థికవ్యవస్థకు ప్రధాన శక్తిగా మారగలవని పేర్కొనగా, ఇండియా ఎస్ఎంఇ ఫోరమ్ ఈ చాట్‌బాట్ వల్ల అనుగుణత సులభతరం కావడం, రుణాల ప్రాప్తి పెరగడం, మార్కెట్ అవకాశాలు విస్తరించడం వంటి ప్రయోజనాలు చిన్న వ్యాపారాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపింది. ఈ భాగస్వామ్యం భారత డిజిటల్ వ్యాపార వృద్ధిని వేగవంతం చేసే కీలక అడుగుగా నిలుస్తోంది.

## బంగారం, వెండి ధరలలో పెద్ద సర్దుబాటు..! నేటి రేట్లు తెలుసా?



బంగారు ప్రియులకు శుభవార్త.. నేటి బంగారం ధరల్లో నిన్నటి రోజు పెరుగుదల తర్వాత మళ్లీ కొద్దిగా తగ్గింది. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,690గా ఉండగా, శనివారం అదే రూ.1,30,150కి కిందకు వెళ్లింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు శుక్రవారం రూ.1,19,800గా ఉండగా, నేడు రూ.1,19,300 వద్ద ఉంది. అంటే 10 గ్రాముల బంగారం ధరలో సుమారుగా రూ.540 తగ్గుదల చోటు చేసుకుంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,150గా, 22 క్యారెట్ల ధర రూ.1,19,300గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్లు రూ.1,30,300, 22 క్యారెట్లు రూ.1,19,450 వద్ద లావాదేవీలు జరగుతున్నాయి.

సిల్వర్ ధరలలో కూడా వినలేని రకం తగ్గుదల నేడు చోటు చేసుకుంది. శుక్రవారం కేజీ వెండి ధర రూ.1,96,000గా ఉండగా, శనివారం రూ.1,95,900కి పడిపోయింది. అయితే ముంబై, కలకత్తా, ఢిల్లీలో వెండి ధరలలో తేడా కనిపిస్తుందిబీ కొన్ని మార్కెట్లలో ఒక్కరోజే కేజీపై రూ.3,000 పెరుగుదల చోటుచేసుకుంది. ఇలాంటి క్షణిక మార్పులతో బంగారు, వెండి మార్కెట్ ప్రభావితమవుతోంది, ఇలాంటి సమయంలో పెట్టుబడిదారులు, కొనుగోలు చేసేవారు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి.

నేటి బంగారు ధరల తగ్గుదలకి గ్లోబల్ మార్కెట్ల ప్రభావం ముఖ్య కారణంగా కనిపిస్తోంది. అంతర్జాతీయంగా డాలర్ కరెన్సీ విలువ పెరగడం, జియోపాలిటికల్ ఉత్కంఠలు మరియు వృద్ధి హ్రాసం వంటి కారణాలతో బంగారం ధరలు స్థిరపడటానికి కష్టపడుతున్నాయి. ఎండింగ్, పరిశ్రమలలో డిమాండ్ తగ్గడం కూడా నేటి సర్దుబాటుకు తోడ్పడింది. సాధారణంగా పండగల ముందు బంగారం ధరలు ఎల్లప్పుడూ పెరుగుతాయి, కానీ ప్రస్తుతం మార్కెట్‌లో కొంత స్థిరత్వం ఏర్పడటం గమనార్హం.

సిల్వర్ మార్కెట్‌లో వివిధ నగరాల్లో విభిన్న ధరలు, పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు మరియు సవాళ్లను సమకూరుస్తున్నాయి. కొన్ని నగరాల్లో కేవలం ఒక్కరోజే 3,000 రూపాయల పెరుగుదల, డిమాండ్-సరఫరా అసమతుల్యాన్ని సూచిస్తుంది. దీన్ని పరిశీలిస్తూ పెట్టుబడిదారులు ధోరణులను కచ్చితంగా విశ్లేషించి సరైన సమయానికి కొనుగోలు లేదా అమ్మకం నిర్ణయాలు తీసుకోవాలి.

భవిష్యత్‌లో బంగారం, వెండి ధరలపై ప్రభుత్వ విధానాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ఫ్యాక్టరింగ్ వృద్ధి, మరియు ఎక్స్పోర్ట్/ఇంపోర్ట్ చట్టాల ప్రభావం ఉంటాయి. పెట్టుబడిదారులు, గోల్డ్ మరియు సిల్వర్ మార్కెట్‌లో లావాదేవీలు చేసేటప్పుడు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. దీని ద్వారా వారు అసాధారణ లాభాలు పొందగలరు మరియు పెట్టుబడులను రక్షించగలరు.

# జియో భారీ ఐపీఓకి డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్ సిద్ధం




ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ఐపీఓ కోసం పెద్ద దశలో ముందుకెళ్తున్నారు. భారత్‌లోనే అత్యంత పెద్ద 170 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఆఫరింగ్ కోసం డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌పై పని ప్రారంభించబడింది. జియో దేశంలోనే అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌గా 500 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. కంపెనీ లిస్టింగ్ 2026 లో జరగవచ్చని అంబానీ ఇటీవల ప్రకటించారు. ఈ ఐపీఓ భారతదేశంలోనే అత్యంత భారీగా ఉండే అవకాశముంది.

రిలయన్స్ కంపెనీ డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను త్వరగా స్టాక్ రెగ్యులేటర్ వద్ద దాఖలు చేయడానికి ప్రయత్నిస్తోంది. బ్యాంకులుతో అనధికారిక చర్చలు ఇప్పటికే జరుపుతూ ఉంది. కొత్త నియమాల ప్రకారం, ఐపీఓలను సమీక్షించడానికి, మార్కెట్‌లో పెట్టుబడిదారులకు సరైన సమాచారం అందించడానికి సెబీ కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, కంపెనీ తన పబ్లిక్ ఆఫరింగ్ కోసం అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నది.

మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఇటీవల కొన్ని కీలక మార్పులు చేసింది. రూ.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీలకు కనీస డైల్యూషన్‌ను 2.5% వరకు తగ్గించడం ఈ మార్పులో భాగంగా ఉంది. దీని వల్ల పెట్టుబడిదారులు ఐపీఓలో ఎక్కువ వాటాలను పొందగలిగే అవకాశముంది. అయితే, ఈ మార్పు ఇంకా పూర్తిగా అమలులోకి రాలేదు, తద్వారా కంపెనీ కోసం తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలి.

జియో ఐపీఓ విజయవంతం అయితే, భారతీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త రికార్డులు ఏర్పడే అవకాశం ఉంది. ఇది దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులపై గొప్ప ప్రభావం చూపుతుంది. కంపెనీ దీన్ని తమ వృద్ధి వ్యూహంలో కీలక భాగంగా తీసుకోవాలని భావిస్తోంది. సబ్‌స్క్రైబర్ బేస్ మరియు మార్కెట్ ఆకర్షణతో, జియో ఈ ఐపీఓ ద్వారా భారీ నిధులను సమీకరించి, తక్కువ ధోరణిలో పెట్టుబడిదారులకు విశేష లాభాలను అందించగలదు.

# ఆర్బీఐ 25 బేసిస్ తగ్గింపు, రూపాయి పతనం




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశీయ ఆర్థిక పరిస్థితులను బట్టి వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు చేసింది. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.25 శాతానికి చేరింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకారం, అమెరికా ఫెడ్ నిర్ణయాలు భారత్‌పై ప్రభావం లేకుండా ఉండటానికి, రూపాయి పతనం నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్షలో దేశ జీడీపీ వృద్ధి రేటును 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచారు.

రూపాయి విలువ డాలర్‌తో పోల్చితే 90 రూపాయిలకు చేరడం, భారతదేశం-యూఎస్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి నెలకొన్నందున ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. స్టాక్ మార్కెట్లు ఈ నిర్ణయానికి మిశ్రమ స్పందన చూపుతున్నాయి. ఉదయం నిఫ్టీ 26,007 వద్ద, సెన్సెక్స్ 85,219 వద్ద ఫ్లాట్‌గా ట్రేడవుతోంది. దేశీయ మార్కెట్‌లో ఈ చర్యతో స్థిరీకరణకు దోహదపడే అవకాశం ఉంది.

వడ్డీ రేటు తగ్గింపుతో బ్యాంకులు ఆర్బీఐ నుంచి తక్కువ వ్యాజానికి నిధులు పొందగలుగుతాయి. దీని ప్రభావంతో హోం రుణాలు, కార్ల రుణాలు, వ్యక్తిగత రుణాలు, విద్యా రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈఎంఐలు తగ్గడం ద్వారా వినియోగదారులు కొత్త వస్తువులు, ఇళ్లు, వాహనాలను కొనుగోలు చేయడానికి ముందుకు రావచ్చు. ఇది దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించే అవకాశం కలిగిస్తుంది.

ఈ ఏడాది ఇప్పటికే ఆర్బీఐ మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించింది. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు, జూన్‌లో 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఇప్పటి వరకు తక్కువ వడ్డీతో వృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తోంది. అయితే, బ్యాంకులు డిపాజిట్లపై వడ్డీ రేట్లను వెంటనే తగ్గించకపోవడం వినియోగదారులకు కొంత అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ఫిక్స్డ్ డిపాజిట్లు, సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ ఆదాయం తక్కువ అవ్వే అవకాశం ఉంది.

## అల్ట్రావయొలెట్ అభివృద్ధికి భారీ పెట్టుబడులతో వేగవంతమైన విస్తరణ



అల్ట్రావయొలెట్ తన కొనసాగుతున్న సిరీస్ ఇ పెట్టుబడి దశలో భాగంగా జోహో మరియు లింగొట్టో నుండి భారీగా నిధులు పొందడంతో సంస్థ దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎఫ్77 మరియు ఎక్స్-47 మోడళ్ల తయారీ-విస్తరణను మరింత వేగవంతం చేయనుంది. జోహో సంస్థ తరఫున శ్రీధర్ వెంపు, మణి వేంబు, కుమార్ వేంబు నేతృత్వంలో వచ్చిన పెట్టుబడి, అలాగే యూరప్‌లో ప్రముఖ పెట్టుబడి సంస్థలలో ఒకటైన లింగొట్టో భాగస్వామ్యం సంస్థపై ఉన్న నమ్మకం, అభివృద్ధి దిశలో కొనసాగుతున్న పురోగతికి సంకేతంగా నిలిచాయి. ఇటీవల ప్రారంభించిన ఎక్స్-47 ఎలక్ట్రిక్ క్రాస్‌ఓవర్ మోటార్‌సైకిల్ దేశవ్యాప్తంగా విశేష డిమాండ్ సాధించగా, అల్ట్రావయొలెట్ కేవలం పన్నెండు నెలల్లోనే దేశంలోని ముప్పై నగరాలకు విస్తరించి, ఇరువేల ఇరవై ఆరు మధ్య నాటికి వంద నగరాలకు చేరాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎఫ్77 మోడల్‌లను యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రవేశపెట్టడం ద్వారా సంస్థ యూరప్‌లో పన్నెండు దేశాలలో తన ఉనికిని స్థాపించింది. సంస్థ సహ వ్యవస్థాపకులు నారాయణ సుబ్రహ్మణ్యం, నిరాజ్ రాజ్మోహన్ వ్యాఖ్యల ప్రకారం ఈ పెట్టుబడి తదుపరి తరగతి బ్యాటరీ సాంకేతికత అభివృద్ధి, అధిక పనితీరు సామర్థ్యాల పెంపు, రాబోయే షాక్‌వేవ్, టెస్సరాక్ట్ వేదికల కోసం ఉత్పాదకత విస్తరణను వేగవంతం చేయనుంది. విమాన సాంకేతికత స్ఫూర్తితో 2016లో ప్రారంభమైన అల్ట్రావయొలెట్‌కు లింగొట్టో, టిడికే వెంచర్స్, క్వాల్కమ్ వెంచర్స్, జోహో, టీవీఎస్ మోటార్స్, స్పెషాలే ఇన్వెస్ట్ వంటి అంతర్జాతీయ మద్దతుదారులు ఉండడం సంస్థ భవిష్యత్తు ప్రగతిని మరింత బలోపేతం చేస్తోంది.

## ధైర్యవంతమైన కొత్త యెల్లో డిజైనర్ విస్కీ ఆవిష్కరణ




ముంబైలో ఆవిష్కరించిన ఏబీడీ మాస్ట్రో సంస్థ యొక్క యెల్లో డిజైనర్ విస్కీ స్కాచ్ మాల్ట్‌లు మరియు భారతీయ మాల్ట్‌ల సమ్మేళనంతో రూపొందిన ప్రత్యేక మిశ్రమంగా ఆధునిక భారత యువత అభిరుచిని ప్రతిబింబిస్తుంది. రంగులహారితమైన రూపకల్పన, సొగసైన బాటిల్ ఆకృతి, ప్రత్యేకమైన 'విండో' ప్యాకేజింగ్‌తో ఈ విస్కీ అందరి దృష్టిని ఆకర్షించగా, స్పేసైడ్-హైలాండ్ స్కాచ్‌లలోని వెనీలా, కేరమెల్, ఓక్ సువాసనలు మరియు భారతీయ మాల్ట్‌ల మాధుర్యంతో ఘనమైన, నిలకడైన ముగింపు అందిస్తుంది. నూతన తరంలోని స్వీయవ్యక్తీకరణకు ప్రాధాన్యమిచ్చే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని రూపుదిద్దుకున్న ఈ బ్రాండ్ భారత విలాసవంతమైన మద్యం విభాగంలో పుంజుకుంటున్న వృద్ధికి సంకేతం. మహారాష్ట్రలో మొదటిగా యెల్లో డిజైనర్ విస్కీ పరిచయమవగా, త్వరలో గోవా, పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా అందుబాటులోకి రానుంది.

## బయోకాన్ డెనోసుమాబ్ జీవసామ్య ఔషధాలు ప్రపంచ మార్కెట్ ప్రవేశం

Biocon Biologics

బయోకాన్ బయోలాజిక్స్ యూరప్‌తో పాటు ప్రపంచంలోని అనేక దేశాల్లో తన డెనోసుమాబ్ జీవసామ్య ఔషధాలు వెవ్జువో, ఎవ్‌ఫ్రాక్సీలను విక్రయించేందుకు మార్గం సుగమం అయ్యేలా అమ్‌జెన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడంతో చికిత్స అందుబాటు విస్తరణకు కీలక దశ చేరుకుంది. యూరప్‌లో డిసెంబరు రెండవ తేదీ నుంచి ఈ ఔషధాల వాణిజ్యీకరణకు అనుమతి లభించగా, ఇది అక్టోబర్‌లో అమెరికాలో సాధించిన సెటిల్‌మెంట్‌ను అనుసరించి గ్లోబల్ పరిధిని మరింత విస్తరించింది. యూరోపియన్ కమిషన్ ఇప్పటికే రెండు ఉత్పత్తులకు 2025 జూలైలో అనుమతి ఇచ్చింది. ఎముక క్షీణతలో కీలక పాత్ర పోషించే ఆర్ఏఎన్‌కేఎల్ ప్రోటీన్‌ను నిరోధించే డెనోసుమాబ్ ఆధారిత ఈ జీవసామ్యాలు ఎముక బలహీనత, విరుగుడు ప్రమాదం, అధునాతన దశ క్యాన్సర్‌లో ఎముకలకు సంబంధించిన సమస్యలు, హార్మోన్ చికిత్సల వల్ల కలిగే ఎముక నష్టం, దీర్ఘకాలిక గ్లూకోకోర్టికాయిడ్ వినియోగం కారణంగా వచ్చే ఎముక నష్టం వంటి అనేక పరిస్థితుల్లో వినియోగానికి అనుమతించబడ్డాయి. యూరప్‌లో యాభై ఏళ్లు దాటిన ముప్పై రెండు మిలియన్ల మందికి పైగా ఎముకల బలహీనత ఉన్నట్టు అంచనా, అలాగే కొత్త క్యాన్సర్ కేసులు సంవత్సరానికీ పెరుగుతున్న నేపథ్యంలో ఈ జీవసామ్యాలు అందుబాటు ధరల్లో చికిత్స ప్రాప్తిని విస్తరించనున్నాయి. యాభై ఏళ్లు పైబడిన పురుషుల్లో ఐదుగురిలో ఒకరికి విరుగుడు ప్రమాదం ఉంటుందన్న నేపథ్యం, అరుదైన కానీ దూకుడు గల జెయింట్ సెల్ ట్యూమర్‌ల నియంత్రణలో ఉపయోగం వంటి అంశాలు ఈ ఉత్పత్తుల ప్రాముఖ్యతను మరింత పెంచుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చవకగా, నాణ్యంగా జీవసామ్య చికిత్సలను అందించాలనే లక్ష్యంతో బయోకాన్ బయోలాజిక్స్ చేపట్టిన ఈ ముందడుగు ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలకు ఉపశమనాన్ని అందించనుంది.

## ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ జీవిత బీమా అత్యున్నత క్లెయిమ్ రేటు

ICICI PRUDENTIAL LIFE INSURANCE

ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ జీవిత బీమా హెచ్ 1-ఎఫ్వై2026లో దేశంలో టాప్ జీవిత బీమా కంపెనీలలో అత్యధికంగా 99.33% క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేటు సాధించింది. సాధారణంగా పరిశీలన అవసరమిల్లా క్లెయిమ్స్ కోసం సగటు సెటిల్‌మెంట్ సమయం కేవలం 1.1 రోజులే ఉంది. ఈ వ్యవధిలో మొత్తం మృతుల క్లెయిమ్ విలువ రూ. 893.38 కోట్లుగా నమోదయింది. కంపెనీ "క్లెయిమ్ ఫర్ ష్యూర్" కార్యక్రమం ద్వారా అన్ని పత్రాలు సమర్పించిన వెంటనే ఒక రోజులో కేవలం అర్హత ఉన్న క్లెయిమ్స్‌ను సెటిల్ చేయడం సాధ్యమవుతోంది, హెచ్ 1-ఎఫ్వై2026లో ఈ విధంగా రూ. 157.25 కోట్ల క్లెయిమ్స్ సెటిల్ అయ్యాయి. ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ కస్టమర్-ఫస్ట్ విధానం, డిజిటలైజేషన్‌పై దృష్టి ద్వారా సులభమైన మొబైల్ యాప్, వాట్సప్, చాట్‌బాట్, వెబ్‌సైట్ వేదికల ద్వారా క్లెయిమ్‌లను త్వరితంగా నమోదు చేసి ట్రాక్ చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది. గత త్రైమాసికంలో క్యూ1 2026లో కూడా కంపెనీ 99.60% క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేటుతో పరిశ్రమలో ముందున్నది.

## గ్రాన్యుల్స్ యూఎస్ ప్యాకేజింగ్ ఫ్యాక్టరీ ఎఫ్డిఎ పరిశీలన విజయము

GRANULES

హైదరాబాద్: గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ తమ యూఎస్ స్టెప్-డౌన్ సబ్‌సిడరీ, గ్రాన్యుల్స్ కన్స్యూమర్ హెల్త్, ఎల్ఎల్‌సి ద్వారా ఎఫ్డిఎ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ పరిశీలనను విజయవంతంగా పూర్తి చేసింది, ఇందులో ఏదైనా సలహా లేదా గమనికలు లేవు. ఇది ఫ్యాక్టరీకి రెండవ ఎఫ్డిఎ పరిశీలన, మార్చ్ 2023లో జరిగిన ఆడిట్‌లో "నో యాక్షన్ ఇండికేటెడ్" స్థితిని పొందింది. గ్రాన్యుల్స్ కన్స్యూమర్ హెల్త్ మూడు ఆధునిక ప్యాకేజింగ్ లైన్ల ద్వారా కంట్రోల్ చేయబడిన పదార్థాలు మరియు ఓవర్-ద-కౌంటర్ ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తూ, గ్లోబల్ ఆపరేషన్లలో కీలకమైన పాత్రను పోషిస్తుంది. ఫ్యాక్టరీలో నాణ్యత, భద్రత మరియు నియంత్రణ ప్రమాణాలపై అంగీకరించదగిన దృష్టితో ఎఫ్డిఎ పరిశీలనలో జీరో ఆబ్జర్వేషన్లను సాధించడం గొప్ప విజయంగా పేర్కొనబడింది. గ్రాన్యుల్స్ కన్స్యూమర్ హెల్త్ యూఎస్‌లో ఓటీసీ ఉత్పత్తుల ఫ్రంట్-ఎండ్ విభాగంగా పని చేస్తూ, గ్రాన్యుల్స్ ఇండియా ఉత్పత్తి సామర్థ్యాలు, నియంత్రణ క్రమాలు మరియు సమగ్ర సరఫరా చైన్‌ను ఉపయోగిస్తుంది.

# రూపాయి రికార్డు పతనం డాలర్‌తో 90 చేరువ



ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూపాయి విలువ భారీగా పతనమై 89.95 వద్ద రికార్డు కనిష్ట స్థాయికి చేరింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 42 పైసలు తగ్గింది. రూపాయి పతనం ప్రత్యేకంగా అమెరికన్ కరెన్సీపై ఇంపోర్టర్ల డిమాండ్, షార్ట్-కవరింగ్, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా ఏర్పడింది. ఇంటర్‌బ్యాంక్ విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో రూపాయి 89.70 వద్ద ప్రారంభమై, మంగళవారం వాణిజ్యం ముగిసే సమయానికి 89.95 వద్ద స్థిరపడింది.రూపాయి బలహీనతకు ప్రధాన కారణాలు పెరుగుతున్న వాణిజ్య లోటు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, మరియు ఆర్బీఐ పర్యవేక్షణలో మారక విలువల పరిస్థితులు. ఆర్బీఐ తగిన చర్యలు తీసుకోకపోతే రూపాయి విలువ 91 రూపాయలకుపైగా చేరే ప్రమాదం ఉందని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితులు, చమురు ధరలు మరియు దేశీయ ఈక్విటీ మార్కెట్‌లోనూ నష్టాలు రూపాయి బలహీనతను మరింత ప్రభావితం చేస్తున్నాయి.రూపాయి విలువలో కొనసాగుతున్న పతనం దేశీయ ఈక్విటీ మార్కెట్‌పై కూడా ప్రతికూల ప్రభావం చూపింది. సోమవారం సెన్సెక్స్ 503.63 పాయింట్లు తగ్గి 85,138.27 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 143.55 పాయింట్లు పడిపోయి 26,032.20 వద్ద ట్రేడింగ్ ముగిసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఒకే రోజు రూ.1,171.31 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించడంతో మార్కెట్ వాల్యూమ్ తగ్గింది. రూపాయి పతనం వలన వినియోగదారులు మరియు వ్యాపారాలు విదేశీ వస్తువుల పై ఖర్చులు పెరుగుతాయి, ఇది ఇన్ఫ్లేషన్‌కు ప్రేరణ కలిగిస్తుంది.




# విమాన టికెట్ ధరలపై కేంద్రం పరిమితి

### ఇండిగో సంక్షోభం నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం - అత్యవసర చర్యలు చేపట్టిన పౌర విమానయాన మంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విమాన రవాణా వ్యవస్థలో ఏర్పడిన తీవ్ర ఆటంకాల నేపథ్యంలో ప్రయాణికులపై పడుతున్న భారాన్ని తగ్గేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఇండిగో భారీ ఎత్తున విమానాలు రద్దేయడంతో ఎయిర్ ఫేర్లు ఒక్కసారిగా పెరగడంపై వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న పౌర విమానయాన మంత్రిత్వశాఖ, శనివారం అత్యవసర చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రకటనను విడుదల చేసింది.

కేంద్ర విమానయాన శాఖ మంత్రి.రామ్ మోహన్‌నాయుడు అధికారులతో సమీక్ష జరిపిన అనంతరం ప్రకటన వెలువడింది. అసాధారణంగా పెరిగిన టికెట్ ధరలను అదుపులో పెట్టేందుకు అన్ని విమానయాన సంస్థలపై తాత్కాలిక ఫేర్ కాప్లు విధిస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత సం క్షోభ పరిస్థితిని దుర్వినియోగం చేస్తొన్ని ఎయిర్లైన్స్ అధిక ధరలు వసూలు చేస్తున్ని వచ్చిన అనేక ఫిరాదులపై మంత్రిత్వశాఖ తీవ్రమైన ఆందోళన వక్తం చేసింది.

ఈ నేపథ్యంలో మార్కెట్లో నియంత్రణను తీసుకువచ్చే లక్ష్యంతో ప్రయాణికుల కోసం నైన, తగిన టికెట్ ధరలు ఉండేలా కొత్త ఫేర్ పరిమితులు అమల్లోకి తీసుకువచ్చింది. అన్ని ఎయిర్లైన్స్ ఇప్పుడు ఈ ఫేర్ కాప్లను తప్పనిసరిగా పాటించాల్సేనని, ఎవరైనా విమానయాన సంస్థ ఈ నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే చరలు తీసుకుంటామని మంత్రిత్వశాఖ హెచ్చరించింది. పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరే వరకు ఈ క్యాంపెయిన్ సాగనున్నదని వెడించింది.

**ఇండిగో కార్యకలాపాల్లో భారీ అంతరాయం**

కొత్త ఫ్లైట్ డూటీ టైమ్ లిమిడ్ నిబంధనల అమలుతో ఏర్పడిన సిబ్బంది కొరత కారణంగా ఇండిగో వరుసగా వేలాది ప్రయాణికులను ఇబ్బంది పెట్టేలా ఫ్లైట్లు రద్దేస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే 1,000కు పైగా ఫ్లైట్లు రద్దు కాగా, శనివారం ఒక్కరోజే 400కి పైగా సేవలు నిలిచిపోయాయి. ఆ పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్రం జోకం చేసుకొని, పైలట్లకు సంబంధించిన వారాంత విశ్రి నిబంధనను డిజిసిఏ తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను బఅనవటఅఅవసష్టిలో ఉంచుకొని ఎయిర్లైన్లకు పౌర విమానయాన శాఖ కఠిన ఆదేశాలు జారీ చేసింది.

ప్రత్యేకించి ఇండిగోకు ఆదేశించింది. రద్దైన అన్ని విమానాల రీఫండ్ ప్రక్రు ఆదివారం సాయంత్రం 8 గంటలలోగా పూరేయాలని తెలిపింది. రీఫండ్ ఆలసం గానీ, నిబంధనలు పాటించకపోవడంగానీ తక్షణ చరలు తప్పవని హెచ్చరించింది. రీషెడూల్పై ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని చెప్పింది. రద్దేదా ఆలసం కారణంగా ప్రయాణికుల నుంచి వేరైన బాగులను 48 గంటల్లోపే వారి దగ్గరకు చేరవేయాలని సూచించింది. అంతేకాకుండా, ఇండిగో ప్రతేక సపోర్ట్ సెల్లు ఏర్పాటు చేసి ప్రయాణికులతో ముందుగానే సంప్రదించి, రీఫండ్/ప్రతామ్నాయ ప్రయాణాన్ని ఇబ్బంది లేకుండా అందించాలనే ఆదేశం ఇచ్చింది.

**ప్రయాణికుల సౌకరం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

విమానాలు రద్దవడం, భారీ ఆలసాల కారణంగా ఎయిర్పోర్టుల్లో ఇరుక్కుపోయిన ప్రయాణికుల కోసం మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఎయిర్పోర్టులో ఉన్న వారికి హోటల్ వసతి ఏర్పాటు చేయాలని చెప్పింది. బఅనవటఅఅవసద్ధులకు ప్రత్యేక సౌకరాలు ఉండాలని తెలిపింది. డిలే అయిన ఫ్లైట్ల ప్రయాణికులందరికీ అవసరమైన సౌకరాలు కల్పించాలని పేర్కొంది. విమానాల స్థితిని ఇంటి నుంచే తెలుసుకునేందుకు ఇండిగో ఏర్పాటు చేసిన సమాచార వవస్థ వినియోగానికి అవకాశం ఇవ్వఆలని తెపింది.

**నిరంతర పరవేక్షణ - 24×7 కంట్రోల్ రూమ్**

పరిస్థితిపై కేంద్రం పూర్తిగా అప్రమత్తంగా ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అన్ని ఎయిర్లైన్స్, ట్రావెల్ ప్లాట్ఫార్మ్‌లతో రియల్టైమ్ డేటా ఆధారంగా సమన్వయం చేస్తూ, పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరేవరకూ అవసరమైన చరలు కొనసాగుతాయని తెలిపింది.




# మన జీడీపీ భేష్..

### ప్రపంచానికి మనమే చోదక శక్తి
### శరవేగంగా దూసుకెళుతోన్న భారత్ ఆర్థిక వృద్ధి
### ప్రపంచమంతా ఆర్థికంగా, సాంకేతికంగా అవాంతరాలు
### అనిశ్చితులను ఎదుర్కొని మరీ ఎదిగిన భారతావని
### లీడర్‌షిప్ సమిట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మందగమనం నెలకొన్న వేళ భారత్ ఆర్థిక వృద్ధిలో శరవేగంగా దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన 8.2 శాతం వృద్ధి ప్రపంచ ఆర్థికానికి మనమే చోదక శక్తి అని నిరూపిస్తోందని చెప్పారు. భారత్ తనదైన ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతోందన్నారు. ఈ మేరకు హిందుస్థాన్ టైమ్స్ నిర్వహించిన లీడర్‌షిప్ సమిట్‌లో ఆయన శనివారం మాట్లాడారు.

"21వ శతాబ్దంలో నాలుగోవంతు గడిచిపోయింది. ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూస్తోంది. ఆర్థికంగా, సాంకేతికంగా అవాంతరాలు ఎదుర్కొంటోంది. మరోవైపు యుద్ధాలు సవాళ్లు విసురుతున్నాయి. ఇలా పలు రూపాల్లో ప్రపంచం అనిశ్చితులను ఎదుర్కొంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు. ఇలాంటి సందర్భంలో ఓ వైపు ప్రపంచమంతా మందగమనం గురించి మాట్లాడుతుంటే.. వృద్ధిలో మనం కొత్త అధ్యాయాలు లిఖిస్తున్నామని అన్నారు. ప్రపంచమంతా అపనమ్మకంతో నిండిపోతున్నప్పుడు, భారత్ నమ్మకానికి మూలస్తంభంగా నిలుస్తోందని, ప్రపంచం చీలిపోతూ విచ్ఛిన్నమవుతుంటే భారత్ ఐక్యతకు వారధిగా పనిచేస్తోందని చెప్పారు. క్యూ2లో జీడీపీ 8.2 శాతం నమోదు కావడంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఇది కేవలం నంబర్ మాత్రమే కాదని, మన బలమైన స్థూల ఆర్థిక వ్యవస్థకు సూచిక అని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ చోదక శక్తి అనే సందేశాన్ని తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3 శాతం, జీ7 ఆర్థిక వ్యవస్థలు 1.5 శాతం చొప్పున సగటు వృద్ధిని నమోదు చేస్తోందన్నారు. ఇలాంటి సమయంలో అధిక వృద్ధికి, తక్కువ ద్రవ్యోల్బణంతో భారత్ దూసుకెళుతోందన్నారు. ఒకప్పుడు అధిక ద్రవ్యోల్బణం గురించి ఆందోళన చెందిన వారే ఇప్పుడు తక్కువ ద్రవ్యోల్బణం ఉందని చెబుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. గడిచిన దశాబ్దకాలంగా చర్యల కారణంగానే ఈ విజయం సాధ్యమైందని గుర్తుచేశారు.



# సుప్రీంకోర్టును సాధారణ పౌరులకు చేరువ చేస్తా

### సామాన్యులు దాఖలు చేసే పిటిషన్లకు ప్రాధాన్యం - పిటిషన్లు, అప్పీళ్లకూ సముచిత ప్రాధాన్యం దక్కేలా సంస్కరణలపై ఫోకస్
### పెండింగ్ కేసులకు వెంటనే పరిష్కారాల్ని చూపాలని అనలేను - కోర్టు కేసులను బట్టి నిర్ణీత అంచనా గడువులు ఉండాలి - సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు సాధారణ పౌరులకు చెందినది అనే స్పష్టమైన, బలమైన సందేశాన్ని ఇవ్వాలని తాను భావిస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. సామాన్యులు దాఖలు చేసే పిటిషన్లకూ సుప్రీంకోర్టులో తగినంత ప్రాధాన్యత, సమయం లభించి తీరాలన్నారు. సుప్రీంకోర్టులో విచారణ కోసం లిస్ట్ అయ్యే కేసుల జాబితాలో సాధారణ పౌరుల పిటిషన్లు, అప్పీళ్లకూ సముచిత ప్రాధాన్యం దక్కేలా సంస్కరణలు చేయడంపై తాను ఫోకస్ పెట్టానని ఆయన వెల్లడించారు.

ఇది తానొక్కడితే అయ్యే పని కాదని, సుప్రీంకోర్టులోని అందరు న్యాయమూర్తుల సహకారాన్ని తీసుకుంటున్నట్లు సీజేఐ చెప్పారు. కోర్టు కేసుల పరిష్కారానికి నిర్ణీత అంచనా గడువులను నిర్దేశించడం, ప్రతిపాదిత జాతీయ న్యాయ విధానానికి అనుగుణమైన రీతిలో పెండింగ్ కేసుల్లో శరవేగంగా తీర్పులు వచ్చేలా చేయడం తన ప్రాధాన్యతలు అని ఆయన స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**కోర్టు కేసులను బట్టి నిర్ణీత అచనా గడువులు**

"న్యాయం పొందే హక్కు అందరికీ ఉంది. కోర్టు కేసుల వేళ సాధారణ పౌరులకు అయ్యే ఖర్చులను తగ్గించడంపై నేను దృష్టి పెడతాను. ఏయే రకాల కోర్టు కేసుల పరిష్కారానికి, ఎంతెంత మేరకు నిర్ణీత అంచనా గడువులు ఉండాలి, వాటిని ఎలా నిర్దేశించాలి అనే దానిపై నా ప్రత్యేక ఫోకస్ ఉంటుంది. ఈ అంశంపై ప్రత్యేకించి జిల్లాస్థాయి కోర్టులను ఉత్తేజితం, చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉంది.

అన్ని పెండింగ్ కేసులకు వెంటనే పరిష్కారాల్ని చూపాలని నేను అనడం లేదు. అది సాధ్యం కాదు. ఎందుకంటే కోర్టు కేసుల విచారణ అనేది ఒక పెద్ద ప్రక్రియ. ప్రజలకు న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం ఉన్నాయి. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించగల శక్తివంతమైన విధానం మధ్యవర్తిత్వం (మీడియేషన్). దాన్ని కూడా పిటిషనర్లు పరిశీలించాలి" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

**ఉచిత న్యాయసహాయం కోసం ప్రత్యేక డ్రైవ్**

"భవిష్యత్తులో చాలా సవాళ్లు ఎదురు కాబోతున్నాయి. వాటికి అనుగుణంగా మనం న్యాయ వ్యవస్థను అప్‌డేట్ చేసుకోవాలి. కొత్త సవాళ్లకు అనుగుణంగా న్యాయమూర్తులకు శిక్షణ అందించాలి. డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్ కేసులను ఎలా డీల్ చేయాలో నేర్పించాలి. న్యాయ వ్యవస్థలోని మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలి.

ఇక ఇదే సమయంలో ప్రతిభావంతులైన వారిని గుర్తించి, ప్రోత్సహించాలి. దేశంలోని విభిన్న ప్రాంతాలు, వర్గాలకు చెందిన వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించే ప్రయత్నాలు ఇప్పుడు బలంగా జరుగుతున్నాయి. దీనివల్ల అన్ని ప్రాంతాలకు దేశ సర్వోన్నత న్యాయస్థానంలో సముచిత ప్రాధాన్యం లభించినట్లు అవుతుంది. ఈ అవకాశాల కల్పనలో అణగారిన వర్గాలు, మహిళా వర్గానికి చెందిన న్యాయమూర్తులకూ ప్రాధాన్యత లభిస్తోంది. పేదరికంలో ఉన్న అణగారిన వర్గాల పిటిషనర్లకు ఉచిత న్యాయసహాయాన్ని అందించేందుకు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా వారందరికీ సమర్థులైన న్యాయవాదుల ద్వారా నాణ్యమైన న్యాయసహాయాన్ని అందించాలి" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

**న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఢోకా లేదు**

ఈ సదస్సు సందర్భంగా న్యాయవ్యవస్థ స్వతంత్రత గురించి సీజేఐను ప్రశ్నించగా, అధికారాల విభజన అనేది భారత రాజ్యాంగపు తత్వం అన్నారు. న్యాయ వ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ పోషించాల్సిన పాత్రలు ఏమిటి అనే దాని గురించి రాజ్యాంగంలో అందంగా రాసి ఉందన్నారు. ఈ మూడు వ్యవస్థల నడుమ ఘర్షణకు తావు ఇవ్వని రీతిలో అత్యంత స్పష్టంగా బాధ్యతల కేటాయింపు జరిగిందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. ఈనేపథ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఢోకా లేదన్నారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు వేటికి అవిగా పారదర్శకంగా పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

# భారత్, రష్యాది ప్రపంచంలోనే అత్యంత స్థిరమైన, దృఢమైన బంధం

### విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : భారత్-రష్యా 78ఏళ్ల దీర్ఘకాలిక అనుబంధాన్ని ప్రపంచంలోనే అత్యంత స్థిరమైన, దృఢమైన సంబంధాల్లో ఒకటిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ అభివర్ణించారు. పుతిన్ తాజా భారతదేశ పర్యటనతో ఇరుదేశాలు కలిసికట్టుగా చాలా రంగాలు, విభాగాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా అడుగులు పడ్డాయన్నారు. ప్రత్యేకించి ఆర్థిక సహకారం విషయంలోనూ కొత్త కోణం ఆవిష్కృతం అయిందని ఆయన తెలిపారు. దీంతో భారత్-రష్యాల ద్వైపాక్షిక భాగస్వామ్యం కొత్త రూపును సంతరించుకుందని ఎస్ జైశంకర్ చెప్పారు. శనివారం దిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన సదస్సు వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**'భారత్ - రష్యా బంధం చెక్కుచెదరలేదు'**

'గతంలో ఏర్పడిన చారిత్రక లోటుపాట్లు ఈసారి పుతిన్ పర్యటనతో పూడిపోయాయి. భారత్ - రష్యా రక్షణ, ఇంధన సంబంధాలు ఇంకా బలంగానే ఉన్నాయి. ఈదఫా పుతిన్ పర్యటన వేళ ఆర్థిక సహకార భావన అనే అంశంపైనా ఇరుదేశాలు ఫోకస్ పెట్టాయి. అమెరికా, ఐరోపా దేశాలతో భారత్ సంబంధాలు అనేవి నిర్దిష్ట రంగాలకు పరిమితం అయ్యాయి. ఆర్థిక సహకారం, రక్షణ రంగం, భద్రతా వ్యవహారాలు వంటి వ్యవహారాలపై ఆ దేశాలతో భారత్కు అంతగా సాన్నిహిత్యం లేదు. కానీ రష్యా-భారత్ సంబంధాలే వేరు. గత 78 ఏళ్ల వ్యవధిలో ప్రపంచం చాలా ఎగుడుదిగుడులను చూసింది. అయినప్పటికీ భారత్ - రష్యా సంబంధాలు చెక్కుచెదరలేదు. ఇక ఇదే వ్యవధిలో రష్యాతో చైనా, అమెరికా, ఐరోపా దేశాల సంబంధాల్లో మార్పులు, హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి. భారత ప్రజలకూ రష్యాపై మంచి అభిప్రాయం ఉంది' అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.

**'భారత్తోనూ రష్యా ఆర్థిక బంధం బలోపేతం'**

'ఏ దేశంతో సంబంధాన్ని నెరిపినా, దానితో అన్ని రంగాల్లో కలిసి నడవడం కుదరకపోవచ్చు. అమెరికా- భారత్ సంబంధాలనే చూస్తే, 1980, 1990, 2000 దశకాల్లో ఇరుదేశాల ఆర్థిక సంబంధాలు బలోపేతం అయ్యాయి. సివిల్ న్యూక్లియర్ డీల్ కుదిరే వరకు అమెరికా-భారత్ సంబంధాల్లో పురోగతి కొనసాగింది. ఇక ఐరోపా దేశాలతోనూ భారత్కు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ రక్షణ రంగం, భద్రతా వ్యవహారాలపై వాటితో జట్టు కట్టడం కుదరలేదు. పశ్చిమ దేశాలు, చైనాలను ప్రధాన ఆర్థిక భాగస్వాముల రూపంలో రష్యా చూస్తోంది. ఈనేపథ్యంలో ఇప్పుడు భారత్తోనూ ఆర్థిక బంధాన్ని బలోపేతం చేసుకోవడంపై రష్యా ఫోకస్ పెట్టింది. గతంలో దీనిపై అంతగా శ్రద్ధ పెట్టలేదు' అని జైశంకర్ తెలిపారు.

**'ఎంపిక చేసుకునే స్వేచ్ఛ' భారత్కు ఉంది : జైశంకర్**

'ప్రపంచంలోని అగ్రరాజ్యాలతో కీలక సంబంధాలను బలోపేతం చేసుకునే విషయంలో భారత్కు స్పష్టమైన విదేశాంగ విధానం ఉంది. ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కూడా భారత్కు ఉంది. ఈ స్వేచ్ఛను తప్పకుండా భారత్ వాడుకుంటుంది. వికసిస్తున్న, అతిపెద్ద దేశమైన భారత్ ప్రపంచంలో మరింత ముఖ్యమైన స్థానాన్ని తప్పకుండా కోరుకుంటుంది. ఇందుకోసం అగ్రరాజ్యాలు, ఇతరత్రా అన్ని ముఖ్యమైన దేశాలతో సంబంధాలను భారత్ సవ్యంగా ఉంచుకోవడం చాలా కీలకం. వాటితో సహకార భావనతో ముందుకు సాగుతాం. విదేశాంగ విధానం ప్రకారమే నడుచుకుంటాం.పుతిన్ భారత్ వేదికగా కొన్ని దేశాలకు సందేశాన్ని పంపారు అనే విశ్లేషణ సరికాదు. దిల్లీ,మాస్కో వేదికగా ఆయన మాట్లాడారు అనేదే చాలాపెద్ద విషయం' అని జైశంకర్ స్పష్టం చేశారు.

**భారత్ - రష్యా రెండు కీలక ఒప్పందాలివీ**

'ఈసారి పుతిన్ పర్యటన వేళ రెండు కీలకమైన, పెద్ద ఒప్పందాలు జరిగాయి. రష్యాలో మరింత మంది భారతీయులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఉద్దేశించిన 'మొబిలిటీ అగ్రిమెంట్' కుదిరింది. భారత్లో ఆహార భద్రత కోసం ఇరుదేశాలు కలిసి ఎరువుల తయారీ విభాగంలో



జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్, నేషనల్ ఫెర్టిలైజర్స్, ఇండియన్ పొటాష్ కంపెనీలు రష్యాకు చెందిన జేఎస్సీ ఉరల్కెమ్తో అవగాహనా ఒప్పందాన్ని(ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఎరువుల దిగుమతిదారుగా భారత్ ఉంది' అని జైశంకర్ వివరించారు.



# కస్టమ్స్‌లో కీలక మార్పులు

### అదే తదుపరి టార్గెట్: నిర్మలా సీతారామన్

దిల్లీ: బడ్జెట్‌కు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కస్టమ్స్‌ను సరళీకరించడం తమ ప్రభుత్వం ముందున్న తదుపరి ఎజెండా అని స్పష్టంచేశారు. వినియోగాన్ని పెంచేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను రేట్ల రూపంలో ఊరట, వస్తు, సేవల పన్ను రేట్ల హేతుబద్ధీకరణ వంటి కీలక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంది. తద్వారా పౌరుల చేతికి నగదు లభ్యతను పెంచింది. ఈసారి కస్టమ్స్ రూపంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

'కస్టమ్స్‌లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది. కస్టమ్స్ నిబంధనలు పాటించడం కష్టం కాదని ప్రజలు భావించేలా వాటిని సరళీకృతం చేయాల్సి ఉంది. దీన్ని మరింత పారదర్శకంగా మార్చాలి" అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ మేరకు హిందుస్థాన్ టైమ్స్ నిర్వహించిన లీడర్‌షిప్ సమిట్‌లో ఆమె మాట్లాడారు. కస్టమ్స్‌లో ప్రతిపాదిత సంస్కరణలు సమగ్రంగా ఉంటాయని, కస్టమ్స్ సుంకాల రేట్ల హేతుబద్ధీకరణ కూడా ఉంటుందని చెప్పారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఆ మేర ప్రకటన ఉండొచ్చని తెలుస్తోంది.

గడిచిన రెండేళ్లుగా కస్టమ్స్ డ్యూటీని తగ్గించుకుంటూ వస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇంకా కొన్ని రేట్లు ఇంకా ఎగువ స్థాయిలో ఉన్నాయన్నారు. వాటిని తగ్గించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తదుపరి టార్గెట్ అదేనని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఏడు కస్టమ్ సుంకం రేట్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. సుంకాల సంఖ్యను 15 నుంచి ఎనిమిదికి తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7 శాతానికి పైనే జీడీపీ వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉందని నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తంచేశారు.



# త్వరలో భారత్‌కు 40వేల ఇజ్రాయెల్ గన్స్

### - అర్బెల్ టెక్నాలజీ లైట్ మెషిన్ గన్స్ - 2026 ఆరంభంలో సరఫరా చేయనున్నట్లు ఇజ్రెయిల్ ప్రకటన

న్యూఢిల్లీ : దేశ సైనిక సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. లైట్ మెషిన్ గన్స్‌తోపాటు కార్బైన్లను ఇజ్రాయెల్ సరఫరా చేయనుంది. ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ 'అర్బెల్ టెక్నాలజీ'ని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతోంది. అందులోని మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ అల్గారిథం ఆయుధం సరిగ్గా లక్ష్యాన్ని ఛేదించగలదా, లేదా అని అంచనా వేస్తుంది.త్వరలోనే మన సైన్యానికి ఇజ్రాయెల్ తయారీ లైట్ మెషిన్ గన్స్ అందనున్నాయి. మొదటి విడతలో 40వేల లైట్ మెషిన్ గన్స్ అందనున్నాయి. వచ్చే ఏడాది ఆరంభంలో వాటిని సరఫరా చేయనున్నట్లు రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ ప్రకటించింది. ఇప్పటికే వాటి పరీక్షలు పూర్తయ్యాయని ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించింది. వాటితోపాటు దాదాపు లక్షా 70వేల క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్ల సరఫరాకు సంబంధించిన ఒప్పందం తుది దశలో ఉన్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు వివిధ ఏజెన్సీలతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.

**ఆ టెక్నాలజీ కూడా!**

ఒప్పందం ప్రకారం కార్బైన్లలో 60 శాతం భారత్ ఫోర్జ్ సంస్థ, మిగతావి అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనున్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ అర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. యుద్ధభూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంతో, చురుగ్గా వ్యవహరించేందుకు అర్బెల్ సాంకేతికత ఎంతో ఉపకరిస్తుందని వెల్లడించింది. ఒప్పందం పూర్తికాగానే భారత్‌లోనూ వాటి తయారీ చేపడతామని ఇజ్రాయెల్ వెల్లడించింది.

అర్బెల్ టెక్నాలజీలో అధునాతన సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్ ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించగలరు. ఇందులో ఉపయోగించే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ అల్గారిథం ఆయుధం సరిగ్గా లక్ష్యాన్ని ఛేదించగలదా, లేదా అని మిల్లీ సెకన్లలో అంచనా వేస్తుంది. మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే షూటర్ ప్రవర్తనను విశ్లేషించి తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది. అర్బెల్ కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్?ను ఇజ్రాయెల్?కు చెందిన ఐడబ్ల్యూఐ సంస్థ నుంచి భారత్ పొందితే మనకు చిన్న ఆయుధాల ఫైర్ కంట్రోల్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది.

**గతంలోనూ భారత్?కు ఆయుధాల శ్రేణి పంపిన సంస్థ**

గత కొన్నేళ్లుగా భారత సాయుధ దళాలు ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ ఆయుధాల శ్రేణిని పొందాయి. టావర్ %బూ=%-21 అస్సాల్ట్ రైఫిల్, దాని వేరియంట్ ఐడబ్ల్యూఐ %శ%95 అస్సాల్ట్ రైఫిల్, గలీల్ స్నైపర్ రైఫిల్, నెగెవ్ %చీ+%-7 లైట్ మెషిన్ గన్ వంటివాటిని వాడుతోంది. ఇటీవలి కాలంలో ఫ్రంట్ లైన్, పారామిలిటరీ ఫైర్ పవర్?ను బలోపేతం చేయడానికి వేలాది నెగెవ్ లైట్ మెషిన్ గన్స్ కోసం భారత్, ఐడబ్ల్యూఐ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మళ్లీ ఇప్పుడు ప్రపంచంలోనే మొట్టమొదటి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ కోసం ఇజ్రాయెల్ సంస్థతో భారత్ చర్చలు జరుపుతోంది.

# యుపీలో ఎలాంటి అల్లర్లు లేవు

### డిసెంబర్ 6వ తేదీ దేశ చరిత్రను మలుపు తిప్పిన రోజు..
### బాబ్రీ మసీదుపై యూపీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు



ఢిల్లీ : ఢిల్లీలో డిసెంబర్ 6న జరిగిన ఓ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. తన పదవీకాలంలో రాష్ట్రంలో "అల్లర్లు లేవు, కర్ఫ్యూ లేదు, అంతా బాగానే ఉంది" అని మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం యూపీలో నెలకొన్న శాంతి- భద్రతలు గతంలో ఉన్న అస్థిరతతో పోల్చితే పూర్తిగా మారిపోయాయని పేర్కొన్నారు. బలమైన పోలీసింగ్ వ్యవస్థ, బాధ్యతాయుత ప్రభుత్వంతో ప్రజల భద్రతపై నమ్మకాన్ని పెంచినట్లు తెలిపారు. ఇక, 1992 డిసెంబర్ 6న అయోధ్యలో జరిగిన బాబ్రీ మసీదు కూల్చివేతలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ఘటన రాష్ట్ర రాజకీయ, సామాజిక దృశ్యాన్ని పూర్తిగా మార్చివేశాయని తెలిపారు. సుప్రీంకోర్టు 2019 తీర్పుతో రామ్ మందిర నిర్మాణానికి మార్గం సుగమమై, 2024 జనవరి 22వ తేదీన జరిగిన ప్రతిష్టాపన తన జీవితంలో మర్చిపోని క్షణమని సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు.

అయితే, 2017కి ముందు రాష్ట్రంలో తరచూ గొడవలు జరిగేవి.. కానీ, తన పాలనలో ఎలాంటి అల్లర్లు జరగలేదని సీఎం యోగి అన్నారు. దీనివల్ల ప్రజలు, వ్యాపార వర్గాల్లో భద్రతాభావం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అయ్యాయని తెలిపారు. 2017 తర్వాత బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరాలు, అవినీతి మీద జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంభించడం ద్వారా రాష్ట్ర ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. రాష్ట్రంలో రూ.12 లక్షల కోట్లు దాటిన పెట్టుబడి ప్రతిపాదనలు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. డిసెంబర్ 6వ తేదీ దేశ చరిత్రలో మలుపు తిప్పిన రోజు, సంస్కృతిక గౌరవం పునరుద్ధరణకు ప్రతీక అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు.

# డొనాల్డ్ ట్రంప్‌కు ఫిఫా తొలి శాంతి బహుమతి

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు ఫిఫా శాంతి బహుమతిని ప్రకటించింది. 2026లో జరగనున్న ఫుట్బాల్ ప్రపంచకప్ పోటీలకు సంబంధించి వాషింగ్టన్ డీసీలోని కెన్నడీ సెంటర్లో జరిగిన డ్రా కార్యక్రమంలో ఈ శాంతి బహుమతిని ప్రకటించారు. అక్కడే తొలి శాంతి బహుమతిని ట్రంప్నకు ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో ప్రదానం చేశారు. దీనిపై స్పందించిన ట్రంప్, తన జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవాల్లో ఇది ఒకటి అని పేర్కొన్నారు.

'ఈ అవార్డు దక్కడం నా జీవితంలో అతిపెద్ద గౌరవం. అవార్డులతో సంబంధం లేకుండా నా దౌత్యంతో లక్షలాది మంది ప్రాణాలను కాపాడా. కాంగో శాంతి ఒప్పందమే అందుకు ఉదాహరణ. కాంగో-రువాండా మధ్య హింసతో 10 మిలియన్ల మంది చనిపోయారు. మరో 10 మిలియన్ల మంది చావు అంచుల్లో ఉన్నారు. ప్రాణనష్టాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టా. ఇది ఎంతో గర్వకారణం. అంతేకాకుండా భారత్-పాకిస్థాన్ అణు యుద్ధాన్ని సైతం నేనే ఆపా. నా దౌత్యంతో ఎన్నో దేశాల మధ్య యద్ధాలు ముగించా. ఇంకొన్ని దేశాల్లో యుద్ధం ప్రారంభం కాకముందే ముగిశాయి. కొన్ని ఆలస్యం అవుతాయి. కానీ మేం వాటిని కూడా ముగిస్తాం' అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అది వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదోకు శాంతి నోబెల్ బహుమతి ప్రకటించింది. దీంతో ఆయన నిరాశకు లోనైయ్యారు.

ఫిఫా ఈ ఏడాది నుంచే తొలిసారి శాంతి బహుమతిని ఇవ్వనున్నట్లు నవంబర్ 5న ప్రకటించింది. ఇది ఫుట్బాల్ ప్రపంచాన్ని ఏకం చేస్తుందని తెలిపింది. ఫిఫాకు ఇదొక గుర్తింపుగా పేర్కొంది. ఇక ప్రపంచ వ్యాప్తంగా శాంతి స్థాపన కోసం తీవ్రంగా శ్రమించే వారికి, తన చర్యలతో ప్రపంచాన్ని ఏకం చేసే వారికి ఈ బహుమతిని అందజేయనున్నట్లు ఫిఫా ప్రకటించింది. అంతేకాకుండా ఈ బహుమతి ఫిఫా గౌరవాన్ని మాత్రమే పెంచదని, 500 కోట్ల మంది ఫుట్బాల్ అభిమానుల తరపున అందజేసేదిగా అధ్యక్షుడు గియాని తెలిపారు. ఫిఫా ప్రపంచకప్ 2026 డ్రా కార్యక్రమంలో ఈ బంగారు ట్రోఫీని ట్రంప్నకు అందుకున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడిని గియాని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రపంచ దౌత్యంలో ట్రంప్ పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ఎన్నో యుద్ధాలను ఆయన ఆపారని తెలిపారు.

**శాంతి బహుమతిపై విమర్శలు**

మరోవైపు ట్రంప్నకు ఫిఫా శాంతి బహుమతి ప్రకటించడంపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై హ్యూమన్ రైట్ వాట్ సంస్థ స్పందిస్తూ ఫిఫాపై బహిరంగాంగానే విమర్శలు చేసింది.



అవార్డు ఎంపికపై పారదర్శకత పాటించలేదని, నామినీలు, జూరీ సభ్యులు లేరని తెలిపింది. ఫిఫా కౌన్సిల్లోనూ ఇది వార్తగా నిలిచినట్లు తెలిపింది.




# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

● భూసేకరణను త్వరగా పూర్తి చేయండి ● బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ ( ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో మహిళా కమిషన్ ఆన్‌లైన్ పోర్టల్

● టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సన్నద్ధం '● పోష్' చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు
● అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ లేఖలు ● బాపట్ల పర్యటనలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడి
● శిశుగృహ, బాలసదన్, ఓహెచ్సీ సెంటర్ల సందర్శన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మహిళల కోసం 4 అంకెలతో ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ తో పాటు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించా రు. బాపట్ల జిల్లాకేంద్రంలోని బాలసదనం, శిశుగృహ, గురుకుల పాఠశాల, సఖి ఒన్ స్టాప్ సెంటర్ లను ఆమె శనివారం సందర్శించారు. తొలుతగా బాపట్ల సందర్శనకు వచ్చిన చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈక్రమంలో పోష్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హారాస్మెంట్) చట్టం పై ఐసీసీ (అంతర్గత ఫిర్యాదుల కమిటీలు)కు అవగాహన చేయాలని డాక్టర్ రాయపాటి శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలెదు ర్కొనే వేధింపులపై ఐసీసీ కమిటీలకు సరైన అవగాహన ఉండటంలేదన్నారు. త్వరలోనే పోష్ చట్టం పై అవహాన సెమినార్లు నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ తరపున లేఖలు పంపుతామని చెప్పా రు. బాపట్ల జిల్లాలో మహిళల కు సంబంధించిన ఫిర్యాదులు, పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి తో ముందుకెళ్తున్నామని.. ఇందుకు కేంద్రం రూపొందించిన యాప్ ను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వాసుదేవ వినోద్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు.

**గురుకుల విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన 'రాయపాటి శైలజ':** శిశుగృహ, బాలసదన్ లో ఉన్న చిన్నారులతో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముచ్చటించి మమేకం అయ్యారు. అనంత రం డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో కలిసి డైనింగ్ హాలులో భోజనం చేశారు.

**తల్లిదండ్రుల అనుమతి లేనిదే బయటకు పంపొద్దు..:** ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడుతూ...

ఉద్యోగం చేసే ప్రదేశంలో మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు కమిషన్ కు ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు.

జిల్లాలో మహిళలు, బాలికలు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ తరహా కేసులు వారానికి ఒక కేసు వస్తుందని చెప్పారు. విద్యార్థినులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ లపై అవగాహన కల్పించడం, అనుమానస్పద వ్యక్తుల ప్రవర్తనలపై అప్రమత్తం చేయడానికి కౌన్సిలింగ్ చేయిస్తామన్నారు. విద్యార్థినులు చిన్న వయసులో తెలిసి, తెలియక అట్రాక్షన్ కు గురయ్యి మోసపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల అనుమతి లేనిదే గురుకులాల్లో విద్యార్థినులను బయటకు




పంపరాదన్నారు. నైట్ సెక్యూరిటీతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాల న్నారు. సఖి ఒన్ స్టాప్ లో 24 గంటలూ మహిళలు, బాలికలకు సేవలు అందుబాటులో ఉంటాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వివరించారు. పర్యటనలో భాగంగా ఆమెను కలవడానికి వచ్చిన ఓ స్థానిక మహిళతో మాట్లాడి.. ఆమె సమస్యపై అప్పటికప్పుడు బాపట్ల టౌన్ ఎస్ఐను పిలిపించి చర్యలకు ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజడెబరో తదితరులు పర్యటనలో ఉన్నారు.



# విభజన హామీలపై నోరు విప్పండి

● రాష్ట్ర హక్కుల కోసం పోరాడండి. ● లేకపోతే ప్రజలు మీకు తగిన తీర్పు చెప్తారు.
● ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పార్లమెంట్ సమావేశాల్లో ఏపీ ప్రయోజనాల కోసం గళం విప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్కి చెందిన 25 మంది లోక్సభ ఎంపీలు, 11 మంది రాజ్యసభ ఎంపీలు ఈ సమస్యల పట్ల ఉదాశీనంగా ఉండటం భావ్యంకాదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర హక్కుల కోసం నోరు తెరవాల్సిన చోట, మోడీ మాట్లాడితే చప్పట్లు కొట్టడమే వీరు పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. వీరికి ఆంధ్ర ప్రజల హక్కులంటే పట్టింపు లేదు, విభజన హామీలంటే గుర్తులేదన్నారు. 2014లో రూపొందించిన విభజన చట్టం ఈ దేశంలో చట్టం కాదు అన్నట్లు కేంద్రం వ్యవహరిస్తోందన్నారు.. 11 ఏళ్లలో ఒకటిన్నర హామీ కూడా నెరవేరలేదన్నారు.. ప్రత్యేక హొదా 5 ఏళ్లకు ఇస్తామని పార్లమెంట్ రికార్డు ఉంది. పోలవరానికి జాతీయ హొదా ఉందని చట్టంలో ఉంది. అమరావతిని కేంద్రం కడుతుందని చెప్పారు. కడప స్టీల్ కార్మాగారానికి సెయిల్ భరోసా ఇచ్చింది. దుగరాజపట్నం పోర్ట్ కేంద్ర బాధ్యత అని చట్టంలో స్పష్టంగా ఉంది. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు హామీ చేశారు.కానీ కేంద్రం వేటినీ పట్టించుకోవడం లేదన్నారు. ఇన్ని అన్యాయాలు జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మాత్రం తమ నాలుకలను పార్లమెంట్ గేట్ వద్దే లాకర్లో వేసి వచ్చారేమో అన్నట్లు ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కంటే మోడీ మెప్పే వీరికి మిన్న. ప్రజలు ఓటేస్తే విభజన హామీల గురించి నోరు విప్పడం లేదు. బీజేపీ బిల్ వస్తే గొర్రెల్లా తల ఊపేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పార్లమెంట్ వేదికగా జరిగిన మోసం మరింత దారుణంగా ఉందన్నారు. 55 మీటర్ల ఎత్తున్న ప్రాజెక్టును 41 మీటర్ల 'ట్యాంక్'గా మార్చేశారు. ప్రాజెక్ట్ అంచనా 55 వేల కోట్ల నుంచి 30,436 కోట్లకు కుదించారన్నారు.. 25 వేల కోట్ల ఆర్ ఆర్ ప్యాకేజీని పూర్తిగా మింగేశారు. 194 టీఎంసీల ప్రాజెక్టును 114 టీఎంసీలుగా మార్చేశారని విమర్శించారు. ఇవన్నీ రాతపూర్వక సమాధానాల్లో బయటపడ్డా రాష్ట్ర ఎంపీలు నోరు విప్పడానికే సిగ్గుపడుతున్నారన్నారు. జీవనాడిని 'లిఫ్ట్ ఇరిగేషన్'గా మార్చినా ఒక్కరికి చీమ కుట్టినట్లు లేదన్నారు. అమరావతి రాజధాని జాతీయ ప్రాజెక్ట్. కేంద్రం కట్టిస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు కేంద్రం కనీస సహాయన్నీ చేయడం లేదన్నారు. రాష్ట్రం 60 వేల కోట్లు అప్పు తీసుకుంది, ఇంకో 30 వేల కోట్లు తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. పార్లమెంట్ హామీల కమిటీ కూడా కేంద్రం అన్యాయం చేసిందని స్పష్టంగా చెప్పింది. అయినా రాష్ట్ర ఎంపీలు గుడ్డిగుర్రాల్లా కూర్చున్నారన్నారు. కడప స్టీల్ కార్మాగారం పబ్లిక్ సెక్టార్గా నిర్మించాల్సింది. దుగరాజపట్నం పోర్టో శ్మశాన నిశ్శబ్దం ఆవరించిందన్నారు. వెనుకబడిన 7 జిల్లాలకు బుందేల?ండ్ తరహా 25 వేల కోట్ల ప్యాకేజీ ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. విశాఖ%-%విజయవాడ మెట్రోలకు దిక్కులేదు. రైల్వే జోన్ ఎప్పుడు అమలవుతుందో దేవుడికే తెలుసు. చెన్నై-విశాఖ ఇండస్ట్రియల్ కారిడార్ ఇంకా పేపర్లోనే ఉందన్నారు. ఏపీ ప్రయోజనాల కోసం, విభజన హామీల సాధన కోసం, పార్లమెంట్ను కదిలించే గళాన్ని ఏపీ ఎంపీలు వినిపించాలన్నారు..

# 16 ఎస్వీయూ అధికారులకు ఎదురుదెబ్బ

● నిబంధలకు విరుద్ధంగా అధ్యాపకుల నియామకం ప్రక్రియపై కోర్టు అక్షింతలు
● అకడమిక్ కన్సల్టెంట్ల నియామకంపై స్టే విధించిన హైకోర్టు ●వర్సిటీలో అలజడి రేపిన వ్యవహారం

తిరుమల, మేజర్ న్యూస్, డిసెంబర్ 06:ఎస్వీయూ అక్టోబర్ 31 నోటిఫికేషన్ రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ డిపార్ట్ మెంట్ ఆఫ్ కామర్స్ లో అకడమిక్ కన్స ల్టెంట్లుగా పనిచేస్తున్న డాక్టర్ కె. కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివశంకర్, మరో ప్రైవేటు ఉద్యోగి రెడ్డివారి అర్జున్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై జోక్యానికి గత నెల 26న సింగిల్ జడ్జి బెంచ్ నిరాకరించింది. అప్పీల్దారుల తరఫు న్యాయవాది మునకల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ.. అన్నీ అర్హతలున్నా ప్రస్తుత నియామకాలకు సంబంధించి పిటిషన ర్లను అసలు పరిగణనలోకే తీసుకోవడం లేదని ధర్మాసనానికి విన్నవించారు. ఎస్వీయూలో అరాచకపాలనకు మరో మారు చెక్ పడింది. గతంలో అకడమిక్ కన్సల్టెంట్లుగా పనిచేస్తున్న అధ్యాపకులను ఫర్మార్మెన్స్ రివ్యూ పేరుతో సుమారు 50మందిని అధికారులు తొలగించి రోడ్డు పాలు చేశారు. అనంతరం రిజిస్ట్రార్ భూపతి నాయుడు 23 మంది అత్యవసరంగా 2025-26వ విద్యా సంవత్సరానికి అవసరమని ఆగమేగాల మీద తమ అనుచర పత్రికలో గత మాసం 4వ తేదీన ప్రకటన విడుదల చేశారు. అప్పటికే వర్సిటీ అధికారుల అనుచరులతో ధరఖాస్తులు చేయించుకుని నియామకాలకు సిద్ధమయ్యారు. దీంతో వర్సిటీలోని విద్యావంతులు, వర్సిటీ అకడమిక్ కన్సల్టెంట్ల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్రెడ్డి వర్సిటీలో జరుగుతున్న అన్యాయంపై హైకోర్టును సంప్రదించారు. దీంతో న్యాయస్థానం స్పందించి విచారణ చేపట్టి తక్షణం నియామకాలపై స్టే విధించింది.

**-వర్సిటీ అధికారులకు కోర్టు అక్షింతలు :** చంద్రబాబు సర్కార్ ఏర్పడిన గత 18 నెలల నుంచి వర్సిటీలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. వందలాది మంది తాత్కాలిక బోధన బోదనేతర సిబ్బందిని తొలగించి కడుపు కొట్టారు. ఎలాగైనా తమ అనుచరులను అర్హత లేకున్నా వర్సిటీలో అధ్యాపకులుగా చేర్చుకోవాలని పెద్ద ఎత్తున రిజిస్ట్రార్ కుట్ర పన్నారు. దీంతో నిబంధలకు విరుద్ధంగా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయన ఆగడాలపై ఇప్పటికే విద్యార్థి సంఘాల నాయకులతో పాటు ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు సైతం ఉన్నత విద్యామండలికి ఫిర్యాదు చేశారు. కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అకడమిక్ కన్సల్టెంట్ల సంఘం నేత కే కిషోర్ కుమార్రెడ్డి ఈ విషయంపై హైకోర్టు తలుపు తట్టారు. దీంతో కోర్టు అన్ని అంశాలను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా వర్సిటీ అధికారులు విడుదల చేసిన నోటిఫికేషన్పై స్టే విధించింది.

**-ఎస్వీయూ పెద్ద ఎత్తున చర్చ :** అకడమిక్ కన్సల్టెంట్ల నియామక ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించడంపై వర్సిటీలో



పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. నిబంధలకు విరుద్ధంగా నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన రిజిస్ట్రార్తో పాటు సంబంధిత అధికారులు ఇంత దారుణానికి దిగారా అంటూ బోధన, బోధనలేదర సిబ్బంది ముక్కన వేలు వేసుకుంటున్నారు. ఒక్కో పోస్టుకు సుమారు రూ. 5 లక్షల నుంచి రూ. 10లక్షల వరకు అభ్యర్థుల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటి కే లంచాలు చెల్లించుకున్న టీడీపీ పార్టీకి చెందిన అభ్యర్థులు తమ భవితవ్యం ఎమిటంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము చెల్లించి నగదు తిరిగి చెల్లించాలని లంచాలు తీసుకున్న వర్సిటీ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది.

## తిరుమలకు వచ్చే వాహనాలలో భక్తి పాటలు



తిరుమలః దర్శన క్యూలైన్లలో భక్తులకు అందించే అన్న ప్రసాదాలు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. తిరుమలకు వచ్చే వాహనాలలో భక్తి పాటలు వినిపించేలా ఏర్పాట్లపై పరిశీలిస్తామని చెప్పారు.తిరుమలలోని అన్నమయ్య భవన్లో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది భక్తులు తమ సలహాలు, సూచనలు అందించారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం చెప్పారు.ఆన్ లైన్ లో దివ్యాంగులకు, వృద్ధులకు ఒకే స్లాట్ ఇవ్వడంతో టోకెన్లు బుక్ చేసుకోలేకపోతున్నామని, ఆఫ్ లైన్ ద్వారా దివ్యాంగులకు టోకెన్లు కేటాయిస్తే బాగుంటుందని ఓ భక్తుడు అడిగారు. అన్ని వర్గాలవారినీ దృష్టిలో పెట్టుకుని ఆన్ లైన్ లో టోకెన్లు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్టుగా టీటీడీ ఈవో వెల్లడించారు.నాది నీరాజనం వేదికపై భారతం, రామాయణం, అన్నమయ్య కీర్తనలను పఠించే కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు. దీనిపై అధికారులు పరిశీలిస్తున్నారని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.రూ.లక్ష విరాళంగా ఇచ్చిన దాతలకు దర్శనాలు దొరకడం లేదని భక్తుడు అడగ్గా.. మూడు నెలలు ముందుగా దాతల కోటాను ఆన్ లైన్ లో విడుదల చేస్తామని చెప్పారు ఈవో.ఈ సందర్భంగా పలువురి ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్. లక్షలాదిమంది భక్తులు టికెట్ల కోసం ప్రయత్నించడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కోటాను పెంచుతూ పోతే క్యూలైన్ల నిర్వహణ కష్టతరమవుతుందన్నారు. ఎక్కువమంది భక్తులకు మేలు చేసేవిధంగా టీటీడీ చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.వైకుంఠ ఏకాదశి దర్శనాల్లో తిరుపతి స్థానికులకు అన్యాయం జరిగిందని తిరుపతికి చెందిన చంద్రశేఖర్ చెప్పారు. చివరి మూడు రోజులు కాకుండా మొదటి మూడు రోజులు దర్శనాలు కల్పించి ఉంటే బాగుంటుందన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పది రోజులు పవిత్రమైనవేని. అన్ని రోజులు సమానంగా భావించి స్థానికులు దర్శనం చేసుకోవాలన్నారు టీటీడీ ఈవో. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని స్థానికులకు ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతోనే చివరి మూడు రోజుల్లో స్థానికులకు కేటాయించామన్నారు. స్థానికులపై చిన్న చూపు లేదని స్పష్టం చేశారు.అన్ని వర్గాల భక్తులను దృష్టిలో పెట్టుకుని పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో చెప్పారు. గోవిందమాల భక్తులు కూడా జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనంలో స్వామివారిని దర్శించుకోవచ్చన్నారు.రూ.300 దర్శనాల్లో కంపార్ట్మెంట్ లో కూర్చోబెడుతున్నారని, దర్శన సమయం ముందుగానే తెలిసే ఏర్పాటు చేస్తే బాగుంటుందని, క్యూ లైన్లలో అన్న ప్రసాదాలు ఇవ్వడం వల్ల భక్తులు వృథా చేస్తున్నారని ఓ భక్తుడు టీటీడీ ఈవో దృష్టికి తీసుకువచ్చారు. దర్శన సమయం తెలిసేలా డిస్ప్లేలు ఏర్పాటు చేస్తామన్నారు. %వాుజ% క్యూలైన్లలో భక్తులు అన్న ప్రసాదం వృథా చేయకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.'తిరుమలకు వచ్చేటప్పుడు ట్యాక్సీ ల్లో సినిమా పాటలు పెడుతున్నారు. ప్రయాణ సమయంలో గోవిందనామ స్మరణ చేసేలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. తిరుమలలో గోవింద నామావళి బోర్డులు కనిపించడం లేదు. మాడ వీధుల్లో భక్తులు పాదరక్షలతో తిరుగుతున్నారు.' అని ఓ భక్తుడు అడిగారు. మీ సూచనలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు.

# ఎన్ ఎస్ ఏయూలో దారుణం

● విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేసిన అధ్యాపకుడు
● కీచక అధ్యాపకుడును సస్పెండ్ చేసిన వర్సిటీ అధికారులు



తిరుమల, మేజర్ న్యూస్, డిసెంబర్ 06 : తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీ మరో మారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో వర్సిటీలోని వసతి గృహాలల్లో విద్యార్థులు గంజాయి సేవించడం. పలువురు విద్యార్థులు వర్సిటీ నుంచి అదృశ్యమవడం వంటి సంఘటనలు మరువకముందే మరో హృదయ వీచారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒడిశాకు రాష్ట్రానికి చెందిన యూజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థినిని ఆ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మణ కుమార్ లైంగిక వేధింపులకు గురిచేసి మాయ మాటలు చెప్పి లోబరుచుకున్నారు. ఆ విద్యార్థినిపై కన్ను వేసిన మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ సదరు విద్యార్థినితో ఏకాంతంగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ దృశ్యాలను సెల్ ఫోన్ లో రికార్డు చేశారు. దీంతో కీచక అధ్యాపకుడి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విద్యార్థినిని లైంగికంగా వేధించి ప్రెగ్నెన్సీ చేసిన డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పై విద్యార్థిని వీసీకి ఫిర్యాదు చేసింది.

లిప్రత్యేక కమిటీతో విచారణ జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగిన ఘటనపై వీసీ, రిజిస్ట్రార్ స్పందించి ప్రత్యేక విచారణ కమిటీని నియమించారు. విద్యార్థిని తల్లిదండ్రులతోనూ. కీచక అధ్యాపకుడుతోనూ పలు మార్లు చర్చించారు. వర్సిటీలో పరిస్థితి దారుణంగా ఉందని తమ కుమార్తెకు టీసీ ఇస్తే వెళ్లిపోతామని, కీచక పర్వానికి పాల్పడిన అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని కమిటీకి విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులు వీసీకి, విచారణ కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో సదరు విద్యార్థికి వర్సిటీ అధికారులు టీసీ ఇచ్చి వర్సిటీ నుంచి పంపివేశారు. కీచక అధ్యాపకుడు డాక్టర్ లక్ష్మణ్ కుమార్ ను సస్పెండ్ చేశారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన యూనివర్సిటీ స్టాఫ్ కు చుక్కెదురైంది. బాధిత విద్యార్థి నీ పిర్యాదు చేయాలని లేనిపక్షంలో ఫిర్యాదు స్వీకరించలేమని పోలీసులు చెప్పినట్లు వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. బాధిత విద్యార్థినిని తల్లిదండ్రులు తమ స్వరాష్ట్రం ఒరిస్సాకు తీసుకెళ్లిపోయారు. ఫిర్యాదు చేసేందుకు విద్యార్థి తల్లిదండ్రులు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.

# పేదల వైద్యానికి కూటమి పెద్ద పీట

● గ్రామగ్రామాలకు ప్రభుత్వ వైద్య సేవలు
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి: పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. చిలకలూరిపేట లోని క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎంఆర్ఎఫ్ కింద కోట్లాది రూపాయిలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందని అన్నారు. దీంతో సామాన్యులు కూడా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. దీనితో పాటు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మారుమూల చిన్న గ్రామాలలోనూ సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థనూ గత వైసీపీ పాలకులు భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. లిమంత్రికి పుష్పగుచ్ఛాలు ఇచ్చిన విద్యార్థినులు....లి అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు వేలాది సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా అందిస్తున్న మంత్రి గొట్టిపాటికి విద్యార్థుల సర్ ప్రైజ్ ఇచ్చారు.

# భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు

● దసరా ఉత్సవాల మాదిరిగానే అన్ని శాఖలు : పరిశీలించిన కమిషనర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విజయవాడలో ఈనెల 11 నుండి 15 వరకు జరగనున్న జగన్మాత శ్రీకనక దుర్గమ్మ వారి భవాని దీక్షా విరమణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ఆయన దేవస్థానం అధికారులు, ధర్మకర్తలు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి భవాని దీక్షా విరమణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. మార్గశిరమాసంలో విజయవాడకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచడం కోసం పూర్తి ప్రణాళికతో ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండేలా, దీక్షా ప్రారంభం 48 గంటల ముందు భక్తుల కోసం అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. దసరా ఉత్సవాల మాదిరిగే విధంగా, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో భవాని దీక్షలు విజయవంతం కావాలని కమిషనర్ రామచంద్ర మోహన్ కోరారు. భక్తులు పూర్తి సంతృప్తితో దీక్షవిరమణ చేయగలిగే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. లడ్డు ప్రసాదం, అన్నప్రసాదం, త్రాగునీరు వంటి వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్నానఘాట్లు, కేశ ఖండనశాలల్లో ప్రత్యేక సిబ్బందికి విధులు కేటాయించి భక్తులకు సౌకర్యం కల్పించబడుతున్నట్లు ఆయన తెలిపారు. లడ్డు ప్రసాదం మూడు కేంద్రాల్లో తయారుచేయబడుతూ, భక్తులకు దసరా ఉత్సవాల మాదిరిగే విధంగా అందుబాటులో ఉంచుతామని చెప్పారు. దీక్షవిరమణ సమయంలో భక్తుల సంతృప్తిని పెంచేందుకు దేవదాయశాఖ నుండి డిప్యూటేషన్లు, సిబ్బందిని కేటాయిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ తదితరుల సమన్వయంతో దేవస్థాన యంత్రాంగం ఈ ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నూతన లడ్డు పోటు కేంద్రాలు, అన్నప్రసాద కేంద్రాల ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయాలని కమిషనర్ ప్రత్యేకంగా సూచించారు. భక్తులకు దసరా ఉత్సవాల మాదిరిగే విధంగా అందుబాటులో ఉంచుతామని చెప్పారు. దీక్షవిరమణ సమయంలో భక్తుల సంతృప్తిని పెంచేందుకు దేవదాయశాఖ నుండి డిప్యూటేషన్లు, సిబ్బందిని కేటాయిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు మెట్ల మార్గంలో శివాలయం వైపు నుండి క్యూ లైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ చీఫ్ ఇంజినీర్ శేఖర్, ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులు కెవిఎస్ ఆర్ కోటేశ్వరరావు, బి. రాంబాబు,పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ తదితరుల సమన్వయంతో దేవస్థాన యంత్రాంగం ఈ ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమ అవసరాలకు

# విద్యార్థులను సిద్ధం చేయాలి

● మ్యానుఫాక్చరింగ్ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు
● ఎంపీ లావు కృష్ణ దేవరాయలు
● గ్లోబల్ టీపీఓ అండ్ హెచ్ ఆర్ లీడర్ షిప్ ఎక్సలెన్స్ సమిట్ 2025




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పరిశ్రమ అవసరాలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఎంపీ లావు కృష్ణ దేవరాయలు తెలిపారు. 'తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్తో కలిసి గ్లోబల్ టీపీఓ హెచ్ఆర్ లీడర్షిప్ ఎక్సలెన్స్ సమిట్ 2025ను మాధాపూర్లోని టీ-హబ్లో రెండో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాస్కామ్ 2000, 2002, 2004 రిపోర్టులు విడుదల చేసినప్పుడు మీ విద్యార్థులు ఈ ఉద్యోగాలను నిర్వహించడానికి ఇంకా పూర్తి సిద్ధంగా లేరని చెప్పిందన్నారు. అందుకే మార్పు చాలా వేగంగా జరగాలన్నారు. నాలుగైదేళ్ల తర్వాత మన విద్యార్థులు సిద్ధం కావచ్చు, కానీ వచ్చే ఏడాది పరిస్థితి ఏమిటి?, మరో ఒకట్రెండు ఏళ్లలో ఆ మార్పునకు తగినట్లు తయారవుతారా? లేదా? అన్నదే మన ముందున్న ప్రధాన సవాలు అన్నారు. ఐదారేళ్ల తర్వాత విద్యార్థులకు గానీ, పరిశ్రమలకు గానీ చెప్పాల్సిన అవసరం ఉండదన్నారు. అప్పటికి వారంతట వారే సిద్ధమవుతారన్నారు.

# సంక్షోభంలో ఇండిగో




## నిబంధనలు పాటించనందునే ఇబ్బందులు

## ఇతర విమాన సంస్థల కంటే ఇండిగోకే ఎందుకని నిలదీతలు

## విమానాశ్రయాలలో ప్రయాణికుల పడిగాపులు

**దేశంలోని అగ్రగామి విమానయనా సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్ రోజూ వందల విమానాలను రద్దు చేస్తోంది. దీంతో వేలాది మంది ప్రయాణికులపై ప్రభావం పడుతోంది. పర్యాటకులతో పాటు వ్యాపార, వ్యక్తిగత, వైద్య విద్య అవసరాల కోసం వెళ్లే వారికి అనూహ్యమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అమలులోకి తీసుకొచ్చిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ రూల్స్ పాటించకపోవడం కారణంగానే ఇండిగో సర్వీసులు పెద్ద ఎత్తున రద్దవుతున్నట్లు తెలుస్తోంది. దేశంలోని ఇతర విమాన సంస్థల కంటే ఇండిగోకే ఎందుకు ఈ సమస్య తలెత్తింది? అనేది ఇప్పుడు ప్రయాణికులు అడుగుతున్న ప్రశ్నం. మరి దానికి సమాధానం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

రెండొందలు కాదు.. ఏకంగా 1600లకు పైగా ఫ్లైట్స్ క్యాన్సిల్ అయ్యాయ్. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాచి..కాచి.. ఫ్లైట్ టేకాఫ్ అవుతుందేమోనని చూసి.. చూసి.. తీరా ఫ్లైట్ క్యాన్సిల్ అయ్యాక.. తిట్టుకుంటూ ఇంటిబాట పట్టేశారు. ఇదంతా.. ఇండియాలోనే ది బెస్ట్ అనుకున్న ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో తలెత్తిన సమస్య. అసలు.. ఇండిగోకు ఏమైంది? ఒక్కసారిగా ఇంత సంక్షోభం ఎందుకొచ్చింది? ఇన్ని సర్వీసులు ఎందుకు రద్దయ్యాయ్? ప్రస్తుతం ఇండిగో వద్ద 417 విమానాలు ఉండగా రోజువారీగా 2200 సర్వీసు సేవలందిస్తోంది. దేశీయంగా 90, అందర్జాతీయంగా 40 ప్రాంతాలకు విమానాలు నడుపుతోంది. పరిమిత సంఖ్యలో ఉన్న సిబ్బంది, పైలెట్లతోనే ఇండిగో పెద్ద సంఖ్యలో విమాన సర్వీసులు నిర్వహిస్తోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. సిబ్బంది, విమానాల సద్వినియోగం, తక్కువ ధరకే ప్రయాణం కల్పించేందుకు రాత్రిపూట సర్వీసులూ అధికంగానే నడిపిస్తోంది. దేశీయ విమాన ప్రయాణికుల్లో 63 శాతం వాటా కలిగి ఉండడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని విమానాలు రద్దయినా గందరగోళం ఏర్పడుతుంది. అలాంటిది వందల విమానాలు అంటే అది తీవ్రమైన సమస్యకు దారితీస్తుంది.

**ఇండియా వైడ్ ఇండిగో కౌంటర్లలో గందరగోళం :** దేశవ్యాప్తంగా.. అన్ని ఎయిర్‌పోర్టుల్లోని ఇండిగో కౌంటర్ల దగ్గర కోపతాపాలు కనిపిస్తున్నాయ్. ఇండిగో సంస్థపై.. విమాన ప్రయాణికులు ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. ఫ్లైట్ ఎప్పుడొస్తుంది.. ఇప్పుడెందుకు క్యాన్సిల్ చేశారు? మరో ఫ్లైట్ ఏమైనా ఏర్పాటు చేస్తారా? లాంటి ప్రశ్నలతో పాటు మరెన్నో అభ్యర్థనలు వినిపిస్తున్నాయ్. మొత్తంగా.. ఇండియా వైడ్ ఇండిగో కౌంటర్లలో.. గందరగోళం నెలకొంది. ఫ్లైట్ ప్యాసింజర్లంతా.. సోషల్ మీడియా ద్వారా తమ అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. అయితే.. ఇదేదో సాధారణ ఎయిర్‌లైన్స్ సంస్థలో తలెత్తిన సంక్షోభమైతే.. ఇంత చర్చ అవసరం లేదు. కానీ.. ఇండియాలో విమాన ప్రయాణాలకు పర్యాయపదంగా మారి.. ఇండిగో స్టాండర్డ్ టైమ్ అంటూ సగర్వంగా చెప్పుకునే ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఇప్పుడు సమస్య తలెత్తింది. కొన్ని వారాలుగా.. ఇండిగో తీవ్రమైన ఆపరేషనల్ సంక్షోభంలో చిక్కుకుంది. వందలు, వేల సంఖ్యలో విమానాలు రద్దవడం, ఆలస్యమవడం.. దేశంలోని అన్ని ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులకు చేదు అనుభవాన్ని మిగులుస్తోంది. ఎంతోమంది టైమ్ వేస్ట్ చేస్తోంది.

**48 గంటల్లో పరిస్థితి సాధారణ స్థితికి తెస్తామన్న ఇండిగో :** తమ ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు దారుణంగా దెబ్బతిన్నాయని ఇండిగో కూడా అంగీకరించింది. వింటర్ సీజన్ షెడ్యూల్ మార్పులు, వాతావరణం, టెక్నికల్ లోపాలే.. దీనికి కారణమని ప్రకటించింది. కొత్త %ఖీణు%ు నిబంధనలతో.. పైలట్ల కొరత తీవ్రమైందని, షెడ్యూల్ సర్దుబాట్లు చేస్తూ.. ఫ్లైట్ సర్వీసెస్‌ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. 48 గంటల్లో పరిస్థితి సాధారణ స్థితికి తేవడమే లక్ష్యమని ఇండిగో ప్రకటించింది. పైలట్లకు వీక్లీ రెస్ట్ అవర్స్ పెంచడం, రాత్రిపూట ల్యాండింగ్స్‌ని పరిమితం చేయడం లాంటి కొత్త రూల్స్.. ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు.. ఫ్లైట్ల రాకపోకల్లో అంత రాయంపై.. ఇండిగోని డీజీసీఏ వివరణ కోరింది. విమాన సర్వీసుల్లో అంతరాయానికి కారణమేంటో తెలపాలని ఆదేశించింది. ఫ్లైట్ సర్వీస్‌లను యధాతథంగా కొనసాగించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని తెలిపింది. ఇక.. విమాన సర్వీసుల్లో తలెత్తిన సమస్యలతో.. ఇండిగో షేర్లు భారీగా పతనమయ్యాయ్. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర వరుసగా రెండో రోజు భారీగా పతనమైంది. వరుసగా విమానాలు రద్దు చేస్తుండటంతో.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇండిగో షేర్లు 3 శాతానికి పైగా పడిపోయాయి. గత ఐదు రోజుల్లో ఇండిగో స్టాక్ వ్యాల్యూ.. దాదాపు 6 శాతం పతనమైనట్లు రిపోర్టులు చెబుతున్నాయ్.

**రోజూ 2300 దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు..** ఇండిగో ప్రతిరోజూ.. 2300 దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను నడుపుతోంది. ఇండిగో అంటే.. ఇండియాలోనే బెస్ట్ ఎయిర్‌లైన్స్ సర్వీస్ అనే పేరుంది. కానీ.. ఇప్పుడు ఊహించని సవాళ్లు.. ఇండిగో నెట్‌వర్క్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయ్. ఈ గందరగోళానికి.. అసాధారణమైన లీన్ స్టాఫ్ స్ట్రాటజీ, ఎయిర్‌లైన్స్ రిక్రూట్‌మెంట్ ఆగిపోవడమే కారణమని.. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పైలట్స్ చెబుతోంది. 2024 జనవరిలోనే.. డీజీసీఏ సవరించిన ఎఫ్‌డిటిఎల్ నిబంధనలను జారీ చేసింది. ఈ విషయం.. ఇండిగోతో సహా అన్ని ఎయిర్‌లైన్స్ సంస్థలకు తెలుసు.వాటిని.. దశలవారీగా అమలు చేసే ప్రక్రియ..ఈ సంవత్సరం చివర్లో మొదలైంది. దాంతో.. చాలా ఎయిర్‌లైన్స్ సంస్థలు ఆలస్యంగా సన్నాహాలు ప్రారంభించాయ్. అవసరమైన విధంగా.. కనీసం 15రోజుల ముందుగానే సిబ్బంది షెడ్యూల్ ఫిక్స్ చేయడంలో విఫలమయ్యాయ్. ఈ కొత్త రూల్స్.. పైలట్ల అలసటని పరిష్కరించేందుకు, విశ్రాంతి సమయాన్ని పెంచాలని సూచిస్తున్నాయ్. అయినప్పటికీ.. ఫ్లైట్ సర్వీసెస్‌ని తగిన విధంగా షెడ్యూల్ చేయడంలో ఇండిగో ఫెయిలైంది. ఇండిగో స్టాండర్డ్ టైమ్ అని చెప్పుకునే సంస్థ.. ఇంత దారుణంగా ఎలా దెబ్బతింది? ప్రయాణికులు, ఫ్లైట్ సిబ్బందికి సంబంధించిన కొత్త రూల్స్.. అన్ని ఎయిర్‌లైన్స్ సంస్థలకు ఒకేసారి అమల్లోకి వచ్చాయి. అయినా.. ఇండిగో మాత్రమే ఇంత తీవ్రంగా ఎందుకు దెబ్బతింది? ఎక్కడ ఫెయిలైంది? విమాన సర్వీసుల విషయంలో ఇంత గందరగోళానికి కారణమేంటి? ఇండిగోపై పడిన ఎఫెక్ట్‌తో.. డీజీసీఏ మళ్లీ రూల్స్ మార్చాలా?

**దేశవ్యాప్తంగా అన్ని ఎయిర్ పోర్టులో గందరగోళం :** భారత విమానయాన రంగంలో.. అత్యంత విశ్వసనీయమైన ఎయిర్‌లైన్స్‌లో ఒకటిగా పేరున్న ఇండిగోలో తలెత్తిన సంక్షోభం.. దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. వందల సంఖ్యలో విమానాలు రద్దవడం.. ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. దేశవ్యాప్తంగా అన్ని ఎయిర్‌పోర్టుల్లో గందరగోళం సృష్టించిన ఈ పరిస్థితికి అనేక కారణాలున్నాయ్. ఇందులో.. ఇండిగో వైఫల్యమే ప్రధానంగా కనిపిస్తుంది. ఈ భారీ అంతరాయానికి ముఖ్యమైన కారణం.. ఇండిగోలో ఉన్న సిబ్బంది కొరత, కొత్త ఫ్లైట్ డ్యూటీ లిమిటేషన్ రూల్స్ అమల్లోకి రావడమేననే చర్చ గట్టిగా వినిపిస్తోంది. 2024 జనవరిలోనే.. డీజీసీఏ.. ప్యాసింజర్ విమానాల నిబంధనల్లో భారీ మార్పులు తీసుకొచ్చింది. ప్రయాణికుల భద్రతని పెంచేందుకు, పైలట్లు, విమానాల్లో పనిచేసే సిబ్బందికి తగినంత విశ్రాంతిని అందించేలా కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. సరికొత్త %ఖీణు%ు నిబంధనలు.. ఈ ఏడాది నవంబర్ ఒకటో తేదీ నుంచే పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చాయ్. దాంతో.. చాలా మంది సిబ్బంది ఎయిర్‌లైన్స్ సంస్థ ఫిక్స్ చేసిన మునుపటి షెడ్యూల్స్ ప్రకారం విధుల్లో ఉ ండలేకపోయారు. ఫలితంగా.. రోస్టర్ గందరగోళం, విమానాల రద్దు, ఆలస్యం లాంటివి తలెత్తాయ్.




**పైలట్‌లు, క్యాబిన్ సిబ్బందికి పెరిగిన విశ్రాంతి సమయం:** కొత్త ఎఫ్‌డిటిఎల్ రూల్స్ ప్రకారం.. పైలట్‌లు, క్యాబిన్ సిబ్బందికి వారంలో అందించే విశ్రాంతి సమయం పెరిగింది. గతంలో వారానికి 36 గంటలు విశ్రాంతి ఉంటే.. ఇప్పుడది వారానికి 48 గంటలు చే శా రు. నైట్ డ్యూటీ విండోని గంట పొడిగించారు. గతంలో అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ఉంటే.. దానిని 6 గంటలకు పెంచారు. అంతేకాదు.. రాత్రివేళల్లో అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 6 వరకు పైలట్‌లు చేసే ల్యాండింగ్‌ల సంఖ్యపై పరిమితి విధించారు. అంతకుముందు 6 సార్లు నైట్ ల్యాండింగ్స్ చేసేవారు. ఇప్పుడు దానిని రెండుకు తగ్గించారు. ఇక.. ఒక రోజులో ఫ్లైట్ డ్యూటీ అవర్స్‌ని 10 గంటలకు పరిమితం చేశారు. గతంలో.. నైట్ డ్యూటీ తర్వాత విశ్రాంతి కనీసం 10 గంటలుంటే.. ఇప్పుడది 12 గంటలకు పెంచారు. ఇలాంటి కఠినమైన నిబంధనలకు అనుగుణంగా.. తమ భారీ నెట్‌వర్క్ షెడ్యూల్‌ని, సిబ్బంది రోస్టర్‌ని.. సకాలంలో మార్చుకోవడంలో ఇండిగో విఫలమైంది.

**తక్కువ సిబ్బంది విధానం మరో కారణమనే ఆరోపణ..** మరోవైపు.. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పైలట్స్ సంస్థ కూడా.. ఈ సంక్షోభానికి ఇండిగో దీర్ఘకాలంగా అనుసరిస్తున్న తక్కువ సిబ్బంది విధానమే కారణమని ఆరోపిస్తున్నాయి. కొత్త %ఖీణు%ు నిబంధనలు అమల్లోకి వస్తాయని.. రెండేళ్ల ముందే తెలిసినా, ఇండిగో అదనపు పైలట్లను నియమించుకోలేదు. సిబ్బంది కొరతని సరిచేయడానికి సరైన ప్రణాళికను సిద్ధం చేసుకోలేదని.. పైలట్ల సంఘాలు చెబుతున్నాయ్. సంస్థ ఓ వైపు భారీ లాభాలు ఆర్జిస్తున్నా.. సిబ్బంది వేతనాలు పెంచకపోవడం, సెలవులు రద్దు చేసుకోమని కోరడం లాంటి చర్యలన్నీ.. ఇండిగోలో పనిచేసే వారిలో నైరాశ్యాన్ని పెంచాయ్. ఇండిగో అనుసరించిన లీన్ మ్యాన్ పవర్ స్ట్రాటజీ.. సమస్యని మరింత పెంచింది. మరోవైపు.. ప్రధాన ఎయిర్‌పోర్టుల్లోని చెక్-ఇన్ వ్యవస్థల్లో తలెత్తిన టెక్నికల్ లోపాలు, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ సమస్యలు విమానాలు ఆలస్యమవడానికి, రద్దవడానికి కారణమయ్యాయ్.

**ప్రతికూల వాతావరణం, పొగమంచుతో షెడ్యూల్‌పై ప్రభావం:** శీతాకాలం కావడంతో.. కొన్ని ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణం, తీవ్రమైన పొగమంచు లాంటివి షెడ్యూల్‌ని ప్రభావితం చేశాయ్. కొన్నిసార్లు.. ఏటీసీ వ్యవస్థలో లోపాలు కూడా విమానాలు రద్దవడానికి కారణమైంది. ఫలితంగా.. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు తలెత్తాయ్. చాలా మంది ప్యాసింజర్లు.. తమ విమానం రద్దయిన విషయం తెలియకపోవడంతో.. విమానాశ్రయాల్లో గందరగోళం, సిబ్బందితో వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. అయితే.. ఫ్లైట్ క్యాన్సిల్ అయిన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమానాల్లో ఏర్పాట్లు, రీఫండ్‌లు అందిస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఇండిగో సర్వీసుల్లో తలెత్తిన అంతరాయంతో.. ఆన్ టైమ్ పర్ఫార్మెన్స్ అనే విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం పడింది. ఇండిగో క్రైసిస్ కేవలం టెక్నికల్, వాతావరణ సమస్యలు మాత్రమే కాదు. డీజీసీఏ కొత్తగా తీసుకొచ్చిన భద్రతా నిబం ధనలకు అనుగుణంగా.. తమ ఆపరేషన్స్‌ని సరిచేసుకోవడంలో తలెత్తిన లోపాల కారణంగానే ఇదంతా జరిగింది. ఈ సంక్షోభం ఇండిగోకు మాత్రమే కాదు.. భారతీయ విమానయాన రంగానికి కూడా ఓ పెద్ద సవాల్‌గా మారింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా విమాన పైలెట్లు, సిబ్బందికి తగినంత విశ్రాంతి ఇవ్వాలని డీజీసీఏ రూల్స్ సారాంశం. అయితే, ఇందుకు తగినట్లుగా సిబ్బంది, పైలెట్లను ఇండిగో సమకూర్చుకోకుండా ఇబ్బందుల్లో పడింది. కొంతకాలంగా ఈ కంపెనీ అధిక సంఖ్యలో పైలెట్లు, సిబ్బంది నియమాకాలను చేపట్టలేదు. ఇప్పుడికప్పుడు నియామకాలు అంటే సాధ్యం కాదు. ఇతర విమాన కంపెనీలు పరిమిత సంఖ్యలోనే విమానాలు నడుపుతున్న క్రమంలో ఈజీగా రూల్స్ పాటించగలుగుతున్నాయి.డీజీసీఏ 2024 జనవరిలో కొత్త ఎఫ్‌డీటీఎల్ రూల్స్ జారీ చేసింది. తొలిదశ రూల్స్ 2025 జులై నుంచి అమలులోకి తెచ్చింది. రెండో దశ రూల్స్ నవంబర్ 1 నుంచి అమలులోకి తెచ్చారు. ఈ రూల్స్ ప్రధానంగా సిబ్బంది, పైలెట్లు అలసిపోకుండా విశ్రాంతి ఇవ్వడం, రాత్రి డ్యూటీలకు సంబంధించినవి ఉన్నాయి. పైలెట్లు, సిబ్బంది వారాంతపు విశ్రాంతి 36 గంటల నుంచి 48 గంటలకు పెంచారు. రాత్రి ల్యాండింగ్ పరిమిత్నిలు వారానికి ఆరు నుంచి రెండుకు కుదించారు. అర్ధరాత్రి నుంచి ఉదయం 6 వరకూ సమయాన్ని రాత్రి గంటగా నిర్వచించారు. పైలెట్లకు వరుసగా రెండు రాత్రి డ్యూటీలు మాత్రమే వేయాలని రూల్ ఉంది. విమానాలు భారీగా రద్దు కావడంతో ప్రయాణికుల ఇబ్బందులను తీర్చేందుకు డీజీసీఏ తాత్కాలికంగా కొన్ని దిద్దుబాటు చర్యలను చేపట్టింది. ఎఫ్‌డీటీఎల్ రూల్స్‌లో వారాంతపు విశ్రాంతికి సెలవు ప్రత్యామ్నాయం కాదు అనే రూల్ వాయిదా వేసింది. రాత్రి డ్యూటీ రూల్స్ సైతం సవరించింది. పండగలు, వివాహాలు, శీతాకాల రద్దీ కారణంగా విమాన ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది, పైలెట్ అసోసియేషన్లు, విమానయాన సంస్థలు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. మరోవైపు.. ఇండిగో సంస్థ కొత్త ఎఫ్‌డీటీఎల్ రూల్స్ పూర్తిగా పాటించాలంటో అదనంగా కానీసం 500 మంది కొత్త పైలెట్లను నియమించుకోవాల్సి ఉంటుందని అంచనా. దానికి తగినట్లుగానే కేబిన్ సిబ్బందినీ తీసుకోవాల్సి ఉంటుంది. అది కూడా వీలైనంత తక్కువ సమయంలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

విమాన సర్వీసులకు ఆటంకం నేపథ్యంలో.. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాస్తున్నారు. సరైన పరిస్థితి తెలియక ఆపసోపాలు పడుతున్నారు. దాదాపు 3 రోజులు గడిచినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇక ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లే అన్ని దేశీయ ఇండిగో సర్వీసులు రద్దయ్యాయి. ఇవాళ అర్ధరాత్రి వరకు ఇది కొనసాగుతుందని తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10 వరకు కూడా ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు.

**బి,వి, రమణ 94407 40015**

### దేశంలోనే అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగో

నిజానికి.. దేశంలో అప్పుడప్పుడు రకరకాల కారణాలతో ఫ్లైట్స్ క్యాన్సిల్ అవుతుంటాయ్. ఇదేమంత పెద్ద విషయం కాదు. ఆ ఫ్లైట్ సర్వీస్ కాకపోతే.. మరో ఫ్లైట్‌ని రెడీ చేసి పంపడమో.. టికెట్ డబ్బులు వెనక్కి ఇచ్చేయడమో జరుగుతుంది. అయితే.. దేశంలోనే అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగోలో వచ్చినపడిన అంతరాయం కొద్దిరోజులుగా విమాన సర్వీసులు, అందులో ప్రయాణించే వారిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దేశవ్యాప్తంగా.. భారీ సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో.. వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు లాంటి ప్రధాన నగరాల్లో.. ఇండిగో సర్వీసులు స్తంభించిపోయాయ్. దాంతో.. ప్రయాణికుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

### 4 రోజుల్లో వందలాది విమాన సర్వీసులు రద్దు



గడిచిన 4 రోజుల్లో వందలాది విమాన సర్వీసులు రద్దయ్యాయ్. గత 48 గంటల్లో, 300కి పైగా విమానాలు రద్దు చేశారు. ఈ క్రైసిస్ మొదలయ్యాక.. ఒక్క నవంబర్‌లోనే 1232 విమాన సర్వీసులను రద్దు చేశారు. వీటిలో 755 ఫ్లైట్స్.. సిబ్బంది కొరత, ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ వల్ల రద్దయ్యాయి. 258 సర్వీసులు ఎయిర్‌స్పేస్ పరిమితులతో క్యాన్సిల్ చేశారు. 92 విమానాలు.. ఏటీసీ వ్యవస్థ వైఫల్యంతో రద్దయ్యాయి. దేశవ్యాప్తంగా ఇండిగో సర్వీసులు 35 శాతానికి పడిపోయాయి. అక్టోబర్‌లో 84 శాతంగా ఉన్న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు.. ఇప్పుడు 68 శాతానికి పడిపోయింది.

### ఇండిగో ఏం చెబుతోంది




ఇండిగో నెట్‌వర్క్ పరిధిలో అంతరాయుల ఏర్పాడుతున్న విషయంపై ఇండిగో కీలక ప్రకటన చేసింది. వినియోగదారులకు క్షమాపణలు చెప్పింది. "అంతరాయాన్ని అరికట్టడానికి, పరిస్థితిని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రకటించిన సర్వీస్‌లను రీ షెడ్యూల్ చేస్తున్నాం. సర్వీస్‌లను సర్దుబాటు చేస్తున్నాం. ఈ చర్యలు రాబోయే 48 గంటలపాటు అమలులో ఉంటాయి. కార్యకలాపాలను సాధారణీకరించడానికి, నెట్‌వర్క్ అంతటా పరిస్థితి చక్కదిద్దేందుకు సమయం పడుతుంది" అని ఎయిర్‌లైన్ ప్రకటించింది. ప్రస్తుతం పరిస్థితి గందరగోళంలో ఉన్నందున ప్రయాణికుల సౌకర్యం కోసం తమ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటుందని వెల్లడించింది.

# భారత్ విజయం

**• ఎస్ఎస్‌వి జైస్వాల్ సెంచరీ • కోహ్లీ -65 ,రోహిత్ -75**






సౌతాఫ్రికాతో మూడో వన్డేలో భారత బౌలర్లు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ప్రత్యర్థి జట్టును 270 పరుగులకు పరిమితం చేశారు. మూడు వన్డేల సిరీస్లో భాగంగా రాంచిలో టీమిండియా.. రాయ్పూర్లో సౌతాఫ్రికా గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య శనివారం నాటి మూడో వన్డే ద్వారా సిరీస్ ఫలితం తేలనుంది. విశాఖపట్నం వేదికగా టాస్ గెలిచిన భారత జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఫలితంగా తొలుత బ్యాటింగ్కు దిగిన ప్రొటిస్ జట్టుకు భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఆదిలోనే షాకిచ్చాడు. టీమిండియా బౌలింగ్ అటాక్ను ఆరంభించిన ఈ లెఫ్టార్మ్ బౌలర్.. ఐదో బంతికే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (0)ను పెవిలియన్కు పంపాడు. అయితే, మరో ఓపెనర్ క్వింటన్ డికాక్, వన్డౌన్ బ్యాటర్, కెప్టెన్ టెంబా బవుమాతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు.

శతక్కొట్టిన డికాక్ ఈ క్రమంలో డికాక్ సెంచరీ (89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సులు- 106 పరుగులు) పూర్తి చేసుకుని జోరు కనబరచగా ప్రసిద్ కృష్ణ అతడిని బౌల్డ్ చేశాడు. మరోవైపు.. బవుమా అర్ధ శతకం దిశగా సాగుతున్న వేళ.. రవీంద్ర జడేజా బౌలింగ్లో విరాట్ కోహ్లి కి క్యాచ్ ఇచ్చి 48 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద నిష్క్రమించాడు.

మార్క్రమ్ విఫలం మిగతా వారిలో మాథ్యూ బ్రీట్జ్కే (24), డెవాల్డ్ బ్రెవిస్ (29) మాత్రమే చెప్పుకోగదగ్గ స్కోర్లు చేశారు. ప్రధాన బ్యాటర్లలో ఐడెన్ మార్క్రమ్ (1) దారుణంగా విఫలం కాగా.. ఆల్రౌండర్లలో మార్కో యాన్సెన్ (17), కార్బిన్ బాష్ (9) తేలిపోయారు. లుంగి ఎంగిడి ఒక్క పరుగుకే అవుట్ కాగా.. ఆఖర్లో కేశవ్ మహరాజ్ మెరుగైన (20 నాటౌట్) బ్యాటింగ్తో అలరించాడు. ప్రసిద్ బౌలింగ్ ఒట్నీల్ బార్ట్మన్ పదో వికెట్గా వెనుదిరగడంతో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ముగిసిపోయింది.

చెరో నాలుగు పంచుకున్న ప్రసిద్, కుల్దీప్ ఈ క్రమంలో 47.5 ఓవర్లలో సౌతాఫ్రికా 270 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో పేసర్ ప్రసిద్ కృష్ణ డికాక్, బ్రీట్జ్కే, మార్క్రమ్ రూపంలో మూడు కీలక వికెట్లు కూల్చడంతో పాటు బార్ట్మన్ను అవుట్ చేశాడు. మరోవైపు.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బ్రెవిస్, యాన్సెన్. బాష్, ఎంగిడిలను పెవిలియన్కు పంపాడు. మిగిలిన వారిలో అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ దక్కించుకున్నారు.





# విండీస్ మహా ఎస్కేప్



శనివారం క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్లో న్యూజిలాండ్తో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లోని మొదటి మ్యాచ్లో వెస్టిండీస్ టెస్టులో అత్యుత్తమ ఎస్కేప్లలో ఒకటిగా నిలిచింది. కరేబియన్ జట్టు 4వ రోజు మరియు 5వ రోజు రెండు రోజుల్లో 163.3 ఓవర్లు బ్యాటింగ్ చేయడానికి మారథాన్ ప్రయత్నం చేసింది. ఒక దశలో కూడా, వారు 531 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించగలిగే స్థితిలో ఉన్నారు, కానీ చివరి గంటల్లో జాగ్రత్తగా వ్యవహరించడం వల్ల వారు తమ విధానాన్ని మార్చుకున్నారు, డ్రాను దృష్టిలో ఉంచుకున్నారు. మొదటి ఇన్నింగ్స్లో 75.4 ఓవర్లలో బ్యాటింగ్ చేసిన తర్వాత 167 పరుగుల స్వల్పకే ఆలౌట్ అయిన తర్వాత పర్యాటక జట్టు తిరిగి వచ్చింది.తక్కువ స్కోరుకే ఆలౌట్ కావడంతో, వెస్టిండీస్ 64 పరుగుల వెనుకబడి ఉంది. ఆ తర్వాత ఆతిథ్య జట్టు రెండవ ఇన్నింగ్స్లో 466/8 స్కోరు చేసి, వెస్టిండీస్కు 531 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించింది. రెండో ఇన్నింగ్స్లో 72/4తో ఆస్ట్రేలియా జట్టు ఇబ్బందికరమైన స్థితిలో ఉంది, మరియు న్యూజిలాండ్ భారీ విజయం వైపు పయనిస్తున్నట్లు అనిపించింది. కానీ షాయ్ హోప్, జస్టిన్ గ్రీవ్స్ మరియు కెమర్ రోచ్ ల సమిష్టి కృషి కథను తిప్పికొట్టింది మరియు వెస్టిండీస్ జట్టు డ్రాను కాపాడగలిగింది. షాయ్ హోప్ 234 బంతుల్లో 140 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. జస్టిన్ గ్రీవ్స్ 388 బంతుల్లో 202 పరుగులతో అజేయంగా నిలిచాడు. కీమర్ రోచ్ 233 బంతుల్లో 58 పరుగులు చేసి తన తొలి టెస్ట్ అర్ధశతకం సాధించాడు. అలాగే, చివరి రెండు రోజుల్లో అనేక రికార్డులు బద్దలయ్యాయి.457/6 అనేది ఐదు రోజుల టెస్ట్లో ఏ జట్టు నమోదు చేసిన అత్యధిక నాల్గవ ఇన్నింగ్స్ స్కోరు. 1939లో దక్షిణాఫ్రికాపై 654/5తో ఇంగ్లాండ్ మాత్రమే ముందుంది, కానీ అది టైమ్లెస్ టెస్ట్లో వచ్చింది.5వ వికెట్ కింద 4వ ఇన్నింగ్స్లో అతి పొడవైన భాగస్వామ్యం గ్రీవ్స్ మరియు రోచ్ మొత్తం 409 బంతులు క్రీజులో నిలిచారు, డ్రా అయిన టెస్ట్లో 4వ ఇన్నింగ్స్లో ఐదవ వికెట్కు అత్యంత పొడవైన భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. నాల్గవ ఇన్నింగ్స్లో డబుల్ సెంచరీ చేసిన నాల్గవ వెస్టిండీస్ బ్యాట్స్మన్ గ్రీవ్స్ ఇప్పుడు తన దేశం తరపున నాల్గవ ఇన్నింగ్స్లో డబుల్ సెంచరీ నమోదు చేసిన నాల్గవ బ్యాట్స్మన్. డ్రా అయిన టెస్ట్లో 4వ ఇన్నింగ్స్లో అతని డబుల్ సెంచరీ ఏకైక అజేయ ప్రయత్నం.200 బంతులకు పైగా ఆడిన మొదటి టెయిల్ఎండర్ (నం.8-11) కెమర్ రోచ్ నాల్గవ ఇన్నింగ్స్లో 200 బంతులకు పైగా ఆడి టెస్ట్ మ్యాచ్ను డ్రా చేసిన మొదటి టెయిల్ఎండర్ (నం.8-11) అయ్యాడు.

# ప్రిన్స్‌దీప్ సేవ్లతో విజయం



చెన్నైలో జరిగిన హాకీ పురుషుల జూనియర్ ప్రపంచ కప్ తమిళనాడు 2025లో జరిగిన హై-ఆక్టేన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో బెల్జియంను 2-2 (4-3 ) తేడాతో ఓడించడానికి ఉత్సాహభరితమైన భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు తమ ధైర్యాన్ని నిలుపుకుంది. ప్రిన్స్దీప్ సింగ్ షూటౌట్లో కొన్ని అద్భుతమైన సేవ్లతో మ్యాచ్ హీరో అయ్యాడు, ఇది అతని కోచ్, భారత సీనియర్ జట్టు మాజీ కస్టోడియన్ శ్రీజేష్ యొక్క దర్శనాలను చూపించింది.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సరిగ్గా అందుకున్నందున, ప్రిన్స్దీప్ నిర్ణీత సమయంలో కూడా చాలా సమర్థవంతంగా వ్యవహరించాడు, బెల్జియంను దూరంగా ఉంచాడు - ముఖ్యంగా మూడవ క్వార్టర్లో వారు వరుసగా లను గెలిచినప్పుడు. "శ్రీజేష్ నుండి చాలా నేర్చుకున్నాను మరియు అతనిని చూస్తూ ఆత్మవిశ్వాసం పెరుగుతోంది, అతని నుండి నేర్చుకుంటున్నాను. ఇది ఒక సంచలనాత్మక మ్యాచ్, మరియు చెన్నైలో ప్రేక్షకుల మద్దతు అద్భుతమైనది" అని ప్రిన్స్దీప్ వ్యక్తం చేశాడు.శారదా నంద్ తివారీ కూడా భారతదేశం యొక్క షూటౌట్లో నిలబడ్డాడు, అతని అసంతృప్త పెనాల్టీ స్ట్రోక్లతో భారతదేశాన్ని వేటలో నిలిపాడు. అతను మూడు గోల్స్ చేయగా, అంకిత్ పాల్ భారత్ తరఫున విజయ గోల్ చేశాడు, ఉత్కంఠభరితమైన షూటౌట్లో స్కోరును 4-3కి తీసుకెళ్లాడు.ఆట ప్రారంభంలో, కెప్టెన్ రోహిత్ 45వ నిమిషంలో బెల్జియం నుండి ఆధిక్యాన్ని లాక్కునే వరకు భారతదేశం ఓపికగా ఉంది, కెప్టెన్ రోహిత్ సంచలనాత్మక డ్రాగ్‌ఫ్లిక్తో గ్రిడ్లాక్ను బద్దలు కొట్టి స్కోరును 1-1తో సమం చేశాడు. బెల్జియం మ్యాచ్ 13వ నిమిషంలో గ్యాస్పార్డ్ కార్నెజ్-మాసంట్ ఫీల్డ్ గోల్ ద్వారా గోల్ చేసింది, వారికి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చి, ఆట ప్రారంభంలోనే భారత్ను వెనుకబడి ఉంచింది. తరువాతి క్వార్టర్లో, బెల్జియం అద్భుతమైన రక్షణాత్మక నిర్మాణాన్ని ప్రదర్శించింది, ఇది భారతదేశం సృష్టించగల ఏ అవకాశాన్ని అయినా అడ్డుకుంది. కానీ మూడవ క్వార్టర్లో భారతదేశం హాఫ్-టైమ్ బ్రేక్ నుండి కొత్త ఉత్సాహంతో తిరిగి వచ్చినప్పుడు అన్ని చర్యలు బయటపడ్డాయి. అదే సమయంలో భారత కస్టోడియన్ ప్రిన్స్దీప్ పూర్తి స్థాయిలో కాల్పులు జరిపాడు, కొన్ని అద్భుతమైన సేవ్లు చేశాడు - దాదాపుగా అతని కోచ్ పిఆర్ శ్రీజేష్ భారతదేశం యొక్క పోస్ట్ను కాపాడే శైలిని గుర్తుచేస్తుంది. 48వ నిమిషంలో, శారదా నంద్ తివారీ తన అద్భుతమైన ప్రదర్శనతో భారత్ను 2-1 ఆధిక్యంలో నిలిపింది. ఈ గోల్ ఎగ్మోర్ స్టేడియం అంతటా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంది. కానీ 59వ నిమిషంలో నాథన్ రోగే ద్వారా బెల్జియం గోల్ చేయడంతో ఆట ఆగలేదు.

# ఎదరికంపై రాణి విజయం



ఆమె నాలుగు బంగారు పతకాల మెరుపు వెనుక 22 ఏళ్ల రాణి కుమారి మరియు ఆమె కుటుంబం యొక్క పట్టుదల మరియు పోరాట కథ ఉంది. అరియారి బ్లాక్లోని హుస్సేనాబాద్ నివాసి అయిన రాణి, మహారాష్ట్రలోని నాందేడ్లో జరిగిన 12వ సీనియర్ నేషనల్ డ్రాగన్ బోట్ ఛాంపియన్షిప్లో నాలుగు బంగారు పతకాలు గెలుచుకున్నందుకు ఆమెను అభినందించడానికి ఆమె ప్రయత్నాలను ఎగతాళి చేసే వ్యక్తులు ఇప్పుడు క్యూలో నిలబడటంతో ఆమె ప్రపంచం చుట్టూ తిరుగుతోంది.రాణి తల్లి మీరా దేవి మరియు తండ్రి రాజేంద్ర చౌదరి తమ కుమార్తె విద్య మరియు అభ్యాసానికి నిధులు సమకూర్చడానికి ధనవంతులైన వడ్డీ వ్యాపారుల నుండి డబ్బు అప్పుగా తీసుకున్నారు. 2019లో నేను గ్రామానికి చెందిన ఒక అమ్మాయితో రగ్బీ ఆడటానికి షేక్పురాలోని కలెక్టరేట్ మైదానానికి వచ్చాను. నేను అనేకసార్లు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నాను. ఈ సమయంలో, నేను కోచ్ పంకజ్ కుమార్ జ్యోతిష్ను కలిశాను, అతను డ్రాగన్ బోటింగ్ తీసుకోవాలని చెప్పాడు," అని ఆమె వెల్లడించింది.తన పాఠశాల విద్య తర్వాత, రాణి తన గ్రాడ్యుయేషన్ కోసం తన ఇంటి నుండి 35 కి.మీ దూరంలో ఉన్న బార్బిఘాలోని ఆర్. లాల్ కళాశాలలో చేరింది. ఆమె ప్రస్తుతం బీహార్ షరీఫ్లోని నలంద కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసిస్తోంది. 2023లో తాను చేపట్టిన డ్రాగన్ బోటింగ్ ప్రయాణం గురించి మాట్లాడుతూ, షేక్పురాలో డ్రాగన్ బోట్ ప్రాక్టీస్ లేదని, తాను మోతీహారికి వెళ్లాల్సి వచ్చిందని రాణి వివరించింది."ఒక గ్రామంలో అలాంటి నిర్ణయం తీసుకోవడం అంత సులభం కాదు. "ఒంటరి అమ్మాయిని ఇంటి నుండి పంపినందుకు నా కుటుంబాన్ని ప్రజలు ఎగతాళి చేశారు" అని ఆమె వివరించింది. ఆమె కష్టపడి పనిచేయడం చూసి, కుటుంబం రాణికి అన్ని విధాలుగా మద్దతు ఇచ్చింది. బీహార్లో మోతీహారికి మాత్రమే డ్రాగన్ బోటింగ్ సౌకర్యాలు ఉన్నాయని రాణి వెల్లడించింది. ఆమె ధైర్యం మరియు అంకితభావం, జట్టు స్ఫూర్తితో కలిసి మహారాష్ట్రలో జరిగిన క్రీడల్లో పదకొండు పతకాలు గెలుచుకుంది. బీహార్ జట్టు ఏడు బంగారు పతకాలు గెలుచుకుంది, వాటిలో రాణి నాలుగు బంగారు పతకాలు గెలుచుకుంది. మహిళల విభాగంలో, రాణి నాలుగు బంగారు పతకాలు, రెండు రజతాలు మరియు రెండు కాంస్య పతకాలు గెలుచుకుంది. శిక్షణా కేంద్రం ఇప్పుడు మోతీహారి నుండి ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్కు తరలించబడిందని, ఆమె ఇప్పుడు అక్కడ శిక్షణ పొందుతోందని ఆమె వెల్లడించింది. వసతి మరియు ఆహారం ప్రతి నెలా దాదాపు రూ. 10,000 ఖర్చవుతుందని, పోటీలకు ఒక నెల ముందుగానే శిక్షణ ప్రారంభమవుతుందని ఆమె వెల్లడించింది.2025 ఆగస్టు 29న క్రీడా దినోత్సవం సందర్భంగా రాణిని సత్కరించారు మరియు నగదు బహుమతిని అందించారు. ఇటీవల, బీహార్ క్రీడా మంత్రి శ్రేయసి సింగ్ ఆమెను సత్కరించారు మరియు క్రీడా అకాడమీని ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేసిన ఇతర ప్రకటనలు ఇంకా నెరవేరలేదని ఆమె చెప్పారు.రాణి పేదరికంతో పోరాడుతూనే ఉంది. ఆమె తండ్రి కుటుంబాన్ని పోషించడానికి కూలీగా పనిచేస్తూ, తన కుమార్తె కలను నిజం చేసుకోవడానికి తరచుగా డబ్బు అప్పుగా తీసుకుంటాడు. రాణి గత ఎనిమిది నెలలుగా గోరఖ్పూర్లో ప్రాక్టీస్ చేస్తోంది మరియు ఇప్పుడు అంతర్జాతీయ పోటీకి సిద్ధమవుతోంది.ఆమె బీహార్ ప్రభుత్వం నుండి సహాయం కోరింది మరియు ఆమె ముందుకు సాగడానికి సహాయపడటానికి ఉద్యోగం కోరింది. నిధుల కొరత కారణంగా పేద అథ్లెట్లు ఆడలేకపోతున్నారని ఆమె చెప్పింది. రాజేంద్ర చౌదరి తన కుమార్తె విజయంతో చాలా సంతోషంగా ఉన్నారు. మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన తర్వాత, ఆమె పోలీసులలో చేరాలని కోరుకుందని, కానీ తరువాత డ్రాగన్ బోటింగ్లోకి మారిందని ఆయన పంచుకున్నారు. "మా కుమార్తె పతకాలు గెలుచుకోవడంతో మొత్తం కుటుంబం మరియు గ్రామం సంతోషంగా ఉంది" అని ఆయన అన్నారు, తన కుమార్తె కలలను నెరవేర్చడానికి తాను చేయగలిగినదంతా చేస్తానని చెప్పారు.ఇంతలో, మీరా దేవి ఎత్తి చూపారు,ఆమె తండ్రి కుటుంబాన్ని పోషించడానికి కూలీగా పనిచేస్తూ, తన కుమార్తె కలను నిజం చేసుకోవడానికి తరచుగా డబ్బు అప్పుగా తీసుకుంటాడు. రాణి గత ఎనిమిది నెలలుగా గోరఖ్పూర్లో ప్రాక్టీస్ చేస్తోంది మరియు ఇప్పుడు అంతర్జాతీయ పోటీకి సిద్ధమవుతోంది. "నా కుమార్తె ఆర్థిక ఇబ్బందుల కారణంగా క్రీడలకు దూరంగా ఉండకూడదని నేను చాలా మంది నుండి అప్పులు తీసుకున్నాను. ఆమె పాల్గొనడానికి వీలుగా నేను గ్రామస్తుల నుండి వడ్డీకి డబ్బు అప్పుగా తీసుకున్నాను. ఇప్పుడు, నా కుమార్తె జిల్లాకు మరియుచాలా సంతోషంగా ఉన్నాను.





# 2026 ప్రపంచ కప్ కొత్త ఫార్మాట్



పోర్చుగల్ తన ప్రపంచ కప్ 2026 ప్రచారాన్ని జూన్ 17న జమైకా, న్యూ కాలెడోనియా మరియు కాంగో మధ్య జరిగే ఇంటర్ కాంటినెంటల్ ప్లేఆఫ్ 1 విజేతతో ప్రారంభించనుంది. పోర్చుగల్ తదుపరి మ్యాచ్ జూన్ 23న అరంగేట్రం చేసిన ఉజ్బెకిస్తాన్తో జరుగుతుంది. ఆ తర్వాత జట్టు జూన్ 27న కొలంబియాతో తలపడి గ్రూప్ దశను ముగించనుంది. పోర్చుగల్ గ్రూప్ %ఖ% లో చేరింది. ప్రపంచ కప్ జూన్ 11న ప్రారంభం కానుంది, సహ-ఆతిథ్య దేశాలు మెక్సికో మరియు కెనడా మధ్య టోర్నమెంట్ ఓపెనర్గా నిర్ధారించబడింది. "కొలంబియాలో జట్టు స్ఫూర్తి ఆకట్టుకుంటుంది. వారు పోటీతత్వ ఆటగాళ్ళు మరియు విభిన్న శైలులకు అనుగుణంగా మారగలరు. కొలంబియాలో ప్రధాన యూరోపియన్ క్లబ్లలో కీలక పాత్రలు పోషించే ఆటగాళ్ళు ఉన్నారు. ఉజ్బెకిస్తాన్ అంతగా తెలియని జట్టు, కానీ వారికి ఫాబియో కన్నవారో యొక్క అద్భుతమైన పని ఉంది. ఇది చాలా పోటీతత్వ సమూహం మరియు ప్లే-ఆఫ్లో తాము అజేయులమని నమ్మే చాలా సానుకూల, మానసికంగా ప్రేరేపించబడిన జట్లు ఉన్నాయి. మేము దాని గురించి సంతోషంగా ఉన్నాము, ఎందుకంటే కొంతమంది ఆటగాళ్ళు చాలా ఎక్కువ సీజన్లు గడిపారు మరియు సిద్ధం మరియు విశ్రాంతి తీసుకోవలసిన అవసరం ఉంది" అని పోర్చుగల్ కోచ్ రాబర్టో మార్టినెజ్ పోర్చుగల్ వెబ్సైట్ నుండి ఉటంకించబడినట్లు చెప్పారు.శుక్రవారం వాషింగ్టన్, కెన్నెడీ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్లో జరిగిన మెరిసే ఫైనల్ డ్రా వేడుక తర్వాత ప్రపంచ కప్ 2026 గ్రూప్ దశను చివరకు మ్యాప్ చేశారు. 2026 ప్రపంచ కప్ కొత్త ఫార్మాట్ను కలిగి ఉంటుంది, మొదటిసారి 48 జట్లు పాల్గొంటాయి, నాలుగు గ్రూపులుగా విభజించబడ్డాయి. టామ్ బ్రాడీ, ఐస్ హాకీ గ్రేట్ వేన్ గ్రెట్జ్కీ మరియు మేజర్ లీగ్ బేస్బాల్ స్టార్ ఆరోన్ జడ్జ్ సహాయకులుగా వ్యవహరిస్తున్నారు.ప్రతి విభాగం నుండి మొదటి రెండు జట్లు మరియు ప్రతి గ్రూప్ నుండి ఉత్తమ మూడవ స్థానంలో నిలిచిన ఎనిమిది జట్లు 32వ రౌండ్కు చేరుకుంటాయి.

# సినిమా

# జపాన్‌లో 'బాహుబలి' సందడి



టాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా యావత్ ఇండియన్ సినీ ప్రేక్షకులకు ప్రభాస్, రాజమౌళి మధ్య ఉన్న అనుబంధం గురించి తెలిసిందే. ఇద్దరూ ఇప్పటికే పలు సూపర్ హిట్స్ ను ప్రేక్షకులకు అందించారు. ముఖ్యంగా వీరిద్దరు కలిసి బాహుబలి తీసుకు వచ్చి ఇండియన్ సినిమా స్థాయిని ఆకాశానికి ఎత్తిన విషయం తెల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ సినిమా గురించి, ముఖ్యంగా తెలుగు సినిమా గురించి మాట్లాడుకుంటూ ఉన్నారు. ఈ స్థాయిలో విజయాలను సొంతం చేసుకోవడం కేవలం వీరికి మాత్రమే సాధ్యం అంటూ ప్రతి ఒక్కరూ అనుకునే విధంగా విజయాలను సొంతం చేసుకున్నారు. వీరి బాహుబలి ఇంకా కూడా ప్రపంచంలో ఏదో ఒక మూల చర్చనీయాంశంగా ఉంది. ఇప్పుడు జపాన్‌లో బాహుబలి మరోసారి సందడికి సిద్ధం అవుతోంది. బాహుబలి రీ రిలీజ్‌కి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది నెవ్వర్ బిఫోర్ లుక్ బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్... బాహుబలి రెండు పార్ట్‌లను కలిపి 'బాహుబలి ది ఎపిక్' అంటూ రాజమౌళి చాలా తెలివిగా రీ ఎడిట్ చేసి ఒక్క పార్ట్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇండియా వ్యాప్తంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రీ రిలీజ్ ల్లో ఇప్పటి వరకు ఏ సినిమాకు రాని రెవెన్యూ ఈ సినిమాకు వచ్చిందని అంటున్నారు. సాధారణంగానే రాజమౌళి సినిమా అంటే ఓ రేంజ్ అంచనాలు ఉంటాయి. అలాంటిది బాహుబలి వంటి సూపర్ హిట్ మూవీని మరోసారి అది కూడా రెండు పార్ట్‌లు కలిపి ఒక పార్ట్‌గా తీసుకు వస్తున్నారు. అనగానే అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఇక్కడ బాహుబలి ది ఎపిక్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఇదే ఎపిక్ ను జపాన్‌లో రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈసారి హీరో ప్రభాస్ అక్కడికి వెళ్లడం ప్రత్యేక విషయంగా అందరూ మాట్లాడుతున్నారు. జపాన్‌లో బాహుబలి సందడి... ఇండియన్ సినిమాలకు జపాన్‌లో మంచి ఆధరణ ఉంటుంది, బాహుబలి రెండు పార్ట్‌లు అక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ప్రభాస్‌కి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ క్రియేట్ అయింది. పదేళ్లుగా ప్రభాస్‌ను అక్కడి వారు అభిమానిస్తూ ఉన్నారు. అక్కడ చాలా మంది ప్రేక్షకులు ప్రభాస్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభాస్ జపాన్ వెళ్లాడు. ఈ సందర్భంగా రాజమౌళి ఒక లేఖను ప్రభాస్‌కి రాశాడు. ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ లేఖలో... జపాన్‌లో నిన్ను ఎంతగా ప్రేక్షకులు అభిమానిస్తారో నీకు ఇప్పుడు అర్థం అయ్యి ఉంటుంది. వారి అభిమానం చూసి కచ్చితంగా నీకు ఆనందబాష్పాలు వస్తాయి. నేను పలు సార్లు జపాన్ వెళ్లాను, ప్రతి సారి కూడా ప్రభాస్ ఎప్పుడు వస్తారు అని అడిగేవారు. ఇన్నాళ్లకు వారి కోరిక తీరింది. ఇన్నాళ్ల తర్వాత నా బాహుబలి జపాన్‌లో సందడి చేయడం జరుగుతుంది. ఇంతటి అభిమానం చూపిస్తున్న జపనీస్ ప్రేక్షకులకు కృతజ్ఞతలు. రాజమౌళి, ప్రభాస్ బాండింగ్ బాహుబలి ది ఎపిక్ ప్రమోషన్‌లో భాగంగా ప్రభాస్ గత రెండు రోజులుగా జపాన్ అభిమానులతో, ప్రేక్షకులతో ప్రభాస్ ఇంట్రాక్ట్ అవుతున్నాడు. ఆ సమయంలో పలు ఆసక్తికర విషయాలను ఆయన అభిమానులతో పంచుకుంటూ ఉన్నాడు. ఎన్నో బహుమానాలను సైతం ఆయన జపనీస్ అభిమానుల నుంచి తీసుకుంటున్నాడు. నిర్మాత శోభు యార్లగడ్డ సైతం ప్రభాస్‌తో ఉన్నాడు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా జపాన్ కి ప్రభాస్ గతంలో వెళ్లాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో ప్రభాస్ జపాన్ ప్రయాణం రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా బాధ పడుతూ తాను ఇప్పుడు రాలేక పోతున్నాను. కానీ ఖచ్చితంగా భవిష్యత్తులో మీ వద్దకు వస్తాను అని ఆ సమయంలోనే ప్రభాస్ హామీ ఇచ్చాడు.

## ఎంగేజింగ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్'

సరికొత్త కంటెంట్ తో ఆడియెన్స్ థ్రిల్ చేస్తున్న ఆహా ఓటీటీ మరో ఎగ్జైటింగ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' ను స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చింది. ఈ సిరీస్‌లో మొత్తం 50 ఎపిసోడ్స్ ఉన్నాయి. ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు కొత్త ఎపిసోడ్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ భాషల్లో 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' సిరీస్ అందుబాటులో ఉంది. ఈ వెబ్ సిరీస్‌కు జెస్విని దర్శకత్వం వహించారు. అశ్విన్, శ్రీతు, పదిని కుమార్, గురు, ప్రీతి శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సిరీస్ కు అశ్వతన్ మ్యూజిక్ అందించారు. ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే



రాత్రి మూడు హత్యలు జరిగితే ఆ కేసును ఇద్దరు పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్స్ ఎలా సాల్వ్ చేశారనేది ఈ సిరీస్‌లో ఆసక్తికరంగా తెరకెక్కించారు దర్శకుడు. నగరంలో ఒకే రాత్రి జరిగిన 3 హత్యల కేస్ సాల్వ్ చేసేందుకు రంగంలోకి దిగిన ఏసీపీ అశ్విన్ నేరస్తులను పట్టుకున్నాడా లేదా ఈ కేసుల విచారణ ఎలాంటి మలుపులు తిరిగింది అనేది 'ధూల్ పేట్ పోలీస్ స్టేషన్' సిరీస్‌లో చూడాలి.



## వరలక్ష్మి శరత్ కుమార్ 'పోలీస్ కంప్లెయింట్'

- సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ
- తెలుగుతో పాటు పలు భాషల్లో విడుదల
- హైలైట్‌గా సూపర్‌స్టార్ కృష్ణపై స్పెషల్ సాంగ్
- పోస్ట్ ప్రొడక్షన్, విడుదలకు సన్నాహాలు

గ్లామర్ పాత్రలతో హీరోయిన్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన వరలక్ష్మి శరత్ కుమార్.. లేడీ విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గానూ పేరు తెచ్చు కుంది. ఇక ఇప్పుడు ఆడియన్స్‌ను థ్రిల్‌కు గురి చేసే క్యారెక్టర్‌తో రాబో తోంది. వరలక్ష్మి శరత్ కుమార్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో దర్శకుడు సంజీవ్ మేగోటి రూపొందిస్తున్న 'పోలీస్ కంప్లెయింట్' మూవీ ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపు కుంటోంది. ఈ సినిమాలో వరలక్ష్మి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని, తొలిసారి పూర్తిగా వినోదాత్మకమైన రోల్‌లో నటించడం ప్రత్యేక ఆకర్షణ అని, సూపర్‌స్టార్ కృష్ణ గారిపై చిత్రీకరించిన ప్రత్యేక గీతం సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని నిర్మాతలు తెలిపారు. ఎమ్.ఎస్.కె ప్రమిద శ్రీ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రాన్ని బాలకృష్ణ మహరాణా నిర్మి స్తుండగా, అఘోర (తెలుగు,తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవ రెడ్డి, ఆది పర్వం వంటి విభిన్న చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం, శ్రీనివాస్ రెడ్డి ,సప్తగిరి, జెమినీ సురేష్ ,అమిత్, దిల్ రమేష్, పృథ్వీ (యానిమల్) తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ "చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌పై 'పోలీస్ కంప్లెయింట్' సినిమా నిర్మిస్తున్నాం. మనం చేసే ప్రతి చర్య తిరిగి మనకే ఫలితంగా వస్తుందన్న భావనను హారర్ థ్రిల్లర్‌గా కొత్త కోణంలో చూపించనున్నాం. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చింది.

## మరో శంకరాభరణం 'ఘంటసాల ది గ్రేట్'



టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల వేంకటేశ్వరరావు (ఘంటసాల) బయోపిక్ ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కింది. సి.హెచ్. రామారావు దర్శకత్వంలో 'ఘంటసాల ది గ్రేట్' అనే టైటిల్‌తో డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రంలో ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్‌లోని విభిన్న ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారు. అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో శ్రీమతి సి.హెచ్. ఫణి నిర్మాణ సారథ్యంలో సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కించారు. ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 5వ తేదీన హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘంటసాల బయోపిక్ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది.



## సంక్రాంతికి 'నారి నారి నడుమ మురారి'

చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్-గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్‌కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ ఎక్సయిటింగ్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి 2026లో ప్రపంచవ్యాప్తంగా సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. ఇది తెలుగు సినిమా రిలీజెస్ కి బిగ్గెస్ట్ సీజన్. ఈ సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్టైమెంట్ కావడంతో సంక్రాంతి విడుదలకు పర్ఫెక్ట్. శర్వా ఈ పండుగ సమయంలో స్ట్రాంగ్ ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉన్నాడు.

## యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 ప్రారంభం

ప్రపంచ ప్రఖ్యాత యూరోపియన్ సినీ సంస్కృతిని తెలుగు ప్రేక్షకులకు చేరువ చేస్తూ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ (EUFF)-2025 హైదరాబాద్‌లో అద్భుతంగా ప్రారంభమైంది. ప్రసాద్‌ల్యాబ్స్‌లో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి సినీ ప్రముఖులు, సాంస్కృతికవేత్తలు, యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు హాజరై వేడుకకు ప్రత్యేక శోభను చేకూర్చారు. "యూరోపియన్ సినిమాను భారత ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ఈ ఫెస్టివల్ 50 ఏళ్ల ప్రయాణం పూర్తి చేసుకుంది. హైదరాబా ద్‌లో ఈ స్థాయి ఫెస్టివల్‌ను నిరంతరం నిర్వహించడంలో సారథి స్టూడియోస్ మద్దతు ఎంతో కీలకం," అని నిర్వాహకులు వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సారథి స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎమ్.ఎస్.ఆర్.వి. ప్రసాద్, ఈయు ప్రతినిధి బృందం, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి.రావు, ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, Alliance Française డైరెక్టర్ మౌద్ మీక్వావు, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ కె. శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.




## 35 ఏళ్ల తర్వాత 'ఛాంపియన్'లో నందమూరి కళ్యాణ్ చక్రవర్తి

స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ కొత్తదనం ఉన్న కథలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్నమైన కథాంశాలు, అద్భుతమైన క్రియేటివ్, కాస్టింగ్ సెలెక్షన్స్‌తో ముందుకు సాగుతోంది. వారి



తాజా చిత్రం 'ఛాంపియన్' జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా. అనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిమ్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో కూడా స్వప్న సినిమాస్ తమ ప్రత్యేకతని కొనసాగిస్తోంది. యంగ్ ఛాంప్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ సంచలనం అనశ్వర రాజన్ తెలుగు సిని మాల్లోకి అడుగుపెడుతుంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ ఇచ్చారు. 80వ దశకంలో తన నటనతో ప్రేక్షకులను అలరించిన నందమూరి కల్యాణ్ చక్రవర్తి కం బ్యాక్ ఇస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

## 'ఈషా' ఒక రియలెస్టిక్ ఫీల్ తో థియేటర్స్ నుంచి బయటకు వస్తారు

'ఈషా' ఒక రియలెస్టిక్ ఫీల్‌తో థియేటర్స్ నుంచి బయటకు వస్తారు ప్రముఖ కథానాయిక జెనీలియా ప్రధాన పాత్రలో రూపొందిన 'కథ' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు శ్రీనివాస్ మన్నె, కొంత విరామం తరువాత ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం



'ఈషా'. ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరు 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో 'ఈషా' మూవీ హైలైట్స్ తెలిపారు చిత్ర నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్.

– ప్రొడ్యూసర్‌గా నాకు కొంత గ్యాప్ వచ్చింది. నా గత సినిమా ఫాదర్ చిట్టి ఉమా కార్తీక్ ఆశించినంతగా ఆదరణ పొందలేదు. ఆ సినిమా మంచి కంటెంట్ తో చేసినా ప్రేక్షకులకు రీచ్ కాలేదు. కొందరు టైటిల్ బ్యాడ్ అని చెప్పారు. అయితే మంచి కథల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాం. ఆ టైమ్ లో డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె నేను ఒక సబ్జెక్ట్ ఫైనలైజ్ చేసుకుని దాని మీద వర్కవుట్ చేశాం. ఒక మిడిల్ రేంజ్ హీరో కోసం ప్రయత్నించాం. ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. అదే టైమ్ లో శ్రీనివాస్ మన్నె 'ఈషా' కథ గురించి చెప్పారు. ఈ కథ ఇంట్రెస్టింగ్ గా అనిపించి ఈ ప్రాజెక్ట్ చేశాను.

– 'ఈషా' సినిమాకు ప్రతీది తనే దగ్గరుండి శ్రీనివాస్ మన్నె చూసుకున్నారు. ఆయన ప్రతిభపై నాకు నమ్మకం ఉంది. పైగా సినిమా అంటే ప్యాషన్ ఉన్న డైరెక్టర్. చాలా కష్టపడతాడు. ఆయనకు తగినంత పేరు రాలేదని నా నమ్మకం. ఇండస్ట్రీలో కష్టపడి, ప్యాషన్ ఉన్న దర్శకులంతా ఫేమ్ కాలేరు. 'ఈషా' సినిమాను శ్రీనివాస్ బాగా తెరకెక్కించాడు. నేను ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ టైమ్‌లో రెండు మూడు సార్లు చూశాను. చాలా బాగుంది. ప్రేక్షకులకు తప్పకుండా కనెక్ట్ అవుతుందనే నమ్మకం కలిగింది.

– మనం ప్రతి హారర్ థ్రిల్లర్ మూవీస్‌లో డ్రామా ఎక్కువగా ఉంటుంది. సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటాం. 'ఈషా' సినిమాలోనూ సినిమాటిక్ లిబర్టీ ఉంటుంది. అయితే సినిమా చివరకు వచ్చేసరికి ఒక పర్సనల్ ఫీల్ కలుగుతుంది. ఈ సినిమా చూసి థియేటర్స్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకులు ఒక రియలిస్టిక్ ఫీల్ తో బయటకు వస్తారు.

– ఈ చిత్రంలో నటించిన త్రిగుణ్, హెబ్బా పటేల్, అఖిల్ ..ఇలా ప్రతి ఒక్కరూ బాగా నటించారు. తమ పాత్రలకు సరిపోయారు. ఇలాంటి జానర్ మూవీస్‌కు క్యారెక్టర్‌కు సెట్ అయ్యే ఆర్టిస్టులే ఉండాలి లేకుంటే బెడిసికొడుతుంది. 'ఈషా'లో మెయిన్ లీడ్ అందరూ ఆకట్టుకుంటారు. త్రిగుణ్, హెబ్బాకు ఇటీవల తగినంత ఫేమ్ దక్కలేదు. ఈ సినిమాతో వారికి మంచి గుర్తింపు వస్తుంది. అలాగే రాజు వెడ్స్ రాంబాయి అఖిల్ గురించి కొన్ని రోజుల క్రితం వరకు ఎవరికీ తెలియదు. ఆయనకు రీసెంట్‌గా వచ్చిన సక్సెస్ మా సినిమాకు కూడా ఉపయోగపడుతుంది. పృథ్వీ చేసిన క్యారెక్టర్ సినిమాలో మరో హైలైట్‌గా నిలుస్తుంది.

సాయి చరణ్, ఉషశ్రీ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న చిత్రం 'ఇట్స్ ఓకే గురు'. మణికంఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని క్రాంతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 12 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇట్స్ ఓకే గురు' టైటిల్ చాలా బాగుంది. అందరికీ రీచ్ అయింది. కంటెంట్ చూస్తుంటే లవ్ స్టోరీలా అనిపిస్తుంది. విజువల్స్ మ్యూజిక్ అన్ని బాగున్నాయి. లవ్ స్టోరీకి మ్యూజిక్ విజువల్స్ బాగుంటే 60% సినిమా హిట్ అయినట్టే. సినిమాని మంచిగా ప్రమోట్ చేసి జనాల్లోకి తీసుకెళ్లాలని కోరు

## ఇట్స్ ఓకే గురు అందరినీ అలరిస్తుంది - డైరెక్టర్ మెహర్ రమేష్

కుంటున్నాను. హీరో చరణ్ హీరో ఈజ్ బాగుంది. హీరోయిన్ జయ సుధ లాగా అనిపించారు. ఈ ఇద్దరికీ మంచి కెరీర్ ఉండాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ డైరెక్టర్ మెహర్ రమేష్ మాట్లాడుతూ.. నేను ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం సినిమాకి పూరి జగన్నాథ్ గారి దగ్గర అసిస్టెంట్ గా పని చేశాను. బడ్జెట్ తో సంబంధం లేకుండా సబ్జెక్ట్ ని నమ్మి చేసిన సినిమా అది. ఆ సినిమా తర్వాత రవితేజ, పూరి జగన్నాథ్ గారు మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఈ సినిమా చూస్తుంటే నాకు మంచి సబ్జెక్టు ఉన్నట్టు అనిపిస్తుంది. డైరెక్టర్ మణికంఠ, టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. చిన్న సినిమాల్లో చాలా అద్భుతంగా ఆడుతున్నాయి. ఈ సినిమా కూడా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇందులో ఒక సాంగ్ నాకు చాలా నచ్చింది. మణికంఠ తీసిన కొత్తపెళ్లికూతురు షార్ట్ ఫిలిం నాకు చాలా ఇష్టం. ఈ సినిమాని కూడా చాలా కష్టపడి మంచి సబ్జెక్టు రాసుకొని తీసాడు. మేము కలిసి త్వరలోనే ఒక వెబ్ సిరీస్ కూడా చేయాలని ఉంది. ఈ సినిమా హీరో చరణ్‌లో చాలా మంచి ఈజ్ ఉంది. తన పర్ఫామెన్స్ నాకు చాలా నచ్చింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044